ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు  f : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 3 పేజీలు: 12 వెల: 6.50



తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు 3లో

ఢిల్లీలో ఆప్, బిజెపి పోటా పోటీ నిరసనలు 9లో









శుక్రవారం న్యూఢిల్లీలో దీక్ష చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, నాయకులు

# ప్రత్యేక హోదా ఇకనైనా ఇవ్వండి

## ఢిల్లీలో షర్మిల దీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,విభజన హామీల అమలు కోరుతూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేపట్టారు.ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో కలిసి దీక్ష చేసారు.ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఏపీకి 10యేళ్ళ పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నారు.తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్రమోడీ ఈ మాట చెప్పారు.విభజనచట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు.ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ,ఏపీ ప్రజలు తరపున తాను అడుగుతున్నా,ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిం దన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవె మాయ మాటలు చెప్పి, వాటిలో ఏ ఒక్కటి నేరవేర్చ లేదన్నారు.చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ

>>2

# ఎస్సీ, ఎస్టీలకు వెన్నుదన్నుగా ఉంటాం




## అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం

## బాధితులకు రూ.10లక్షల పరిహారం

## ఎస్సీ, ఎస్టీల కాలనీల పరిశీలనకు కలెక్టర్లు, ఎస్పీలు: సీఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ.ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది.ఈ విషయంలో అత్యంత పకడ్బందిగా వ్యవహరించాలని సీఎం జగన్ పోలీసుశాఖ,సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ చట్టానికి సంబంధించి ఆయన అధికారులతో మౌఖికంగాను,వర్చువల్‌గాను పలు అంశాలపై చర్చించారు.రాజ్యాంగం పట్ల మనం అపారగౌరవంతో ఉన్నామన్నారు.బాబా సాహేబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మనం రాజ్యాంగ నిర్దేశిత చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. విజయ వాడలోని అంబేద్కర్ శిలాశిల్పం స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ మన పాలనా విధానాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు. వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు.ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు.ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్ర క్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్న దానిపై సమీక్ష చేయాల్సివుందన్నారు.లోటు పాట్లును సరిదిదుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు.ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలనా న్నరు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఎకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు.ఆరేళ్ళ డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు.అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 20శాతం వరకు తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఆయా కేసుల్లో చార్జ్ షీటు నమోదులో 55శాతం కుడాలేని పరిస్దితులున్నాయన్నారు..ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసు శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభు త్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేంవేరు స్తుందన్నారు.ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్దితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని

>>2



విజయవాడలో నిర్మాణంలో ఉన్న రివర్‌ఫ్రంట్ పార్కు

# విజయవాడలో రివర్ ఫ్రంట్ పార్కు

## రూ.12.3 కోట్లతో ఏర్పాటు

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయ రాజధాని విజయవాడకు కొత్త శోభను తీసుకుని వచ్చే దిశలో నగర పాలక సంస్ధ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.12.3కోట్లుతో బెజవాడ కృష్ణానది తీరంలో రివర్ ఫ్రంట్ పార్కును నిర్మిస్తోంది. నది తీరంలో ఆహ్లాదకర వాతావరణలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఈ ఉద్యాన వనం నిర్మాణ సువిశాల స్దలంలో నిర్మిస్తున్నారు.పార్కు నిర్మాణం పనులు అత్యంత వేగవంతంగా జరుగుతుంది. కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వరసగర్ డీపీ స్టేషర్ వరకు 1,25 కిలోమీటరు పొడువులన రిటర్నింగ్‌వాల్‌ను అనుసరించి పార్కు నిర్మాణం జరుగుతుంది.ఇందులో రూ.7.8కోట్లు నగరపాలక సంస్ధ రూ.4.5 కోట్లు అర్బన్ గ్రీనరీ నిధులు వినియోగిస్తున్నారు.రిటైనింగ్‌వాల్ వద్ద పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవడానికి పనులు త్వరితగతిన సాగుతున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీకెనాఫి,వాకింగ్, సైక్లింగ్ ట్రాక్,రోడ్లు,బెస్మెంట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఇప్పటికై రిటైనింగ్ వాల్ వెంట ఫిల్లింగ్ చేసారు.రక్షణగోడ వెంట 21 మీటర్లు వెడల్పుతో ఆ ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, 19మీటర్లు మేరకు బండ్(కట్ట) తీర్చిదిద్దుతున్నారు.విజయవాడ నగంవాసులకు ,పర్యాటకులకు కృష్ణమ్మ చెంత ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరే అవకాశం కలుగనుంది. నది వెంట గ్రీనరీతో కృష్ణమ్మ అందాలు ఇక ప్రజలకు కనువిందు చేయనున్నాయి.పార్కులో నడకదారి, సైక్లింగ్, పార్కులో ఓపెన్ జిమ్,రాత్రి వేళల్లో మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు.దీనిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు.

# 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

## విశాఖ చేరిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## నేవల్‌డాక్‌యార్డులో ఏర్పాట్లు పర్యవేక్షించిన నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ హరికుమార్



**జ్ఞానాపురం ,ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త:** తూర్పు నావికాదళం ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం కమీషనింగ్ చేయనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్టణం చేరుకున్నారు. ఆయనకు నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్ , తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్‌కర్‌లు స్వాగతం పలికారు. నేవల్‌డాక్‌యార్డు జెట్టీలో కమీషనింగ్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం రాజ్‌నాథ్ సింగ్ లాంఛనంగా ప్రారంభించి దేశ రక్షణకు ఈ యుద్ధనౌకను అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ సంధ్యాయక్ సీరిస్ యుద్ద నౌకను 4 జూన్ 2021లో డీకమీషనింగ్ కార్యక్రమాన్ని నేవీ నిర్వహించింది. అనంతరం ఇదే సీరీస్‌తో కూడిన ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్దనౌకను కోల్‌కత్తాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ (జిఆర్ఎస్ఇ) సంస్ధ తయారు చేసింది. 80 శాతం ఇండీజినెస్‌తో రూపొందించిన ఈ యుద్ద నౌక జాతీయ నినాదంతో రూపుదిద్దుకుని నేవీ అమ్ములపొదిలో చేరనుంది. ఆత్మనిర్భాన్ భారత్‌కు ఈ యుద్ద నౌక నిదర్శనంగా నిలుస్తుందని భారత నౌకాదళం పేర్కొంది. ఈ యుద్ద నౌక అత్యంత శక్తి సామర్ధ్యాలు ఉండటంతో పాటు సుదూర ప్రాంతాల నేవల్ ఆపరేషన్స్ కూడా అత్యంత కీలకంగా నిర్వహించనుంది. ఈ యుద్ధ నౌక పూర్తిస్దాయిలో సముద్ర ట్రైల్స్‌ను పూర్తి చేసుకుని రక్షణమంత్రితో ప్రారంభించే కార్యక్రమానికి ముస్తాబైంది. సర్వే వెజల్స్ నాలుగు జాబితాలో తొలి నౌకగా సంధ్యాయక్‌ను నేవీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దింది. ఈ యుద్ద నౌక 110 మీటర్ల పొడవుతో 3800టన్నుల బరువుతో రూపుదిద్దుకుంది. ఈ నౌకలో రెండు పవర్ డీజిల్ ఇంజన్లు ఏర్పాటు చేయడం ద్వారా 18 నాటికల్ వేగంతో సముద్రంలో ప్రయాణం సాగించనుంది. ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ద నౌక స్టేట్ -ఆఫ్ ద ఆర్ట్ హైడ్రోగ్రాఫిక్ ఎక్యుప్‌మెంట్‌గా పేర్కొన్నారు. ఈ నౌక లోతైన ప్రాంతాలు, షేలో వాటర్ మల్టీ బీమ్, ఎకో-సౌండ్, ఆటోనమస్, అండర్ వాటర్ వెహికల్‌గా రూపుదిద్దుకున్నట్టు నేవీ పేర్కొంది. ఈ యుద్ద నౌక అత్యంత ఆదునికంగా రూపుదిద్దుకుని రిమోట్ ఆపరేటెడ్ వెహికల్‌గా రూపుదిద్దుకుని, సైడ్ స్కాన్ సోనార్స్, అత్యాధునిక ప్రోసెసింగ్ సిస్టమ్స్, సాటిలైట్ పొజిషనిండ్ సిస్టమ్స్, టెరిటోరియల్ సర్వే ఎక్యుప్‌మెంట్ తదితర సౌఖర్యాలు సంధ్యాయక్‌లో లబించనున్నాయి. అత్యంత ప్రాదాన్యత క్రమంలో తయారు చేయబడిన ఈ యుద్ద నౌక(వెజల్)ను భారత్ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఉదయం ప్రారంబించనున్నారు.

రక్షణ మంత్రి విశాఖ నేవల్‌డాక్‌యార్డులో పర్యటించనున్న నేపద్యంలో శనివారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు కాన్వెంట్ జంక్షన్ నుంచి సింధియా వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఏర్పాటు చేసున్నారు. సిటీ పోలీసులతో పాటు నేవీ పోలీసులు కూడా పహారా కాస్తున్నారు. నేవల్‌డాక్‌యార్డులో యుద్దనౌక కమీషనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపధ్యంలో నేవల్‌డాక్ యార్డును మద్యాహ్నం వరకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రైవేటు,

>>2

# వల్లభనేని వంశీ అరెస్టుకు వారంట్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేని వంశీకి విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.1019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రసాదంపాడు లోని ఓ పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘటనలో వంశీతో సహా మొత్తం 38మందిపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేసారు.వంశీ ఈ కేసు విచారణకు సంబంధించి కోర్టు హాజరుకావడం లేదు.దీంతో న్యాయస్థానం ఆయనకు నాన్‌బెయిల్‌బుల్ వారెంటును గత విచారణ సందర్భంగా బెయిల్‌బుల్ వారెంట్‌ను న్యాయస్దానం జారీ చేసింది.శుక్రవారం విచారణకు వల్లభనేని వంశీ హజరుకాలేదు.దాంతో న్యాయస్దానం ఆయన అరెస్ట్‌వారెంట్‌ను అమలు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలను వెంటనే అమలు పర్చాలని న్యాయస్థానం పోలీసులకు సూచించింది.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

## మేం రాగానే జిఒ 117ను ఎత్తివేస్తాం

## అప్రెంటిస్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోసా‌తోనిండా మునిగిన నిరుద్యోగులారా ఆందోళన వద్దు.. అధైర్యపడొద్దని, త్వరలో టిడిపి- జనసేన ప్రభుత్వం వస్తుందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ బహిరంగ లేఖ విడుదల చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాళీ టీచర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తుందన్నారు.. 2019 ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే 23 వేల ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ తెస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. నమ్మి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఐదేళ్లపాటు మర్చిపోయారన్నారు. ఇపుడు దిగిపోయే ముందు 6వేల పోస్టుల భర్తీకి డిఎస్సీ వేస్తున్నామంటూ జగన్ మరోసారి చేస్తున్న మోసాన్ని గుర్తించండి.. అని కోరారు.. 2023లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని మళ్లీ తేవటం జగన్ నాటకంలో భాగమే అని పేర్కొన్నారు. 2019 ఎన్నికలముందు డిఎస్సీ హామీ ఇచ్చారని, 2024 ఎన్నికలొస్తున్నపుడు ఆ హామీని అమలు చేస్తానంటున్న జగన్ మాయమాటలు నమ్మొద్దు నిరుద్యోగులారా..అంటూ లోకేష్ కోరారు. ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయన్న జగన్, ఎన్నికల తర్వాత 18 వేల ఖాళీల



>>2

# ఇంకా కొనసాగుతున్న మార్పులు, చేర్పులు

## వైఎస్సార్సీ ఇన్‌చార్జిల మార్పుతో ఆరో జాబితా విడుదల

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణను పక్కన పెట్టిన సిఎం జగన్

## ఆ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బిసి నాయకుని నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంట్,అసెంబ్లీ ఇన్‌చార్జీల మార్పు ప్రక్రియ కసరత్తును,ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం జగన్ కొనసాగిస్తున్నారు.ఇప్పటి వరకు ఇన్‌చార్జీల మార్పుతో అయిదు జాబితాలను వైకాంగ్రెస్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో అనుకున్నట్లుగానే శుక్రవారం రాత్రి ఆరవ జాబితాను విడుదల చేసింది.ఇందులో నాలుగు పార్లమెంటు నియోజకవర్గాలను ఇన్‌చార్జీలను ప్రకటించింది. వీటిలో అత్యంత వ్యూహాత్మకంగా నర్సాపురం నియోజకవర్గానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన అడ్వకేట్ గూడిరి ఉమాబాలను ప్రకటించింది. గుంటూరు విషయంలోను ఉమ్మారెడ్డి వెంకటరమణను ఇన్‌చార్జిగా నియమించింది. రాజమహేంద్రవరం నుంచి గూడూరి శ్రీనివాస్‌ను, చిత్తూరు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎన్, రెడ్డప్పను ప్రకటించారు. అసెంబ్లీల ఇన్‌చార్జీలగా మైలవరం నుంచి సర్నాల తిరుపతిరావు యాదవ్‌ను వ్యూహత్మకంగా నియమించారు.ఇక్కడ ప్రస్తుత శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ స్దానంలో మంత్రి జోగి రమేష్ నిలుపుతారని ఆయన వర్గం భావించినా, అందుకు సీఎం జగన్ సముఖతను చూపలేదు.ఈ సీటును వసంతకే కేటాయించాలని సీఎం జగన్ స్దిరంగా వ్యవహరించినా, జోగి రమేష్‌తో వసంత విబేధాలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో రేపు జరుగనున్న దెందులూరు "సిద్ధం" కు దూరం గా ఉంటున్నట్లు ప్రకటించారు..ఈ పరిణమాల మధ్య సీఎం జగన్ అంతరంగిక వ్యవహారాల ఇన్‌చార్జీ తలశిల రఘురామ్ బరిలో దిగుతారని భావించినా, రఘురామ్ సీఎం జగన్‌తోనే అంగరంగిక వ్యవహారాల చూసుకుంటూ ఉండటం పట్ల ఆసక్తి చూపారంటున్నారు.

దీంతో సీఎం జగన్ కేశినేని నాని ద్వారా ప్రజాభిప్రాయం తీసుకుని ఈ సీటును బీసీలకు కేటాయించారు.ఇదొక రకంగా సంచలనత్మాకమే. మార్కాపురానికి అన్నా రాంబాబును.,గిద్దలూరు కె.నాగార్జునరెడ్డిని, నెల్లూరు సిటీకీ నగర డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.జీడీ నెల్లూరుకు కె.నారాయణ స్వామిని, ఎమ్మిగనూరుకు బుట్టారేణుకను నియమించారు.

# ఎసిబి కస్టడీలో శివబాలకృష్ణ

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన నేరంపై అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ మూడవ రోజు ఎసిబి క స్టడీ శుక్రవారం ముగిసింది. ఉదయం పది గంటల సమయంలో ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైల్లో వున్న శివబాల కృష్ణను తమ అదుపులోకి తీసుకు ని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తరువాత బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తర లించారు. అనంతరం అతన్ని సాయంత్రం ఐదు గంటల వ రకు ఎసిబి అధికారులు నిందితుడి న్యాయవాది సమక్షం లో విచారించారు. దీని తరువాత తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా మూడవ రోజు విచారణలో ప్రధానంగా శివబాల కృష్ణను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, లింకుల గురించి ఎసిబి అధికారులు ప్రశ్నించారని తెలిసింది.



హర్యానా సూరజ్‌కుండ్‌లో జరిగిన హస్తకళలమేలా దృశ్యం

# ప్రత్యేక హోదా ఇవ్వండి

>> ప్రజలకు దోహదం చేయాలని మాస్తున్నారని షర్మిల విమర్శించారు.ఏపీలో భారతీయ జనతాపార్టీ ఒక్క ఎంపీ ,ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదన్నారు..అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలు తున్నారు. సీఎం జగన్ భారతీయ జనతాపార్టీకి గులాంగిరి చేస్తున్నారన్నారు.ఏపీ ప్రజలను మోడికి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు.కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు మీరు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న భారతీయజనతాపార్టీ ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.అయినా సరే అన్ని అంశాల్లో భారతీయ జనతాపార్టీకే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు.పీసీసీ అధ్యక్షురాలు షర్మిల్ ప్రత్యేక హోదా అంశంపై సీపీఎం నేత సీతారామ్ ఏచూరి.ఎన్సీపీ అధ్యక్షులు శరద్‌పవార్, డీఎంకె నేత తిరుచ్చి శివను కలిశారు.ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో తమకు సహకరించాలని వారిని అభ్యర్థించారు.ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆమె కలుసుకున్నారు. రాష్ట్ర పరిస్థితులను ఆయనకు వివరించారు.మాజీకేంద్రమంత్రి జెడీశీలం,ఎఐసీసీ సీడబ్ల్యుసీ సభ్యుడు డాక్టర్ రఘువీరారెడ్డి,పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు.కెవిపి రామ చంద్రరావు, తులసిరెడ్డి,మస్తాన్‌వలీ, సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడారానికి ముస్తాబవుతున్న పనులు!

## సమీపిస్తున్న దేవతల పండుగులు
## 7న గద్దెల శుద్ధి చేసి ప్రత్యేక పూజల నిర్వహణ
## గుట్ట గడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ
## 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ నిర్వహణ

**మేడారం, ప్రభాతవార్త:** మహాజాతర సమీపిస్తుందని భక్తుల రద్దీ పెరుగుతున్నందున సమ్మక్క దేవతల పండగ ఆరంభం అవుతుంది. ఈ క్రమంలో పూజారులంతా పండుగను సమీపిస్తున్నారు. ఈ నెల 7న గద్దెల శుద్ధి చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహణ ఉంటుంది. గుట్ట గడ్డితో నాలుగు ఊర్లలో గుడుల అలంకరణను సిద్ధబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్లి ఉదయాన్నే అడవిలోని గుట్ట గడ్డి తెస్తారు. 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ చేస్తారు. ఇదే రోజు గ్రామ దేవతలకు పండగ నిర్వహణ చేశారు. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి ప్రారంభం అవుతుంది. మహాజాతర సందర్భంగా పండుగ ప్రారంభం అవుతుందని పూజార్లు కూడా సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే సమ్మక్క సారలమ్మ పండుగకు 15 రోజుల ముందుగానే మేడారంలోని సమ్మక్క పూజార్లు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజారులు దేవతల పండుగను అట్టహాసంగా చేసేందుకు అంగరంగవైభవంగా జరపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7న ఆలయాలు శుద్ధి చేయాలని ఇటు సమ్మక్క పూజారులు, అటు సారలమ్మ పూజారులు ఈ పండుగను వైభవంగా చేసేందుకు పూజార్లు పూజాలు చేస్తున్నారు. గుట్ట గట్టితో నాలుగు ఊర్లలోని సమ్మక్క పూజార్లు, సారలమ్మ పూజార్లు, పగిడిద్దరాజు పూజారులు, గోవిందరాజు పూజార్లు ఉదయాన్నే వెళ్ళి గుట్ట గట్టి తీసుకుని ఊరిలోని గుడి సమీపంలో చేరుస్తారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- [illegible]
2nd Prize Rs.7000/- [illegible]
3rd Prize Rs.3500/-
13534 16825 31956 45467 45346
[illegible]
4th Prize Rs.200/-
[illegible]
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 146217
2nd Prize Rs.7000/- 52160
3rd Prize Rs.3500/-
14655 32276 44252 50299 53012
74182 19917 [illegible]
4th Prize Rs.200/-
[illegible]
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:02/02/24
[illegible]

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/02/24
[illegible]

MALLARSAM MANI CHARM FRIDAY
DrawDate on:02/02/24
[illegible]

KUBAHAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/02/24
[illegible]

SWARNALAKSHMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/02/24
[illegible]

# ఎస్సీ,ఎస్టీలకు వెన్ను దన్నుగా ఉంటాం

>>ప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నా మన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లాస్థాయిలో హైపవర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆయా కేసుల విచారణ వేగవంతం చేసే విధంగావర్యలు తీసుకుంది.ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది.ఈ కేసులో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధా రాలను సేకరించాలని సీఎంపోలీసు యం త్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

>>అని మాట మార్చారన్నారు. మంత్రి బొత్స ఖాళీగా ఉన్న 8,366 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, చివరికి 6వేల పోస్టులకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఎలక్షన్ డ్రామా మొదలుపెట్టారని అన్నారు. ఎపిలో50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించిందని లోకేష్ గుర్తుచేశారు..ఐదేళ్లకి ముందు 23 వేల పోస్టులుంటే... జగన్‌పాలనలో ఒక్క పోస్టూ భర్తీచేయలేదన్నారు. ఈ కాలంలో రిటైర్ అయిన పోస్టులు కలిపితే రెండింతలు కావాల్సి ఉంటున్నారు. అయితే జగన్ మాయతో వేల టీచర్ పోస్టులు గల్లంతయ్యాయన్నారు.. దీనిపై నిరుద్యోగ యువతకు జగన్ సర్కారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు దగ్గరపడుతున్నప్పుడు డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కనీసం పరీక్ష నిర్వహణ కూడ సాధ్యం కాదన్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో డిఎస్సీ నోటిఫికేషన్ అంటే మూరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్ర అని లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వాలు ఇప్పటి వరకూ 1,70,000 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీచేసిన ఘనత దక్కించుకున్నాయన్నారు.. ఇదే అనుభవంతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీచేస్తామన్నారు. కొత్త పోస్టులు భర్తీ చేయకపోగా, ఉన్న పోస్టులను ఎత్తేసేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన 117 జీవో వల్ల 65 వేల పోస్టులు రద్దయిపోయాయని తెలిపారు. వేల టీచర్ పోస్టుల్ని మాయం చేసిన జగన్‌నాటకం జీఓ 117ను ఎత్తేస్తామన్నారు.. 2013లోరద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని అమలు చేస్తూ జగన్ చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు. అప్రెంటిషిప్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తామని లోకేష్ వెల్లడించారు.. 2014, 2019లోరెండు మెగా డిఎస్సీల ద్వారా 16,790 నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు మళ్లీ వస్తున్నారు, జగన్ మోసంతో నిరాశ చెందకుండా డిఎస్సీకి ఇప్పటి నుంచే సిద్ధం అవ్వండి..అని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

>> కాంట్రాక్ట్ కార్మికులు కూడా శనివారం నేవల్‌డాక్‌యార్డుకు రాకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. ముఖ్యమైన విధుల్లో ఉండాల్సిన ఉద్యోగులు మాత్రమే ఉదయమే విధులకు హాజరు కావాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసినట్టు యాజమాన్యం పేర్కొంటుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 187
## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 187 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,792కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,960 మంది కోలుకోగా 1381 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,451కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,220 కి చేరగా,80,26,410మంది వరకు కోలుకున్నారు.1,48,585 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,502కి చేరింది.అందులో 68,45,344మంది కోలుకున్నారు. 72,099 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,231కి చేరింది. అందులో 40,54,677మంది కోలుకున్నారు. 40,396మంది మరణించారు.



శుక్రవారం హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో హస్తకళల మేలాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# తెలంగాణకు చేరిన జార్ఖండ్ రాజకీయం
## హైదరాబాద్‌లో జేఎంఎం,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
## చేజారకుండా కాంగ్రెస్ క్యాంప్ రాజకీయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈనెల ఐదో తేదీన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో జెఎంఎం,కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపాయ్ క్యాంప్ రాజకీయాలకు తెర తీశారు. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు బేగంపేట ఎయిర్‌పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేటకు చేరుకున్నారు. జార్కండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు,మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ స్వాగతం పలికారు. అనంతరం జార్కండ్ ఎమ్మెల్యేలను బేగంపేట నుంచి శామీర్‌పేటలోని రిసార్ట్స్‌కు తరలించారు. శామీర్‌పేట్‌లోని లియోనియో హోటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో జార్కండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్యాంప్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్‌కుమార్‌లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు సిఎంగా ఉన్న హేమంత్ సోరెన్‌ను ఈడీ ఆరెస్ట్ చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అధికార జెఎంఎం కూటమి శాసనసభా పక్ష నేతగా చంపై సోరేన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా శుక్రవారం(ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చంపాయ్‌తో ప్రమాణం చేయించారు. చంపాయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కొత్త ప్రభుత్వం బలనిరూపణకు గవర్నర్ రాధాకృష్ణన్ 10 రోజుల గడువు ఇచ్చారు. అప్పటి వరకు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే బస చేయనున్నారు. కాగా,81 మంది సభ్యులున్న జార్కండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,జెఎంఎం బలం 48గా ఉంది. బిజెపికి 33 సభ్యులు ఉన్నారు. చంపై ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గాలంటే 42 మంది సభ్యుల బలం అవసరం. దీంతో ఎమ్మెల్యేలు ఏ ఒక్కరూ చేజారకుండా కాంగ్రెస్ చూస్తున్నది.

# ఈసారి మీకు 400 సీట్లు ఖాయం!
## రాజ్యసభలో ఖర్గే వ్యాఖ్యలపై పడిపడి నవ్విన బిజెపి ఎంపీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మెజార్టీ ఈసారి 400కంటే ఎక్కువ ఉంటుందని కాంగ్రెస్ అధనయక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. రాజ్యసభలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధానిమోడీతోపాటు బిజెపి ఎంపిలు సైతం పడిపడి నవ్వుకున్నారు. ఇపుడు ఈ విడియోక్లిప్ వైరల్ అవుతోంది. బడ్జెట్‌సమావేశాలు జరుగుతున్న క్రమంలో శుక్రవారం రాజ్యసభలో కాంగ్రెస్ అద్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ మీకు ఇపుడు 330-334 సీట్ల మెజార్టీ ఉంది. ఈ సారి అది 400 కంటే ఎకునకవ ఉంటుందని అని అన్నారు. ఖర్గేచెప్పింది అక్షరాలా నిజమేనని కేంద్రమంత్రి పియూ ష్‌గోయల్ సమర్థించారు. ఈ వ్యాఖ్యలకు రాజ్యసభ ఛైర్మన్ ధంకర్‌తోపాటుట్రెజరీ బెంచ్‌లో కూర్చుని ఉన్న ప్రధానిమోడీ, కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు పడిపడి నవ్వుకున్నారు. ఈవిడియోక్లిప్‌ను బిజెపి సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. నాకు కొత్త ద్వేషులు కావాలి. పాతవారు నా అభిమానులుగా మారారు అన్నట్లుగా ప్రధానిమోడీ ఉంటారని బిజెపి అందులో వెల్లడించింది. ఇదిలా ఉండగా వర్ణ వ్యవస్థనుద్దేశించి అస్సోం సిఎం హిమంతబిశ్వశర్మ సోషల్‌మీడియాపోస్టుపై దుమారంరేగింది. దేశంలోని ఒక రాష్ట్ర సంఎం స్థాయి వ్యక్తి ఈ తరహా భాషను వాడటం సిగ్గుచేటని తక్షణమే ఆయనను తొలగించాలనికాంగ్రెస్ అద్యక్షుడుకూడా అయిన మల్లిఖార్జున్‌ఖర్గే డిమాండ్‌చేసారు.

# మా ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు
## మొత్తం దోచేశారు, రూ.7లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు
## 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం
## ఇంద్రవెల్లి నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన టిఎస్ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలోఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లినుంచి ఎన్నికల శంఖారావం పూరించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా తొలి సభను ఇంద్రవెల్లి నుంచే రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. ఇంద్రవెల్లి సభా వేదికగా ప్రసంగించిన గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అందినకాడికి దోచుకుని... కాంగ్రెస్ ప్రభుత్వానికి నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా కెసిఆర్ కుటుంబం మిగిల్చిందని దుయ్యబట్టారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణనను విధ్వంస రాష్ట్రంగా మార్చారని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. కెసిఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరుతో రూ.40వేల కోట్లు దోచుకు న్నారని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యో గులకు మాత్రం మొండిచేయి చూపిన కెసిఆర్... తన బిడ్డ కవితను ప్రజలు ఓడించినా ఎమ్మెల్సీ తో ఉద్యోగం ఇచ్చారంటూ తీవ్ర విమర్శలు చేశారు. మూడు నెలల్లో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ సిఎం అవుతారని కొందరు అంటున్నారని, ఎవడ్రా ప్రభుత్వాన్ని కూల్చేది? ఇదేమైనా మీరు దోపిడి చేసిన లక్ష కోట్ల కాళేశ్వరం కూలినట్లు అనుకున్నారా? ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే ప్రజలు బోర్లా పడుకోబెట్టి తొక్కుతరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా... మంత్రి పదవి కూడా రాదన్నారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉందని, చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నామన్నారు. అమరవీరుల స్తూపం సాక్షిగా కెసిఆర్ పాలనను అంతం చేశామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలను దత్తత తీసుకుంటామన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ఇంద్రవెల్లి దారుణంపై ఆనాడే క్షమాపణ చెప్పా**

1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో ఆడవి బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేనను ఆనాడే క్షమాపణ చెప్పా. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరి చేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. ఆ కృతజ్ఞతతోనే తెలంగాణ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని అన్నారు. పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కెసిఆర్‌కు గద్దర్ ఉసురు తగిలిందన్నారు. కోటి ఎకరాలకు నీళ్ల ఇస్తామని చెప్పి రూ.వేల కోట్లు దోచుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చర్యలు తీసుకుంటామని, అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పారు. జల్,జమీన్,జంగల్ నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని, ఆ స్ఫూర్తితోనే తాము పని చేస్తామన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామని మాట ఇచ్చామని, ఖచ్చితంగా ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామన్నారు.

**15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదని, అప్పుడే బిఆర్‌ఎస్ నేతలు శాపనార్థాలు పెడుతున్నారని, కెసిఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదన్నారు. మేము 2 నెలల్లో ఏలా చేయగలం? అని ప్రశ్నించారు. 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నామన్నారు. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంకగాంధీ ప్రారంభిస్తారని తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది అని చెప్పారు. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో.. ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు... ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి, బిఆర్‌ఎస్ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టు పెట్టి కెసిఆర్ గులాంగిరి చేస్తారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 03-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి సా.5.22, విశాఖ పూర్తి,
వ.ఉ.11.52-1.38,
దు.ఉ.6.47-8.21, శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. [illegible]
**వృషభం:** కొత్త వ్యవహారాలు [illegible]
**మిథునం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. [illegible]
**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. [illegible]
**సింహం:** [illegible]
**కన్య:** [illegible]
**తుల:** వ్యాపారంలో [illegible] వాహనయోగం.
**వృశ్చికం:** [illegible]
**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో [illegible]
**మకరం:** వృత్తి,ఉద్యోగాలపరంగా [illegible]
**కుంభం:** [illegible]
**మీనం:** ఆధ్యాత్మిక చింతన [illegible]

- శ్రీమతి [illegible]

# నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల పరిధిలో కంపోనెంట్ల నిర్వహణ కృష్ణా రివర్‌బోర్డుదే!

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ.తెలంగాణాల్లో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల కింద ఉన్న కాంపొనెంట్ల నిర్వహణను కృష్ణారివర్‌బోర్డుకు అప్పగించేందుకు ఆ రాష్ట్రాలు అంగీకరించాయి .అయినప్పటికి జలవిద్యుత్తు కేంద్రాల నిర్వహణంశంలో కొన్ని అంశాలకు సంబంధించి కీలక విషయాలు కొలిక్కిరాలేదు. అదే విధంగా కంపొనెంట్లు నిర్వహణకు సంబంధించిన అంశాల్లో ఉభయరాష్ట్రాలు బోర్డు పరిధిలో నీటి పంపిణీ అంశాల్లో అవగాహనకు వచ్చాయి.ఈ అంశాలన్నింటిపైన .ఉమ్మడి ప్రాజెక్టులైన ఈ రెండు జలాశయాల పరిధిలో పలు చోట్ల నుంచి తెలంగాణ,ఏపీలకు నీటిని విడుదల చేసే మార్గాలకు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్లున్నాయి.కృష్ణా బోర్డు15వ సమావేశంలోనే ప్రాధాన్యం ఉన్న15 అవుట్‌లెట్లను గుర్తించారు.శ్రీశైలం జలాశయం కింద ఏడు,సాగర్ పరిధిలో ఎనిమిది ఉన్నాయి.తెలంగాణ భూభాగంలో శ్రీశైలం కింద రెండు,సాగర్ పరిధిలో ఏడు ఉండగా,ఏపీ భూభాగంలో శ్రీశైలం కింద అయిదు,సాగర్ కింద ఒకటి ఉన్నాయి.ఏపీ అన్ని కాంపొనెంట్లను అప్పగించేందుకు గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది.కానీ తెలంగాణ కూడా అప్పగిస్తేనే తమ రాష్ట్రంలోని కాంపొనెంట్లను తీసుకోవాలని ఏపీ ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రస్తుతం అన్నిటినీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేసింది.జల విద్యుత్కేంద్రాలు మినహా మిగిలిన వాటిపై తెలంగాణ సానుకూలత వ్యక్తం చేసింది.ఏపీ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే శ్రీశైలం జలాశయం స్పిల్‌వే-నది తూములు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్,హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల,ముచ్చుమర్రి ఎత్తిపోతల,కుడిగట్టు జల విద్యుత్కేంద్రం, నాగార్జునసాగర్ కుడి కాలువ జల విద్యుత్కేంద్రం,తెలంగాణ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్,వరద కాలువ హెడ్ రెగ్యులేటర్,ఎలిమినేటి మాధవ రెడ్డి ఎత్తిపోతలు,పంపుహోస్ జలాశయం స్పిల్‌వే,దిగువ తూములు,కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్,శ్రీశైలం కింద మహత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతలు,తెలంగాణ సానుకూలత తెలపని అంశాలను గమనిస్తే శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్కేంద్రం.నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్కేంద్రం. ఎడమ కాలువ జల విద్యుత్తుకేంద్రం ఉన్నాయి.ఇక కృష్ణా రివర్‌బోర్డు పరిధిలో రెగ్యూలేటరి నిర్వహణంశాలపై ప్రస్తుత ఒడంబడికలపై సర్వత్రా ఆసక్తి వ్యక్తమగుతుంది.




# భక్తులకు అసౌకర్యం లేకుండా రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

## - సనాతన హైందవ ధర్మపరిరక్షణకే ధార్మిక సదస్సు: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిన ఈనెల 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి పురస్కరించుకుని రథసప్తమి వేడుకలు తిరుమలలో నిర్వహిస్తున్నారు. రథసప్తమినే మినీబ్రహ్మోత్సవమ్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం పరిగణిస్తుంది. ఒకేరోజు ఏడువాహనాలపై దేవదేవుడు శ్రీవేంకటేశ్వరుడు మాఢవీధుల్లో భక్తులకు అనుగ్రహిస్తాడు. ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనం నుండి రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనం వరకు వరుసగా ఏడువాహనాలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. 16వతేదీ రథసప్తమి వేడుకలను టిటిడి అధికారులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా సకల సౌకర్యాలు కల్పించేలా చూస్తున్నారు. రథసప్తమి వేడుకల ఏర్పాట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం ముందు భక్తుల నుద్దేశించి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రసంగించారు. టిటిడి జెఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, డిప్యూటీ ఇఓ లు భా స్కర్, శెల్వం, రా జేంద్రు డు, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎ స్టే ట్ అ ది. కా రి మల్లికార్జున, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఓ నీలిమతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వతేదీ రథసప్తమివేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. మలయప్పస్వామి సూర్య ప్రభవాహనం, చిన్నశేష,గరుడవాహనం, హనుమంత,కల్పవృక్ష,సర్వభూపాల,చంద్రప్రభవాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనాలను వీక్షించేందుకు ఉదయం నుండి రాత్రి వరకు గ్యాలరీల్లో నిరీక్షించే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు శ్రీవారి సేవకులు, సిబ్బందిని నియమించారు. తిరుమలలో నేటినుండి మూడురోజులు జరిగే సనాతన హైందవ ధార్మికసదస్సులో 57మంది పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేస్తున్నారన్నారు. మతాంతీకరణకు అడ్డుకట్టవేసేందుకు ,చిన్నవయసు నుండే పిల్లల్లో మానవతా విలువలను పెంపొందించేందుకు ఈ ధార్మిక సదస్సు దోహదపడుతుందన్నారు. తిరుమల ఆస్థానమండపంలో ఈనెల 8వతేదీ నుండి 10వతేదీ వరకు పురందరదాసు ఆరాధనా మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. 7వతేదీ కల్యాణవేదికలో యువకళాకారులతో "శ్రీవేంకటేశ్వర నవరత్నమాలిక"సంగీత కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 20వతేదీ నాదనీరాజనం వేదికపై లోకకల్యాణం కోసం విష్ణుసహస్రనామస్తోత్ర సామూహిక పారాయణం నిర్వహిస్తున్నట్లు ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రిని పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పేరున తీర్చిదిద్దుతున్నామన్నారు.తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో అవయవ మార్పిడికి అధునాతనమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు, వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 1వతేదీ నుండి 10వతేదీ వరకు తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 2024 జనవరి నెలలో తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21.09లక్షలమందికాగా, కానుకల ద్వారా హుండీ ఆదాయం 116.46కోట్లు లభించింది. 1.03కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి. తొలినెలలోనే 7.05లక్షల మంది తలనీలాలు సమర్పించారు.

# భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు

## -అన్నప్రసాదాలకు మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరణ
## -భక్తులు వేచిఉండేందుకు మరో కాంప్లెక్స్‌నిర్మించండి
## -'డయల్ యువర్ ఇఓ'కు భక్తులు



**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి** దేశవిదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు నాణ్యమైన రుచికరంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలుగురాష్ట్రాల్లోని మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో అగ్నిప్రమాదాలు నివారించేందుకు టిటిడి వంటశాలలు, హోటళ్ళు,స్థానికులకు ఎల్‌జి పైపులైన్ ద్వారా గ్యాస్‌అందించేందుకు టిటిడి బోర్డులో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలకు విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోందని, ఇప్పటికే భక్తులు వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షన్నరమందికిపైగా కొండకు వస్తే వెలుపల నాలుగుకిలోమీటర్లు ఎండకు,వానకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని కర్నాటకు నుండి ఆనంద్ తెలిపాడు. దీనిపై స్పందించిన టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి భక్తులు ఎక్కువ సమయం క్యూలైన్లలో వేచివుండకుండా చూసేందుకు టైమ్‌స్లాట్ విధానాన్ని అమలుచేస్తున్నామన్నారు. ప్రస్తుతం తిరుపతిలో రోజుకు 25వేల టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తున్నామని, శిలాతోరణం వరకు క్యూలైన్లో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర వసతులు 15కోట్లతో కల్పిస్తున్నామన్నారు. మంచిర్యాలనుండి శ్రీకాంత్ మాట్లాడుతూ తిరుమలలో పారిశుధ్యం అక్కడక్కడా లోపించిందని ఫిర్యదు చేశారు. దీనిపై ఇఓ మాట్లాడుతూ శుక్రవారం రోజు స్వామివారి అభిషేకంసేవలో మేల్‌ఛాట్ వస్త్రం కోటా ఉందని, అడ్వాన్స్‌బుకింగ్ పోను విచక్షణ కోటాలో ఐదు టిక్కెట్లు మాత్రమే ఉంటాయన్నారు. ప్రాధాన్యత ప్రకారం వీటిని కేటాయించడం జరుగుతుందన్నారు. తిరుమలలో ఎలక్ట్రానిక్ డిప్‌లో అభిషేకం టిక్కెట్లు పొందే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం గంటపాటు సాగింది. టిటిడి జెఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, డిప్యూటీ ఇఓలు భాస్కర్, శెల్వం,రాజేంద్రుడు,ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున,ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఓ నీలిమతో కలసిఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఓ ధర్మారెడ్డి సంయమనంతో సమధానమిచ్చారు. పాండిచ్చేరినుండి రంగనాథన్ మాట్లాడుతూ తాను వయోవృద్దుడినని, పలుమార్లు ప్రయత్నించినా ఆన్‌లైన్‌లో కల్యాణంసేవా టిక్కెట్ దొరకడంలేదన్నారు. దీనిపై స్పందించిన ఇఓ ధర్మారెడ్డి ఆన్‌లైన్‌లో కల్యాణం టిక్కెట్ బుక్‌చేసుకోవచ్చని, ఒకరోజు ముందు తిరుమలలో లక్కీడిప్‌ద్వారా పొందవచ్చన్నారు.హిందూపురం నుండి బసవరాజు మాట్లాడుతూ ఇష్టదైవమ్ ఏడుకొండల స్వామిని మరీ దగ్గరగా దర్శించుకోవాలని కోరిక ఉందని, లడ్డు,వడ కౌంటర్ల వద్ద రద్దీగా ఉంటుందన్నారు. నియంత్రించాలని కోరారు. ఇఓ స్పందిస్తూ లక్కీడిప్‌ద్వారా స్వామివారి సేవలు ముందుగా పొందవచ్చని, విఐపిల సిఫార్సు లేఖలద్వారా పొందవచ్చన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో 10వేల రూపాయలు చెల్లించి బ్రేక్‌దర్శనం టిక్కెట్ పొంది స్వామివారిని దగ్గరగా వీక్షించవచ్చన్నారు. 10లక్షల రూపాయలకంటే ఎక్కువ విరాళం ఇచ్చిన భక్తులకు సంవత్సరంలో మూడుసార్లుకుటుంబంతో కలసి బ్రేక్ దర్శనం చేసుకునే అవకాశం టిటిడి కల్పిస్తోందన్నారు. పర్వదినాల్లో వయోవృద్దులకు దర్శనం కల్పించాలని హైదరాబాద్‌నుండి లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన ఇఓ పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో వయోవృద్ధులు,దివ్యాంగులు,చిన్నపిల్లలు తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. విశాఖపట్నం నుండి శర్మ మాట్లాడుతూ టిటిడి సాహిత్యం, పురాణాల పుస్తకాలు లభించడంలేదన్నారు. ఇందుకు సమాధానంగా సమాజానికి ఉపయోగపడే పుస్తకాల ప్రచురణకు టిటిడి సహకరిస్తుందని ఇఓ తెలిపారు.

# నేడు జరగాల్సిన ఇంటర్ పర్యావరణ విద్యా పరీక్ష వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో పర్యావరణ విద్యా ఎగ్జామ్‌ను ప్రభుత్వం వాయిదా వేసింది.ఈ పరీక్ష శనివారం (ఈ3వతేదీ) జరుగవలసి ఉంది.ఈ విషయాన్ని ఇంటర్‌బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సుబ్బారావు శుక్రవారం వెల్లడించారు.ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి పర్యావరణ విద్యా పరీక్ష రేపు జరుగాల్సి వుందన్నారు.అయితే ఈ పరీక్షను ఫిబ్రవరి 23కు వాయిదా వేసినట్లు వివరించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో నైతికత,మానవ విలువలు ,పర్యావరణ విద్యా పరీక్షలు ఇంటర్ బోర్డు నిర్వహిస్తుంది .కచ్చితంగా ఈ పరీక్ష ఉత్తీర్ణత కావాల్సి ఉంటుంది. కారణాంతారాల వలన పరీక్షను వాయిదా వేసామని తెలిపారు .ఇతర ఇంటర్ పరీక్షల షెడ్యూల్ యథావిధిగా జరుగుతుందని వివరించారు.

# డ్రైన్‌క్లీనర్ పౌడర్ తిని పిల్లలకు అస్వస్థత

**రంపచోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జీవికె ప్రైమరీ స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్న ఐదుగురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి ఇంటి వద్ద నుంచి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని డ్రైన్ క్లీనర్ పౌడర్ ప్యాకెట్‌ని స్కూల్‌కి తీసుకువచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం విద్యార్థి ఇంటగి వద్ద నుంచి తీసుకువచ్చిన డ్రైన్ క్లీనర్ పౌడర్ తోటి విద్యార్థులతో కలిసి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని తినడం జరిగింది. దీంతో ఐదుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐదుగురిలో ఇద్దరు పిల్లలకు మెరుగైన వైద్యం కోసి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిల్లలకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యాధికారులు తెలిపారు.


**శ్రీ సీతారామస్వామి దేవాలయం**

e-Procurement Tender

NIT NO. P1/COE/1526/2023 Dt. 02.12.2023

e-Procurement ద్వారా https://tender.apeprocurement.gov.in

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

CSB Bank

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S No | Branch Name | Account Name | Client ID | No. of A/c | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 201 | KARLAPALEM | SHAIK KARIMULLA | 7744014 | 4 | 203234.60 | 41.24 |
| 202 | KARLAPALEM | DEVARAKONDA SIVAIAH | 7744009 | 2 | 133981.3 | 27.15 |
| 203 | KARLAPALEM | DARBAKUTI GOPI KIRAN | 7744949 | 1 | 27528.37 | 5.67 |
| 204 | KARLAPALEM | KANDULA RAJITHA | 7745520 | 1 | 55928.81 | 12.02 |
| 205 | KARLAPALEM | CHALLAPALLI ASHOK KUMAR | 7745620 | 1 | 32808.31 | 6.68 |
| 206 | KARLAPALEM | PANDARABOINA ANASURYA | 7747083 | 1 | 112153.18 | 23 |
| 207 | KARLAPALEM | MARAKA VENKATASUBBAIAH | 7749705 | 1 | 284692.39 | 57.41 |
| 208 | KARLAPALEM | PASUPULETI VENKATA MALLIKHARJUNA RAO | 7749857 | 1 | 98290.89 | 20.02 |
| 209 | KARLAPALEM | KESANA RAVI KUMAR | 7749858 | 1 | 26280.09 | 5.36 |
| 210 | KARLAPALEM | TANDRA JHANSI | 7753232 | 1 | 344061.34 | 70.05 |
| 211 | KARLAPALEM | KATTA YEDUKONDALU | 7753249 | 1 | 191401.46 | 39.32 |
| 212 | KARLAPALEM | THIRUVIDHULA BALA KOTAIAH | 7753599 | 1 | 11045.07 | 2.5 |
| 213 | KARLAPALEM | CHIMATA PRASANNA | 7753907 | 1 | 114437.06 | 23.38 |
| 214 | KARLAPALEM | SHAIK MAHABOOB SUBHANI | 7754063 | 1 | 289556.54 | 59.2 |
| 215 | KARLAPALEM | GANGULA GOPI | 7756385 | 1 | 148796.07 | 30.17 |
| 216 | KARLAPALEM | MANPU MERY | 7756421 | 1 | 81572.72 | 18 |
| 217 | KARLAPALEM | MARRI ASHOK CHAKRAVARTHI | 7756437 | 1 | 201031.04 | 41.16 |
| 218 | KARLAPALEM | PITTU GOPI REDDY | 7756875 | 1 | 306358.05 | 63.15 |
| 219 | RAVIPADU | SHAIK NAZIYA | 4652186 | 2 | 107858.06 | 31.85 |
| 220 | RAVIPADU | SHAIK SUBHANI | 4686231 | 1 | 162135.28 | 38.75 |
| 221 | RAVIPADU | MASIMUKKU VEERA SWAMY | 7597134 | 2 | 763116.92 | 153.64 |
| 222 | RAVIPADU | CHENNURI VENKATA DURGA PRASAD | 7712893 | 1 | 110064.1 | 23.4 |
| 223 | RAVIPADU | VIPPARLA VIGNESH | 7720282 | 1 | 320477.25 | 64.58 |
| 224 | RAVIPADU | BANDARU NAGARAJU | 7720293 | 2 | 297796.01 | 60.2 |
| 225 | RAVIPADU | MASIMUKKU ANJAMMA | 7724228 | 4 | 1913783.28 | 386.28 |
| 226 | RAVIPADU | VALLAPU VENKATESWARA RAO | 7728365 | 3 | 516661.45 | 105 |
| 227 | RAVIPADU | JARUGUMALLI YESORI | 7735362 | 1 | 209183.39 | 42.35 |
| 228 | RAVIPADU | CHALLAGUNDLA SRINIVASARAO | 7748074 | 3 | 522346.67 | 106.55 |
| 229 | RAVIPADU | VEERAPALLI NAGESWARA RAO | 7752312 | 2 | 195208.05 | 40.05 |
| 230 | RAVIPADU | PARAMESWARARAO VASAMSETTY | 7752348 | 1 | 1257773.91 | 258 |
| 231 | RAVIPADU | SAYYAD MAHABUBU JANI | 7753376 | 1 | 166704.44 | 34.03 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit /login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer CSB Bank

GUNTUR | 03 February 2024


# తిరుమలలో మంత్రి రోజా ఎదుట జై అమరావతి నినాదం

**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి** దేవ దేవు డు శ్రీవేంకటేశ్వర స్వా మిని శుక్ర వారం ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చిన రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజాకు శ్రీవారిసేవకులు "జై అమరావతి"నినాదంతో సంచలనం సృష్టించారు. శ్రీవారిసేవకులతో బాటు మంత్రి రోజా కూడా ఈ నినాదం చేయాలని పట్టుబట్టారు. అయితే స్వామివారిసేవకు వచ్చి ఇలా చేయడం తప్పని సున్నితంగా వారించి వెళ్ళిపోయారు. మంత్రి హోదాలో ఆర్‌కె రోజా శ్రీవారిని పలుద పాలుగా దర్శించుకుంటారు.

# అమ్మవారికి బంగారు చీరెతో అలంకరణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.


**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ



సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది .ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# భార్యకు శిరోముండనం చేసిన భర్తపై కేసు నమోదు



బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువస్తున్న సిబ్బంది

**సీతానగరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మరో శిరోముండనం నమోదైంది. చినకోండేపూడి పంచాయితీ పరిదిలో ఉన్న పెదకోండేపూడి గ్రామానికి చెందిన షేక్ అశకు భర్త కర్రి రాంబాబు అలియాస్ అబిరామ్ శిరోముండనం చేసినట్లు అశ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీతానగరం ఎస్సై టి రామక్రిష్ణ మాట్లాడుతూ పిర్యాదురాలు తెలిపిన వివరాల ప్రకారం బాదితురాలుకు 2019లో రాంబాబుతో వివాహం జరిగిందని అనంతరం వీరి ఇరువురి మద్య వచ్చిన గోడవల కారణంగా బార్య పిర్యాదు మేరకు ఏడాది క్రితమే కేసు నమోదై ఉందని అన్నారు. గోడవల కారణంగా గత కోన్నేళ్ళుగా అశ హైదరాబాద్ లో ఉంటూందని రెండు నెలల క్రితం వచ్చి భర్తతో ఉందామని వచ్చానని తనను మానసిక రోగిగా చిత్రీకరించి భర్తకు మరో పెళ్ళి చేసేందుకు సిద్దమయ్యారని, రెండు నెలలుగా భర్త ఇంటికి దూరంగా ఒక పాకలో తనను ఉంచారని, దానివల్ల వచ్చిన గోడవల కారణంగా ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో భర్త తన ఇంటికి తీసుకెళ్ళి తనను బలవంతంగా నేలపై పడుకోబెట్టి జుత్తు కత్తిరించినట్లు పిర్యాదులో పేర్కోంది. వైద్య పరీక్షల నిమిత్తం బాదితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

www.pnbhousing.com

| [illegible] (A) | (B) | (C) | (D) | (E) | (F) | (G) | (H) | (I) | (J) | (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/1218/627390 [illegible] B.O.: [illegible] | రూ. 36,90,904.13 24.04.2021 | [illegible] | [illegible] | రూ. 32,36,000/- | రూ. 323,600/- | 04.03.2024 [illegible] | రూ. 10,000/- | 19.02.2024 [illegible] | 05.03.2024 [illegible] | [illegible] |
| NHL/VJWD/0818/579691 [illegible] B.O.: [illegible] | రూ. 58,18,543.10 10.07.2021 | [illegible] | [illegible] | రూ. 1,14,12,000/- | రూ. 11,41,200/- | 04.03.2024 [illegible] | రూ. 20,000/- | 19.02.2024 [illegible] | 05.03.2024 [illegible] | [illegible] |

తేది: 02.02.2024

వార్త

దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# పంచాయతీలను పాడు చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలకపెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలు ఇష్టపడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటి కప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కొనలేని దురదృష్టపు పరిస్థితులు తెచ్చిపెట్టారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం వారూ వీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. గ్రామ స్థాయిలో ఎన్నో కమిటీలుపెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకు వచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతలు వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో ఎందరో యువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలా కాలం పట్టింది. అయితే తమ గ్రామప్రజలకు తాము చేసిన వాగ్దానాలు పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణరాష్ట్రంలోనే ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ పరిస్థితుల్లో జనవరి 31వతేదీతో వారి పదవీ కాలం గడువు పూర్తయిపోయింది. ఫిబ్రవరి ఒకటి నుంచి వారు మాజీలు అయిపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు. రికార్డులు అన్నీ స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు వస్తాయోరావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. అలాంటి వారిపరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులు అంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానికసంస్థలకు రెండువేల సంవత్సరాల కుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అప్పుడు కూడా గ్రామసభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలతో ఆనాటి రాజరికం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానికసంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థలో చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాఎన్ని ప్రభుత్వాలుమారినా, ఎందరు నేతలు మారినా అధికార వికేంద్రీకరణలోమాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది లాంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదాలు వేసుకుంటూ ప్రత్యేక అధికారాలతో కాలం గడపడం ఏకోణంలో చూసినా సమంజసంకాదు. ప్రజాస్వామ్యానికి మూలమైన స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు.

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే

**డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టి పీడిస్తున్న బ్రహ్మారాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందనిఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈమత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటిఎనభై లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలో బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు 16కోట్ల మందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడు కోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షల మందికిపైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని కేంద్రం నివేదికలో వెల్లడించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాలశివారుల్లోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లోనే వీగిపోతున్నాయి. తాజాగా హైదరాబాద్‌కు సంబంధించి వివిధ అబ్కారీ పోలీసుస్టేషన్లలో నమోదైన ఆరుకేసులను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. వాస్తవంగా ఈ కేసుల పూర్వాపరాలు పరిశీలిస్తే అప్పట్లో తెలంగాణాలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. డ్రగ్స్‌సరఫరాలో కీలక సూత్రధారి, ఎంతోకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొంటున్న కెల్విన్‌ను వ్యూహాత్మకంగా వలపన్ని పట్టుకొన్నారు. అతడి సెల్‌ఫోన్, బ్యాంకుఖాతాల ఆధారంగా దాదాపు అరవైమందిని విచారించారు. ముప్పై మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొందరు ప్రముఖులను విచారణ చేసే సందర్భంగా చేసిన హడావుడి అంతాఇంతాకాదు. ఈ కేసులు దర్యాప్తుకు సీనియర్‌అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని (సిట్)ఏర్పాటుచేశారు. మాదకద్రవ్యాల వ్యాపారంలోకానీ వినియోగంలో కానీ ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించే ప్రసక్తేలేదని పెద్దపెద్ద ప్రకటనలు, హెచ్చరికలు జారీచేశారు. అప్పటి నుండి విచారణ జరుగుతూనే ఉంది. అందులో కొన్ని కేసులు గతంలోనే న్యాయస్థానం కొట్టివేయగా తాజాగా గురువారం మరో ఆరు కేసులు సరైన రుజువులు లేని కారణంగానే వీగిపోయాయి. సాక్ష్యాలు లేకపోవడమే కాదు, పాటించాల్సిన విధానాన్ని కూడా పాటించలేదని దర్యాప్తు అధికారులపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేసి తిరుగులేని, సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువుచేయలేక పోయారనే అధికారుల అసమర్థత మరొకసారి బయటపడింది. ప్రధాన నిందితుడు కెల్విన్‌పై నమోదైన కేసు మాత్రం ఇంకా విచారణ దశలో ఉంది. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలాకేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలో విఫలమవుతున్నారు. గత అయిదేళ్లుగా డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే నాలుగు శాతం కేసుల్లో కూడా శిక్షలు పడలేదనే రికార్డులే వెల్లడిస్తున్నాయి. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలోనూ అధికారులలో ఉండడం లేదనేవాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీ అరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఫిలిప్పీన్స్‌లో అయితే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపించింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. ఇక గంజాయిసాగుఊహించని రీతిలో విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. తెలుగు రాష్ట్రాల్లోనూ అటవీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం. క్వింటాళ్ల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. గంజాయి రవాణాలోనూ, వినియోగంలోనూ ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలు కూడా ఒకవ్యూహం ప్రకారంఎరవేసిమత్తులోకి దించుతున్నారు. ఈ వారంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారుచేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూపట్టుబడ్డారు. ఆ చాక్లెట్లు తిన్నపిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకుపోవడంతో ఇదిబయటపడింది. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతాఇంతా కాదు. కోట్లాది మంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కారణమవుతున్నాయని ఎన్నో నివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఈ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటుంబం మొత్తాన్ని చంపిన తర్వాత మత్తు దిగిన తర్వాత తను చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకు ముందు రోజు తండ్రినే కిరాతకంగా నరికిచంపాడు ఒక యువకుడు. ఆ యువకుడు కూడా పూర్తిగా మాదకద్రవ్యాల మత్తులో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు చెప్పారు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివారుల్లో జరుగుతున్న రేవ్ పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులోనే బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంలో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదోరకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. ●

## ఒక్క మాట

# 'కలాలపై తూటాలు' యుద్ధ నేరాల వంటివే..

డి.జె.మోహన్‌రావు

ఈ వేగవంతమైన ప్రపంచంలో మనం అంతే వేగంగా ప్రపంచంలోని జరుగుతున్న వివిధ సంఘటలన్నీ తెలుసుకుంటున్నాం. వీటిని అందించడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. ఇటీవల కాలంలో గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వీడియోల రూపాల్లో, వార్తల రూపంలో బాహ్య ప్రపంచానికి తెలపడానికి వందల మంది జర్నలిస్టులు రాత్రనక, పగలనక అనేక కష్టాలు పడుతున్నారు. ఈ క్రమంలో కొందరు అసువులు బాశారు. ఐక్యరాజ్యసమితి నిపుణులు గాజాలో జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలపై జరిగిన ఘోరమైన దాడులను ఖండించారు. నిపుణులు విడుదల చేసిన ఒక ప్రకటనలో గాజాపై యుద్ధాన్ని ఇటీవలి చరిత్రలో జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన సంఘర్షణగా అభివర్ణించారు. గాజాలో రిపోర్టింగ్ చేస్తున్న పాలస్తీనా జర్నలిస్టులు మారణహోమం, విధ్వంసం మధ్య తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బయట ప్రపంచానికి కనిపించని భయానక సంఘటనలను బహిర్గతం చేస్తున్నారు. అక్కడి జర్నలిస్టులు బాంబు పేలుళ్లలో తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడమే కాకుండా పూర్తి ముట్టడి కారణంగా పరిమిత ఆహారం, నీరు, విద్యుత్‌తో భయంకరమైన జీవన పరిస్థితులను కూడా ఎదుర్కొంటున్నారు. అక్టోబర్ 7 నుండి, గాజాస్ట్రిప్‌లో 122 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తమ నిర్వహణలో ప్రతిరోజూ తమ సొంత జీవితాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారు. జర్నలిస్టులు ముఖ్యమైన సమాచార వనరుగా అవసరమైన పాత్రను పోషిస్తారు. జర్నలిస్టుల రక్షణ కమిటీ (సి.పి.జె) అనేది జర్నలిస్టులను చంపడం, తప్పిపోవడం, నిర్బంధించడం, గాయపరచడం లేదా బెదిరించడం, మీడియా కార్యాలయాలు, జర్నలిస్టుల ఇళ్లకు నష్టం కలిగించడం వంటి అనేక ధృవీకరించని నివేదికలను కూడా పరిశీలిస్తోంది. మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ముఖ్యంగా గాజాలో జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులపై భయంకరమైన పరిస్థితులను ఎత్తిచూపారు. హమాస్ తీవ్రవాద దాడుల తర్వాత జర్నలిస్టులపై వేధింపులు, బెదిరింపులు, దాడులు పెరిగిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో డజన్ల కొద్దీ పాలస్తీనా జర్నలిస్టులను ఇజ్రాయెల్ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తుతున్న సైనిక కార్యకలాపాలను దానిని కవర్ చేసే పాత్రికేయులకు అత్యంత ఘోరంగా ప్రమాదకరంగా మారాయని ఐక్యరాజ్యసమితి స్వతంత్ర మానవ హక్కుల నిపుణులు ఫిబ్రవరి 1నాడు హెచ్చరించారు. గాజాలో మీడియాలపై దాడులు, ఇతర జర్నలిస్టులు గాజాలోకి ప్రవేశించకుండా ఆంక్షలు, ఇంటర్నెట్ తీవ్రమైన అంతరాయాలతో కలిపి గాజా ప్రజలతోపాటు బయటి ప్రపంచం సమాచార హక్కుకు ప్రధాన అవరోధాలు. గాజాలోకి జర్నలిస్టులను అనుమతించాలని, ఆక్రమిత పాలస్తీనా భూభాగంలోని జర్నలిస్టులందరి భద్రతను కాపాడాలని నిపుణులు ఇజ్రాయెల్ అధికారులను కోరారు. జర్నలిస్టులు అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం పౌరులుగా రక్షణ పొందేందుకు అర్హులు. జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులుచేయడం, హత్యలు చేయడం, యుద్ధ నేరాలుఅని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు జర్నలిస్టులపై జరిగే నేరాలకుసంబంధించిన, ప్రమాదకరమైన దాడులకు సంబంధించిన వారినిశిక్షించవలసిన అవసరం ఉంది. ●

# ప్రజావాక్కు



## అప్రెంటిస్ విధానం అన్యాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్సీ వేయడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది. అదేవిధంగా ఈడిఎస్‌సిద్వారా నియమించబడే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు గౌరవ వేతనం ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ద్వారారద్దు కాబడిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం తగదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల అర్హతలతోపాటు టెట్ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించిన తర్వాత డిఎస్సీద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడుతూఅప్రెంటిస్ విధానం అమలులోకి తేవడం ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నది. అప్రెంటిస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈ.డి.ఎస్.సి ద్వారా చేపట్టే నియామకాలన్నీ రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలి. వారిని పూర్తి వేతనంతో నియమించాలి. అనేక ఉద్యమాలు, సమ్మెల ద్వారా సాధించుకున్న అప్రెంటీస్ విధానం రద్దును తిరిగి తీసుకురావడం అన్యాయం.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## వీధి కుక్కల స్వైర విహారం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారంచేస్తూ చిన్నపిల్లలను కరుస్తున్నాయి. గాయపరుస్తున్నాయి. చిన్న పిల్లల ఇంటి నుండి బయలుదేరి బడికి వెళ్లి తిరిగి ఇంటికిరావడం వీధి కుక్కలతో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కొన్ని కుక్కలకు చర్మంపై వెంట్రుకలు కూడా లేకుండా ఒక రకమైన వింత వ్యాధితో ఉంటున్నాయి. వీధులలోకుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతున్నాయి. బాటసారులపై కూడా దాడులు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో సిబ్బందితో వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీధి కుక్కలకు టీకాలు వేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## చెడు అలవాట్లను మానుకోవాలి

భారత్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దక్షిణాసియాదేశాల్లో ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల పెదవి, నోటికేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. కాబట్టి ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల జోలికిపోకుండా జాగ్రత్తపడాలి. ఒకవేళ అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కుఅమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు. కొత్త ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేస్తూ సమాచార హక్కు కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## డిఎస్సీ మెగా జగన్నాటకం

ఐదేళ్లక్రితం పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని రాజాం, శ్రీకాకుళంలలో జరిగిన బహిరంగ సభలో 23వేల టీచర్ పోస్టులతో అధికారంలోనికి వస్తే భర్తీ చేస్తామని, యేటేటా డిఎస్సీ ప్రకటిస్తామని, జాబ్ క్యాలెండరన్ విడుదల చేస్తామని మెగా హామీనే ఇచ్చారు. తీరా ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లు కావస్తున్నా మెగా కాదు కనీసం మినీ అయిన ప్రకటించకపోవడం విడ్డూరం. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో డిఎస్సీ నాటకానికి తెరతీశారు. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసి నిరుద్యోగులను నిలువునా దగా చేశారు. ఒకసారి 23వేల పోస్టులు భర్తీ అన్నారు. మరోసారి 18,250 ఖాళీలు ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా లెక్కలు వల్లించారు. ఇంకోసారి మాటమరిచి 8,366 మాత్రమే అంటూ సర్దిచెప్పారు. పోస్టులు భర్తీ చేయకుండానే పోస్టుల సంఖ్యకు కోత పెట్టేశారు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

## పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు


విద్యార్థుల వార్షిక పరీక్షలు మొదలవుతున్నాయి. ఇక పిల్లలపై ఒత్తిడి పెరుగుతుంది. తల్లిదండ్రులు వారి పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, వారికి రాబోయే మార్కులకు టార్గెట్ పెట్టడం, కాస్త తక్కువస్థాయి ఉన్న వారిని నిరుత్సాహ పరచడం పూర్తిగా మానుకోవాలి. మనపిల్లలకోసం ఇతరులతో గొప్పలు చెప్పుకోవడం మానాలి. ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి.

-బోల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

# గగుర్పాటు కలిగిస్తున్న వారసుల యుద్ధం

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్‌లో అన్నా చెల్లెలు నూతన చరిత్రను సృష్టిస్తున్నారు. అయితే నిస్సందేహంగా ఈ నూతనచరిత్ర భావి తరాలు తెలుసుకొని ఉత్తేజం పొందేది మాత్రం కాదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల రామలక్ష్మణులా, కృష్ణార్జునల్లా, భట్టి విక్రమార్కులా కలిసి మెలిసి రాజకీయ ప్రయాణం సాగిస్తారని వైఎస్ అనుచరులు, ఆయన అభిమానులు, ప్రజలు భావించారు. వాలి సుగ్రీవులా సుందోపసుందిడిలా జగన్ షర్మిల ప్రత్యర్థులుగా మారి ముఖాముఖి మొహరించి యుద్ధ సన్నాహాలు చేయడం వైయస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులలో కంపరాన్ని కలిగిస్తోంది. నిజమే రాజశేఖర్‌రెడ్డి సాహసం, మొండితనం, జనాకర్షణ శక్తి, అనుచరులను కాపాడుకోగల నాయకత్వ లక్షణాలు జగన్ షర్మిలకు వారసత్వంగా అబ్బినాయి. కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డిలో ఉన్న సంయమనం, సరళత, పట్టు విడుపు ధోరణి, తన మన భావం వీరిద్దరిలో పూర్తిగా లోపించినది. కాబట్టి వేర్వేరు రాజకీయ పార్టీల సారథ్యం మాటున వీరు మోగిస్తున్న యుద్ధభేరీల కాలకూట విషం ఘనమైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని పలుచన చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియామకం జీవచ్ఛవంలా మారిన ఎపి కాంగ్రెస్ ప్రాణవాయువును అందించిన మాట వాస్తవమే. అందుకే కాబోలు కెవిపి రామచంద్రరావు, ఎన్ రఘువీరారెడ్డి, జెడి శీలం, పల్లెంరాజు లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరిగి జవసత్వాలు సమకూర్చుకొని క్రియాశీలం అవుతున్నారు. ఇదే సమయంలోనే పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల వేగం పెంచారు. జిల్లాల పర్యటనలు ప్రారంభించి చెల్లా చెదురైన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కూడగడుతూ దూసుకువెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి షర్మిలకు సోదరుడు అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విమర్శల తీవ్రతను పెంచారు. ఎపికి ప్రత్యేక హోదా సాధన వైఫల్యం మీద, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ మీద, పోలవరం జాప్యం మీద, మూడు రాజధానుల సాగతీతపైన వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలి హోదాలో ఎటువంటి మొహమాటం లేకుండా ఎపి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మీద, అధికార వైసిపి నాయకుల వ్యవహారశైలి పైన డైరెక్ట్ అటాక్ చేయడం వైసిపి శ్రేణులను బిత్తరపోయేలా చేసింది. అంతేకాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే వైవి సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ వర్ణించి పుండు మీద కారం చల్లింది. సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడు వైసీపీని బతికించడం కోసం తనబిడ్డల బాగోగులను చూడకుండా జగన్ కోసం సుదీర్ఘంగా 3200 కిలోమీటర్లపైన మరో ప్రజాప్రస్థానం పాదయాత్రను చేశానని వ్యక్తిగత విమర్శలు చేసింది. ఇక వైయస్ షర్మిలను ఉపేక్షిస్తే పుట్టి మునుగుతుందని అధికార వైసిపి శ్రేణులు కూడా షర్మిలనుటార్గెట్



చేస్తూ ఎదురుదాడి ప్రారంభించాయి. మరో ప్రజాప్రస్థానం పాదయాత్రకు షర్మిల తీసుకున్న అనుమతుల మీద సంశయాలను ప్రజలలో వ్యాపింపచేశాయి. షర్మిల భర్త బ్రదర్ అనిల్ వ్యాపారాలకు జగన్ సహకరించాలంటూ షర్మిలను కార్నర్ చేశారు. పనిలో పనిగా ముఖ్యమంత్రి జగన్ కూడా కాంగ్రెస్ అధిష్టానం వైఎస్ కుటుంబంలో చిచ్చుపెట్టిందని, అప్పుడు మంత్రి పదవి ఆశచూపి తమ చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని తన తల్లి మీద పోటీ చేయించిందని ఇప్పుడు సోదరి షర్మిలను పిసిసి పదవి ఇచ్చి తన మీదికి రెచ్చగొట్టి విభజించు పాలించు వ్యూహం అమలు చేస్తున్నారని జగన్ ఆక్రోసించాడు. వైయస్ షర్మిల ఏమాత్రం తగ్గకుండా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంలో కలతలకు జగన్ కారణమంటూ ఇందుకు తమ తల్లివిజయమ్మ సాక్ష్యంఅంటూ తన బిడ్డల మీద ఒట్టు అంటూ మరింత కాక రేపింది. ఎపి రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల రంగ ప్రవేశమే వారసుల మధ్య ఇంత ఉద్రిక్తతను కలుగచేస్తే ఎన్నికల క్రతువు ముగియనున్నరోజులలో ఇద్దరి మధ్య ఎంత బీభత్సరసాన్ని చూడాల్సి వస్తుందో కదా. అయితే వైయస్ జగన్ వైయస్ షర్మిల తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. చరిత్రలో ఆధిపత్యం కోసం రాజ్యాధికారం కోసంవారసుల మధ్య చెలరేగిన యుద్ధాలన్నీ దుఃఖాంతమే అయ్యాయి. ఎదుటి పక్షాన్ని సమూలంగా తుడిచేశాయి. వారసత్వ పోరులో గొప్పగొప్ప రాజవంశాలన్నీ కూలిపోయాయి. తన సోదరులను వధించి రాజ్యాధికారం చేపట్టిన చండఅశోకుని మొదలుకొని ఢిల్లీ సుల్తానుల వంశాలలోనూ, మొగలాయి రాజకుమారుల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలు ఈ నిజాలను పదేపదే నిర్ధారించాయి. మొగల్ చక్రవర్తి షాజహాన్ చివరి సంవత్సరాలలో ఆయన మొదటి కుమారుడు, ధారాసికో, మూడవ కుమారుడు ఔరంగజేబు మధ్య జరిగిన వారసత్వ ఆధిపత్య యుద్ధం అత్యంత విషాదమైనదిగా చరిత్రలో లిఖించబడింది. ఔరంగజేబు ధారాసికో సైన్యాధిపతులను యుద్ధంలో ఓడించి మొగల్ రాజ్యాధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఔరంగజేబు మినహాయించి షాజహాన్ కుమారులందరూ వధించబడ్డారు. ఇది ఆనవాయితీగా మారి ఔరంగజేబు మరణానంతరం మొగల్ రాజకుమారుల మధ్య ప్రతి దశలోనూ చెలరేగిన వారసత్వ యుద్ధాల వల్ల మొగల్ వంశమే నిర్వీర్యమైంది. కనుక రాబోయే ముప్పును గ్రహించి జగన్, షర్మిల సంయమనం పాటించాలి. మధ్యయుగ చరిత్రనే కాక నేటి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రను కూడా పరిశీలిస్తే మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా వారసత్వ యుద్ధం జరిగింది. తెలుగుదేశంపార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడు చేతికి వచ్చాక కాలగమనంలో చంద్రబాబు నిరాదరణకు గురైన నందమూరి హరికృష్ణ అసంతృప్తితో 'ఆకర్షించు వాడుకో వదిలేయ్' అనేది మీ సిద్ధాంతం అంటూ చంద్రబాబును ఘాటుగా విమర్శించి సొంతంగా అన్నా టిడిపి (1999)నీ స్థాపించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అన్న టిడిపి గుర్తు గంట సింబల్. ఒకరి మోసాలను ఒకరు ఎత్తి చూపుకున్నారు. కానీ ఎన్నికల్లో గుడివాడలో పోటీ చేసిన హరికృష్ణ ఓడిపోవడంతోపాటు ఇతర ప్రాంతాలలో పోటీ చేసిన అన్న టిడిపి అభ్యర్థులు అందరూ ఓడిపోవడంతో తెలుగుదేశం పార్టీలో వారసత్వ యుద్ధం ముగిసింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'వలస పక్షులు'తో నియోజకవర్గానికి ఒరిగేది ఏమీలేదు :'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: ఎన్నికల అనంతరం ఏర్పడబోతున్న టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వంతోనే చిలకలూరిపేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధ్యమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మధ్యలో వచ్చిన వలస పక్షుల బెడద లేకుంటే ఈ పాటికి నియోజకవర్గం రూపురేఖలు మార్చే ఉండేవారమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ఏంతో నమ్మకం పెట్టుకొని గత ఎన్నికలలో ఇచ్చిన అవకాశాన్ని వైకాపా ప్రజాప్రతినిధి తమ స్వార్ధానికి వాడుకొని నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. రానున్న ఎన్నికలలో అలాంటి పొరపాటు మరొకసారి జరగదని, త్వరలో రానున్న తెలుగుదేశం,జనసేన కూటమి పాలనలో స్ధానికంగా ఉన్న ప్రతిసమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. పట్టణంలోని 20 వ వార్డులో టిడిపి నూతన



కార్యాలయాన్ని ప్రత్తిపాటి సమక్షంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ ప్రారంభించారు. స్ధానిక పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు ఇటీవల టిడిపిలో చేరిన కౌస్తుభ సోషల్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గోమాత నవీన్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడిపి హయంలో జరిగిన అభివృద్ధిని స్ధానిక ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పించాలని పార్టీ నాయకులను కోరారు. పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చడానికి కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని అధికారంలోకి తేవడానికి అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీ రాధాకృష్ణ చంద్ర దేవాలయం ప్రాంగణంలో జన చైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మాదాల రతన్గిరిబాబు కుటుంబ సభ్యుల సౌజన్యంతో శ్రీలక్ష్మీనరసింహస్వామి విగ్రహం,ఎంకేఆర్ చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శ్రీవేంకటేశ్వరస్వామి నూతన విగ్రహప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా



జరిగాయి.వాస్తుశాంతి హోమం,శిల్పదోష నివారణార్థం మహాన్యాస శాంతియజ్ఞం,శిల్పాల్లో భౌతిక తత్వాలను సంహరించి ఆధ్యాత్మికతను ఆవహింప చేయడానికి న్యాస హోమాలు,మహా పూర్ణాహుతి,నూతన విగ్రహాలకు ఏకకాలంలో 48ద్రవ్యాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ప్రాణప్రతిష్ఠా పూజలు,విశేషాలంకరణలు,మహా హారతి భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.ఆలయ నిర్వాహకులు మెట్టు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వేంకటేశ్వరస్వామి మెమెంటోను,మాదల రత్నగిరిబాబు కుటుంబ సభ్యులు నరసింహస్వామి మెమెంటోను బహుకరించారు.కార్యక్రమానికి వైద్యశాఖ మంత్రి విడదల రజిని,ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,మేయర్ కావటి మనోహరనాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులుస్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## టిడిపి కి సామాన్యులే స్టార్ క్యాంపెనర్లు : మొహమ్మద్ నసీర్


గుంటూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 15వ డివిజన్ ఏపిడి కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం,జనసేన పార్టీ వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసిన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మహ్మద్ నసీర్,కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డి ప్రజల్లో తనకున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టాలని పబ్లిసిటీ



పిచ్చితో సోషల్ మీడియా వేదికగా కొంతమందికి డబ్బులు చిల్లరగా వేసి పేటియం కూలీల చేత డబ్బా కొట్టించుకుంటున్నాడని కానీ ప్రజలు రాష్ట్రం నుండి జగన్‌రెడ్డిని పంపించడానికి సిద్ధంగా ఉండి వారే స్వయంగా తెలుగుదేశం,జనసేన పార్టీలకు క్యాంపైనర్లుగా రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని సైకో ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలియజేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు సురే శ్రీనివాసరావు,పుట్టగంటి వెంకటేశ్వరరావు,పాటిబండ్ల శ్రీనివాస్‌రావు,ఈర్ల గురవయ్య,వజ్జా లక్ష్మి, చండ్ల గుండ్ల కోటేశ్వరరావు,మల్లెంపూడి కోటేశ్వరరావు,కొమ్మినేని కోటేశ్వరరావు,మీరా వలి,పొందూరి నాగేశ్వరరావు,దొడ్డి నాగరాజ్,కార్పొరేటర్లు ముప్పవరపు భారతి,పోతురాజు సమత,రహమున్నీసా,వాణి రాతంశెట్టి జగన్మోహనరావు,అల్లం పూర్ణచంద్రరావు,గణప శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

గుంటూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : స్థానిక రాజీవ్‌గాంధీ నగర్‌లోని నాలుగు కూఢళ్ళ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం 7గంటలకు బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వర్ధన్ యాదవ్ జన్మదిన వేడుకలను గుంటూరు నగర కమిటీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో



రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రవితేజ,ఎమ్‌డి జిలాని రాష్ట్రప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శులు ఎమ్ సుబ్బారావు,కె.సాగర్,గౌరవాధ్యక్షులు చింత రామ్‌ప్రసాద్,అధికార ప్రతినిధి పి.జాన్సన్,గుంటూరు జిల్లా అధ్యక్షులు అహ్మద్ సాదిక్,టి.శేఖర్,మణికంఠ,అమర్‌నాథ్,అమానుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌తో ఏఎన్యూ ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : వర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విభాగం,పొన్నూరు మండలంలోని గొల్లమూడి పాడులోని ఉన్న నాట్కో లెర్నింగ్ స్కూల్‌తో శుక్రవారం ఎంఓయు జరిగింది.వర్సిటి సినిమా,ఫెరాఫ్ర్మింగ్ ఆర్ట్స్,టివి బోధనా సిబ్బంది,విద్యార్థి కళాకారుల చేత నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.అలాగే వర్సిటీ విద్యార్థి కళాకారులకు కూడా అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించుకునేందుకు నాట్కో స్కూల్ పరస్పరం సహకారం అందించనుంది.విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,నాట్కో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మదన్‌కుమార్,ఏఓ రమణారెడ్డిలు ఎంఓయు పత్రాలను మార్చుకున్నారు.రెండేళ్ళ కాలానికి ఈ ఎంఓయు కుదుర్చుకున్నారు.

# గుంటూరు వార్త

## గల్లా జయదేవ్ ప్రశ్నకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం

గుంటూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : 2018నుండి విదేశాల్లో చదువుతున్న 403మంది భారతీయ విద్యార్థులు మరణించారు.కేంద్రం వెల్లడి గడిచిన 5సంవత్సరాల్లో అమెరికా,కెనడా,జర్మనీ,ఇతర చోట్ల చదువు,ఉపాధి కోసం వెళ్ళే భారతీయులు చనిపోయిన వారి సంఖ్య ఎంత వారి పట్ల కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లిఖితపూర్వకంగా కేంద్రం సమాధానం ఇచ్చింది.విదేశాల్లో చదువుతున్న 403మంది భారతీయ విద్యార్థులు మరణించినట్లు తెలిపారు.సహజ కారణాలు,ప్రమాదాలు,వైద్య పరిస్థితులు



ఉన్నాయని ప్రభుత్వ డేటా వెల్లడించింది.విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రత,భారతదేశానికి అత్యంత ప్రాధాన్యతల్లో ఒకటి.మిషన్ గంగా,అజయ్ వంటివే ఉదాహరణ భారతీయ విద్యార్థులు,విద్యార్థి సంఘాలతో రెగ్యూలర్ ఇంటరాక్షన్ కోసం అధికారులు పర్యవేక్షణ ఉంటుంది.ఇంకా కష్టాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు అవసరమైన అత్యవసర వైద్య సంరక్షణ,బోర్డింగ్,లాడ్జింగ్‌లతో సహా అన్ని కాన్సులర్ సహాయం అందించబడుతుందని ఇప్పటివరకు వివిధ దేశాల్లో 2396మంది విద్యార్థులను స్వదేశానికి తిరిగి తీసుకొచ్చామని కేంద్ర విదేశాంగ శాఖ సమాధానం ఇచ్చింది.

## ఉద్యోగ విరమణ వయస్సు పెంపు పట్ల హర్షం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి శుక్రవారం విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం "వికాస" ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.యూనివర్సిటీల ఉద్యోగుల 60ఏళ్ళ ఉద్యోగ విరమణ వయస్సును 62ఏళ్ళకు పొడిగించినందుకు విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం వికాస ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్ వర్సిటీలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.అనంతరం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా భాగంగా భావించి ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కొనియాడారు.రాష్ట్రంలో పేద,బడుగు,బలహీన వర్గాలకు తండ్రి చూపిన బాటను కొనసాగిస్తూ సీఎం జగన్మోహనరెడ్డి పేదల అభ్యున్నతికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు.



ప్రభుత్వానికి అండగా ఉంటామని,సీఎంకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.వర్సిటీని బలోపేతం చేసే ఆలోచనలో భాగంగా టిచింగ్ రిక్రూట్‌మెంట్,నాన్ టిచింగ్ ఉద్యోగులకు 60నుంచి 62ఏళ్ళు పెంచడం జరిగిందని ఇందుకు సహకరించిన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి,వివిధ సంఘాల నాయకులందరికీ పేరుపేరునా వికాస కార్యవర్గం నుండి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వికాస వైస్ ప్రెసిడెంట్ ఎం. ప్రసాద్,జనరల్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు,కోశాధికారి పి.ఆనంద్‌కుమార్,జాయింట్ సెక్రటరీలు బి.నర్సారెడ్డి,రెడ్డి ప్రకాశరావు,డిఈఈ కె.సుబ్బారావు,కార్యవర్గ సభ్యులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరు

గుంటూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : 2019లో కోడికత్తి డ్రామా ఆడి అధికారం చేజిక్కించుకున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు ఫ్యామిలి డ్రామాకు తెరలేపారు.ఆయన ఎన్ని వేషాలు వేసినా జగన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ అన్నారు.శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వైఎస షర్మిల కాంగ్రెస్ పార్టీ తరుపున రాజకీయ పోరాటం చేస్తూంటే సీఎం జగన్,సజ్జల రామకృష్ణారెడ్డి,వైసీపీ నేతలు ఆమెను చంద్రబాబే జగన్‌పైకి ప్రయోగించాడని చెప్పడం చూస్తూంటే వాళ్ళకి పూర్తిగా మతిపోయిందా అనే సందేహం కలుగుతుందని మన్నవ



అన్నారు.ముఖ్యమంత్రి జగన్‌కి ఆయన చెల్లికి,తల్లికి మధ్యఉన్న విభేదాలకు చంద్రబాబుకు సంబంధం ఏమిటో వారే చెప్పాలని మన్నవ డిమాండ్ చేశారు.నేను జగనన్న వదిలన బాణాన్ని అంటూ జగన్ జైల్లో ఉన్నప్పుడు 2014ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన షర్మిల,తల్లి విజయమ్మ,షర్మిల భర్త అనిల్ రాష్ట్రమంతా ప్రచారం చేసిన వాళ్ళని పట్టించుకోకుండా వాళ్ళని పక్కన పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు.అంతా చేసిన షర్మిలను ఎందుకు పక్కన పెట్టారో,ఆఖరికీ సొంత తల్లిని కూడా ఎందుకు పక్కన పెట్టారో జగన్ చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన స్వార్ధ రాజకీయాల కోసం కుటుంబాలను చీల్చి చంద్రబాబుపై టిడిపిపై పడి విమర్శిండం జగన్‌రెడ్డికి అతని నీలి మీడియాకు అలవాటుగా మారిందని మన్నవ మోహనకృష్ణ స్పష్టంచేశారు.

## 'నిరుద్యోగులను మభ్యపెట్టటానికే ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియ'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం 6,100ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని దశల వారీగా టెట్,డిఎస్సీ నిర్వహిస్తామని ఇచ్చిన ప్రకటన ఉపాధ్యా అభ్యర్థులకు ఉత్సాహం కలిగించక పోగా వారి ఆశలమీద నీళ్ళు గుమ్మరించినట్లు అయిందని అవగాహన సంస్థ భ్యులు విమర్శించారు. .ఈ ప్రకటన అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా,తూతూ మంత్రంగా ఉందంటూ ఖండించారు..ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి కంటి తుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించడం నిరుద్యోగులను మోసగించటమేనని అదీకాక అరకొర జీతపు రెండేళ్ళ అప్రంటీస్ పద్దతిని తీసుకురావడం మరీ అన్యాయమని సభ్యులు పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కోటప్పకొండ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బరంపేటకు చెందిన కె.ఏడుకొండలు అప్పుల బాధ తాళలేక పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, విచారణ జరుపుతున్నట్లు ఎస్.ఐ. రోశయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### వివాహిత బలవన్మరణం..

వివాహిత ఒకరు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని అచ్చమ్మపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గుంజి యామిని (25) ఈ సంఘటనకు పాల్పడింది. కాగా యామినికి భర్త సూరిబాబు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త మద్యానికి బానస కావడంతో అనేకమార్లు యామిని చెప్పినా వినిపించుకోకపోవడంతో యామిని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. బాలకృష్ణ తెలిపారు.

### విద్యుత్ సరఫరాకు అంతరాయం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏడిఏ ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. నరసరావుపేట టౌన్ పరిధిలోని ఎస్ఎస్-6 సబ్‌స్టేషన్ నందు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయం 9నుండి సాయంత్రం 4 వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు.

## ఏపిలో సంక్షేమ పథకాలు ఒక రికార్డు: మంత్రి రజనీ



గుంటూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ప్రతిరోజు పండుగే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.వైఎస్సార్ ఆసరా కార్యక్రమం కింద ప్రభుత్వ మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తున్న విషయం తెలిసిందే.నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు స్టాల్ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి రజిని మాట్లాడుతూ నాలుగో విడతల వైఎస్సార్ ఆసరా పంపిణీ కింద ఏకంగా రూ.6394.83కోట్లను మహిళలకు రుణమాఫీ కింద అందజేస్తున్నట్లు చెప్పారు.ఈ పథకం కింద 79లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు సీఎం జగన్మోహనరెడ్డి భరోసా కల్పించారని వెల్లడించారు.మూడు విడతల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ.19,175.97కోట్లు చెల్లించామని ఇప్పుడు నాలుగో విడతలో మొత్తం రూ.25,571కోట్ల రుణాలను మాఫీ చేశామని వివరించారు.గడిచిన 56నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా కేవలం మహిళలకు ప్రత్యక్ష నగదు బదిలి ద్వారా అందించిన సాయమే రూ.2.66లక్షల కోట్లని వెల్లడించారు.

## చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు పట్ల సేవా కార్యక్రమం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్రప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో అఖిలభారత చిరంజీవి యువత మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని షిర్డిసాయి సేవా సంస్థ అంధుల దివ్యాంగుల



పాఠశాల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పోషక పదార్థాలను అందించి ఆనందాన్ని వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా మేకల రవీంద్ర మాట్లాడుతూ సినీ చలనచిత్ర రంగంలో ఒకప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని దానితో ఆగకుండా సమాజంలో అనేక సామాజిక సేవా కార్యక్రమలు నిర్వహిస్తూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ అందరికి ఆదర్శంగా అందరి అభిమాన నటుడిగా నిలిచిన చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు అందించడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు.చిరంజీవి సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అంధుల పాఠశాల్లో దివ్యాంగులకు పండ్లు పోషక పదార్థాలు అందించి అందరితో ఆనందాన్ని పంచుకోవడం జరిగిందన్నారు.కార్యక్రమంలో అన్వర్‌భాషా,శంకరరెడ్డి,రమేష్,చంటబ్బాయ్,మిరియాల గోపికుమార్,ప్రసాద్‌రావు,అడిషనల్ డైరెక్టర్ రాతంశెట్టి నరసింహారావు,యుగంధర్,శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో డాక్టర్ ముత్యంకు ఘన సత్కారం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : వైసీపీ క్రైస్తవ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి,విశ్రాంత ఏసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముత్యంను స్థానిక ఇశ్రాయేలుపేటలోని సెయింట్ థామస్ లూథరన్ దేవాలయంలో ఘనంగా సన్మాన సత్కార కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దేవాలయ ద్వితీయ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా,భక్తిప్రపత్తులతో క్రైస్తవ కీర్తన గానాలతో,భక్తిశ్రద్ధల మధ్య వాక్య పరిచర్య కార్యక్రమం జరిగింది.ముఖ్య వాక్య సందేశకులుగా గుంటూరు సెంట్రల్ సినడ్ బిషప్ రైట్ రెవ.ఎస్.జాన్ బాబురావు విచ్చేసి వాక్య పరిచర్యను అందించారు.కార్యక్రమంలో ముత్యం పాల్గొని దైవాశీస్సులను అందుకున్నారు.అనంతరం దేవాలయ ప్యారిస్ పాస్టర్ రెవ.డాక్టర్ డేగల రత్నం దైవ కార్యక్రమాన్ని నడిపించారు.దేవుని కృపను బట్టి దేవాలయం ఇంతగా ఆశీర్వదించబడటం ఎంతో ధన్యత అని,మనం అందరం దేవునికి కృతజ్ఞతలు తెలపాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగాధికార ప్రతినిధి,డాక్టర్ పి.ముత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి ఘన సత్కారాన్ని గావించిన చర్చి పెద్దలకు,కార్యవర్గానికి,పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.దళిత క్రైస్తవులు ప్రార్ధనా నడిపింపుతో ఐక్యతతో ఉంటేనే ఏమైనా సాధించగలుగుతామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కొరకు ప్రార్థనలు చేయాలని కోరారు.కార్యక్రమంలో చర్చి కమిటీ చైర్మన్,ప్యారిష్ డెలిగేట్ రాయపాటి బాబు,పిసిసి ట్రెజరర్ గోన దేవదానం,పిసిసి డెలిగేట్ పలుచూరి ఆశీర్వాదం లకు పేరుపేరునా డాక్టర్ ముత్యం కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానంతరం ఆలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఆరోగ్యవంతమైన సమాజానికి విస్తృత పరిశోధనలు చేయాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రోజు రోజుకు కొత్తకొత్త రుగ్మతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకాన్ని కాపాడేందుకు నూతన పరిశోధనలు రావాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలని ఏఎన్యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సూచించారు.వర్సిటీలోని జువాలజీ,ఆక్వా కల్చర్ విభాగం సంయుక్తంగా యూజిసి సహకారంతో నిర్వహిస్తున్న ఇమ్యూనాలజీ-బయోడైవర్సిటీ-ఆక్వా కల్చర్ అండ్ ఆక్వాటిక్ టాక్సికాలజీ అనే జాతీయ సదస్సును శుక్రవారం విసి జ్యోతి వెలిగించి ప్రారంభించి,సావనీర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సంతోషకరమైన,ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ఇన్నర్ ఇంజనీరింగ్ పనిచేయాలని సూచించారు.బహుళ విభాగాల అంశాలను ఎంచుకొని జాతీయస్థాయి సదస్సును నిర్వహిస్తున్నందుకు సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ కె.సునీతను అభినందించారు.ప్రొఫెసర్ సునీత మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సులో 10చర్చలు,80మౌఖిక,పోస్టర్ ప్రదర్శనలు పరిశోధన ఫలితాలు వివరించేందుకు దేశవ్యాప్తంగా 300మంది హాజరయ్యారని పేర్కొన్నారు.ఈ రెండురోజుల సదస్సులో విద్యావేత్తలు,పరిశ్రమ,వైద్యరంగాలను మిళితం చేసే పరిశోధన పత్రాలు,నైపుణ్యాలపై చర్చించనున్నట్లు సునీత పేర్కొన్నారు.సదస్సులో ఎన్నారై కళాశాల ఫల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రామకృష్ణ,ఐసిఏఆర్ నుంచి డాక్టర్ ఆర్.రాథోడ్,బారతిదాసన్ వర్సిటీ నుంచి ప్రొఫెసర్ సంతానం,ప్రొఫెసర్ రాజారామ్,విజ్ఞాన్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఎన్ఎస్ సంపత్‌కుమార్,డాక్టర్ సిహెచ్ అంజనాదేవి,విశాఖపట్టణంలోని సిసిబిఎస్ నుంచి డాక్టర్ జాన్ డగ్లస్ పల్లేటి,విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ పద్మావతి,ప్రొఫెసర్ వీరయ్య,ప్రొఫెసర్ సింహాచలం,ప్రొఫెసర్ వెంకటరత్నమ్మ,డాక్టర్ గోపాలరావు,అధ్యాపకులు,పరిశోధకులు పాల్గొన్నారు.



## నేడు 'ఆడుదాం ఆంధ్రా' ఫైనల్ మ్యాచ్‌లు

గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా నిర్వహిస్తున ఆడుదాం ఆంధ్ర ఆటలకు జిల్లాస్థాయి పోటీలను ఫిబ్రవరి 1నుంచి 3వరకు బాడ్మింటన్,కబడ్డి,ఖోఖో,వాలీబాల్ ఆటలను ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో,క్రికెట్‌ను శ్రీసత్యసాయి హైస్కూల్లో నిర్వహిస్తున్నారు.పోటీల్లో ఫైనల్స్ అడే జట్లు వివరాలు బాడ్మింటన్ (మహిళలు) ప్రత్తిపాడు-తాడికొండ, బాడ్మింటన్ (పురుషులు) గుంటూరు పశ్చిమ-ప్రత్తిపాడు,కబడ్డి (మహిళలు) మంగళగిరి-పొన్నూరు.కబడ్డి (పురుషులు) మంగళగిరి-పొన్నూరు.ఖోఖో మహిళలు ప్రత్తిపాడు-పొన్నూరు, ఖోఖో పురుషులు మంగళగిరి-గుంటూరు పశ్చిమ, వాలీబాల్ మహిళలు మంగళగిరి-పొన్నూరు. వాలీబాల్ పురుషులు తెనాలి-తాడికొండ, క్రికెట్ మహిళలు పొన్నూరు-తెనాలి,క్రికెట్ పురుషులు గుంటూరు పశ్చిమ - పొన్నూరు.శనివారం నిర్వహించబడతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ,జి.వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## తెలుగు యువత వినూత్న నిరసన



సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : తెలుగుయువత ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. చెవిలో పూలు పెట్టుకొని ఈ సందర్భంగా వారు తమ నిరసన తెలిపారు. వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్ సిఎం అయ్యాక మర్చిపోయారన్నారు. ఐదేళ్ళ కాలంలో ఖాళీలు భర్తీ చేయకుండా కాలక్షేపం చేశారన్నారు. నెల రోజుల్లో సిఎం పోస్టు నుండి దిగిపోయే సమయంలో నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఒక్కంటి అజయ్‌కుమార్, చిన్నబోయిన రాఘవ, నాగం కార్తీక్, ముక్తినేని నరేంద్ర, మల్లవరపు కిషోర్, జె.శ్రీనివాసరావు, సదాశివరావు, ఆలీ, ప్రకాశరావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పీర్ ఇదారా ఆధ్వర్యంలో ప్రత్యేక దువా

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: పట్టణంలో అమీన్‌పీరా ఇదారా ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక దువా కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రార్దన చేశారు. కడప అమీన్‌పీర్ దర్గాకు



సంబందించిన అమీన్‌పీర్ శిష్యరిక బృందం ఆధ్వర్యంలో ఈ దువా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ పాల్గొని ప్రార్దనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజల సుఖసంతోషాల కోసం ఈ దువా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, కువైట్ కరిముల్లా, ముల్లా కరిముల్లా, షేక్ రఫీ, తస్నీరు పుల్లారావు షేక్ అజారుద్దీన్, వార్డు నాయకులు పాల్గొని ప్రార్దన చేశారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ నూతన సిఐ

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: పల్నాడుజిల్లా ఎస్‌పి వై రవిశంకర్‌రెడ్డిని శుక్రవారం పట్టణ నూతన సిఐగా సాధారణ బదిలీలలో వచ్చిన పి రమేష్ కలసి బోకే అందచేశారు. 2009బ్యాచ్‌కి చెందిన పి రమేష్ సిఐగా పదోన్నతిపొంది జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా చిలకలూరిపేట పట్టణ సిఐగా



వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకొరకు పాటుపడాలని, విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని, ప్రజల రక్షణ, మరియు భద్రత కొరకు కృషిచేయాలని, విజిబుల్ పోలిసింగ్‌ను పెంచాలని సిఐ రమేష్ సూచించారు.

## జెవివి నేతలు, 'మల్లెల'తో ఎమ్మెల్సీ లక్ష్మణరావు భేటీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు శుక్రవారం వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుతో జెవివి నాయకులతో కలసి కొద్దిసేపు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో జెవివి పల్నాడుజిల్లా కో ఆర్డినేటర్ దార్ల బుజ్జిబాబు, డివిజనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, కుర్రా రామారావు, జయప్రకాష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్త మృతికి సంతాపం



చిలకలూరిపేట, ఫిబ్రవరి2,ప్రభాతవార్త: పట్టణంలోని 38వ వార్డు పోలిరెడ్డిపాలెంకు చెందిన వైసిపి కార్యకర్త పి వెంకటేశ్వర్లు అనారోగ్యకారణాలతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజేష్‌నాయుడుతో పాటు పార్టీ నాయకులు యాదల సుజాత, శ్రీనివాసరావు,తాళ్ల అంజిరెడ్డి, వెంగళరాయుడు, బేరింగ్ మౌలాలి, నాగపూర్ణచంద్రరావు, రత్తయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ఎఎంజి విద్యార్థినుల ప్రతిభ

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఏయంజి డిగ్రి కళాశాల విద్యార్ధినిలు ప్రతిభను కనపరిచారు. జాతీయస్దాయిలో జరిగిన సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీలలో ఆంధ్రా జట్టుతరుపున ఏయంజికి చెందిన ఐదుగురు విద్యార్ధినిలు పాల్గొన్నారు. ఈ జట్టుకు ఏయంజి విద్యార్ధిని టి.అంజలి కెప్టెన్‌గా వ్యవహరించారు. తెలంగాణా రాష్ట్రంలోని షాద్ నగర్‌లో జరిగిన ఈ పోటీలలో ఆంధ్రాతోపాటు తెలంగాణా, జార్ఖండ్,



మహారాష్ట్రాలకు చెందిన జట్లు పోటీ పడ్డాయి. కాగా ఈ పోటీలలో ఆంధ్రా జట్టు ద్వితీయ బహుమతిని సాధించడంతోపాటు షీల్డ్, సర్టిఫికెట్లు సాధించారు. దీనిని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్ధినిలను ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి అభినందించారు. ప్రత్యేకంగా కెప్టెన్‌గా వ్యవహరించిన అంజలిని అభినందిం చారు. ఈజట్టులో ఎల్ పావని, ఎస్ సాగర్‌రాణి, టి జ్యోతిర్మయి, పి పూజితలు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మహంతి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రతిభ విద్యార్దులను భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిలప్ పి లావణ్య, స్పోర్ట్స్ ఇన్‌చార్జి యం సరళ తదితరులు పాల్గొని విద్యార్ధినిలను అభినందించారు.

## 'నియోజకవర్గంతో ఉన్న అనుబంధం విడదీయరానిది'

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంతో తనకి విడదీయరాని అనుభందం ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఏర్పడిందని తహసిల్దార్ జి సుజాత తెలిపారు. శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూతాను మూడు మండలాలకు తహసిల్దార్, ఇన్‌చార్జి తహసిల్దార్‌గా పనిచేశానని అన్నారు. ఈ కాలంలో ఆయా కార్యాలయాలలో సిబ్బంది, అదికారులు, విఆర్‌ఒలు, విఆర్‌ఏలు, కంప్యూటర్ సిబ్బంది, సర్వేయర్లు, విలేజి కార్యదర్శులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల



రజిని తనకు అన్నివిధాల ప్రభుత్వం నుంచి సహకారం అందించిందని అన్నారు. అంతేకాకుండా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు కూడా సహకారం అందించారని వారు సూచించిన పనులను తన పరిధిలో ఇబ్బందిలేకుండా చేశానన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఎటువంటి ఇబ్బందిలేకుండా తన సిబ్బంది సహకారంతో వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేశానని అన్నారు. విధి నిర్వహణలో తన క్రింది సిబ్బందికి ఎప్పుడైనా నోటీసులు ఇచ్చినట్లయితే అది విధిలో భాగమేకాని వ్యక్తిగతం కాదని దానిని వేరేవిధంగా తీసుకోవద్దని వారిని కోరారు. తనకు సహకారం అందించిన డిటి రవికుమార్, యంపిడిఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల విధిలో భాగంగా ఇక్కడనుంచి బదిలీ అవటం జరిగిందన్నారు. తరువాత రెవెన్యూ డివిజన్ పరిధిలో అధికారిగా తిరిగి చిలకలూరిపేటకు తన సేవలను అందించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి విఆర్‌ఓ కె జగన్మోహన్‌రావు సభను నిర్వహించారు. ఈ సభలో కార్యాలయ సిబ్బంది, అదికారులు, విఆర్‌ఓలు, తహసిల్దార్‌ను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని న్యాయవాదుల ధర్నా

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూమిహక్కు చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులంతా పట్టణంలో శుక్రవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. తొలుత నరసరావుపేట సెంటర్‌వద్ద మానవహారం చేశారు. అనంతరం




తహసిల్దార్ కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా నిర్వహించి భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్‌కు భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలోబార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగబాబు, న్యాయవాదులు రావిపాటి వెంకటేశ్వరరావు, పురుషోత్తం, బి ప్రసన్న, నల్లపుకోటి, వెంకటేశ్వర్లు, పి జాన్, భానుప్రసాద్, నాగరాజు,ఈపూరి బ్రహ్మానందం, వినోద్‌కుమార్, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, వీరయ్య, శ్రీనివాసరావు, న్యాయవాదుల గుమస్తాలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం లక్ష్యం'



నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం లక్ష్యంగా శ్రీహరిణి డీఎస్సీ అకాడమి పని చేస్తుందని డైరెక్టర్ కంచర్ల నరేంద్ర అన్నారు. స్థానిక అకాడమిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగ నియామకానికి ప్రభుత్వం ఇటీవల డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందుకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం హరిణి డీఎస్సీ అకాడమిలో 4వతేదీ నుండి కొత్త బ్యాచ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో టాప్ ర్యాంక్‌లతో పాటు నూరుశాతం టెట్ పరీక్ష ఫలితాల్లో అర్హత సాధిస్తున్నామన్నారు. డీఎస్సీ 2018లో స్టేట్ టాప్ ర్యాంక్‌లు పల్నాడు జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించామన్నారు. హరిణి నుండి ఎస్‌జిటిలో 40 శాతం ఉపాధ్యాయ ఉద్యోగులుగా తీర్చిదిద్దామన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని డైరెక్టర్ కంచర్ల నరేంద్ర కోరారు.

## 'మ్యాక్సికేర్'లో లాప్రోస్కోపి సర్జరీలు : డాక్టర్ యనమదల



నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : మ్యాక్సికేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు ల్యా ప్రోస్కోపి సర్జరీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ యనమదల శివప్రదీప్ అన్నారు. జనరల్, ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిపుణులైన శివప్రదీప్ వైద్యశాలలో శుక్రవారం మాట్లాడారు. పిత్తాశయంలో రాళ్ళు, 24 గంటల కడుపునొప్పి, హెర్నియా, గర్భసంచి ఆపరేషన్‌లు, బెరియాట్రిక్ సర్జరీలు హాస్పటల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుట్లు, కోత లేకుండా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పైల్స్‌కు లేజర్ సర్జరీ వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. బ్లీడింగ్ లేకపోవడం వలన ఎంతో ప్రయోజనమన్నారు. త్వరగా కోలుకోవడంతో పాటు నొప్పి ఉండదన్నారు. అదే విధంగా ఈ విధానంలో కుట్లు, కోత లేకుండా పైల్స్‌కు సర్జరీ చేయడం జరుగతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ యనమదల శివప్రసాద్ కోరారు.

## నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో టిడిపిలో పలువురు చేరిక

నకరికల్లు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు తెలుగుదేశంపార్టీలో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో చేరిక కార్యక్రమం జరగడం సంతోషమన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు క్రమశిక్షణ, అంకితభావంతో ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగోతు శౌరయ్య మాట్లాడుతూ నకరికల్లు మండలం నుండి 29 కుటుంబాల వారు వైకాపా నుండి తెలుగుదేశంపార్టీలోకి రావడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ఎంతో కష్టపడి నిర్మించారని తెలిపారు. నకరికల్లులో జరుగుతున్న ఈ కార్యక్రమం ఎన్నికలకు ప్రారంభం అన్నారు. పార్టీ బలోపేతానికి తమ శక్తివంచెన లేకుండా కృషి చేస్తామని నాగోతు శౌరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, జాను, కొండా, మహానంది, మహ్మద్‌షా, రవీంద్రారెడ్డి, నబి పాల్గొన్నారు.

## సంతమాగులూరులో ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : సంతమాగులూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఏషియన్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ త్రివేణి కొండారెడ్డి శుక్రవారం తెలిపారు. సంతానం లేని దంపతులకు ఈ వైద్య శిబిరం ద్వారా తగిన వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏషియన్ ఐవిఎఫ్ సెంటర్ ద్వారా ఆదివారం 4వతేదీన నిర్వహించనున్న ఉచిత శిబిరంలో ఉచిత ఓపి, ఉచిత స్కానింగ్, మగవారికి ఉచిత వీర్య పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా సంతానం పొందనివారు, తరచూ గర్భస్రావం అయ్యేవారికి మంచి అవకాశం అన్నారు. పురుషులలో వీర్యకణాల లోపం ఉన్నవారు, సరోగసి కొరకు ప్రయత్నం చేసేవారు, కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించుకొని మరలా గర్భం కొరకు ప్రయత్నించేవారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రసూతి, సంతాన సాఫల్యత వైద్య నిపుణులు డాక్టర్ త్రివేణి కొండారెడ్డి కోరారు.

## 'యువత తమ ఓటుతో రాష్ట్రాన్ని తిరిగి నిర్మించుకోవాలి'

నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : యువత తమ ఓటుతో రాష్ట్రాన్ని తిరిగి నిర్మించుకోవాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో



జరిగిన విలేకర్ల సమావేశంలో శుక్రవారం నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కూరపాటి హనుమంతరావు, దాసరి ఉదయ్, రావెళ్ళ జ్ఞాని, పొనుగోటి శ్రీనివాసరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశం దశ దిశ మార్చే అస్త్రం ఓటు అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా పాలకులను ఎన్నుకునే గొప్ప అవకాశం ప్రస్తుతం ఉందన్నారు. యువత తమ విలువైన ఓటును తెలివిగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం అత్యధికంగా ఉండటంతో యువత డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారుతున్నారని, టిడిపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు.

## సైలాని బాబా సోఫీ గురు దర్గాలో ప్రత్యేక దువా

యడ్లపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న సైలాని బాబా సోఫీ గురు దర్గాలో గురువారం రాత్రి జరిగిన ప్రత్యేక దువా కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొన్నారు. ప్రత్యేక దువా, ప్రార్ధనల



అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సుభ్యులు షేక్ మీరా మస్తానమ్మ, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ ఖాదర్, కౌసర్, హాజీ సుభాని, బాజీ, వలీ, మౌలాలి, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహా ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, బశలశివరామకృష్ణ, వడ్డేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ మృతికి మంత్రి రజనీ నివాళి

యడ్లపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉన్నవ గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దంటు జయమ్మ మృతి చెందిన విషయాన్ని తెల్సుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని శుక్రవారం ఉన్నవ గ్రామం చేరుకొని జయమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమామర్శించి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేసారు.



..జయమ్మకు నివాళులు అర్పించిన మల్లెల : దంటు జయమ్మ మృతి చెందిన విషయాన్ని తెల్సుకున్న నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఉన్నవ గ్రామానికి చేరుకొని దంటు జయమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల క్రింద ఇరవై వేల రూపాయలు అందజేసారు. కుటుంబానికి అన్నివిధాల అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. అయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, మర్రిపాలెం సొసైటి అధ్యక్షులు ఓరుగంటి పూర్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు గుత్తి సింగయ్య, యడ్లపల్లి శ్రీరామూర్తి, సర్పంచ్ దంటు సరళరామారావు, ఉప సర్పంచ్ శ్రీధర్, దంటు ఏసోబు, గల్లా ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే బీసీలకు న్యాయం: జీవి

నూజెండ్ల, ఫిబ్రవరి2, ప్రభాత వార్త: తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల గ్రామంలో తెదేపా జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా పార్టీ జాతీయ



క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గుంటుపల్లి నాగేశ్వరావు, రాష్ట్ర యాదవ సాధికార సమితి అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, జనపార్టీ జిల్లా నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీనురాయల్, నూజెండ్ల బీసీ సెల్ అధ్యక్షులు శివయ్య, మండల పార్టీ అధ్యక్షులు మురళీకృష్ణయాదవ్, డిఎల్‌డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనేయులు, ముం ద్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డి, వంకాయలపాటి పేరయ్య, లాయర్ సైదారావు, సిద్యద్య, మీసాల శ్రీనివాసరావు, రొడ్డా వీరాంజనేయరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్టీయు వార్షిక కౌన్సిల్ సమావేశం

వినుకొండ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: స్థానిక ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం మండల ఎస్టీయు వార్షిక నూతన కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రాంతీయ కార్యదర్శి వేముల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్టీయు అధ్యక్షులు ఎల్వి



రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యు. చంద్రజిత్‌యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌ఎం సుభాని, మండల ఎంఈవో జఫ్రుల్లా, శావల్యాపురం ఎంఈవో సాంబశివరావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐదు మండలాల పరిధిలో ప్రయోషన్లు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు ఎస్.కె కరిముల్లా, ఎస్ రాజేశ్వరరావు, కె. వెంకటేశ్వర్లు, కె. రామలింగయ్య, మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

నూజెండ్ల,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: చిరుధాన్యాల సాగుతో మేలైన దిగుబడులు సాధించవచ్చని వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బోయపాటి రవిబాబు అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల



ఆర్బికే నందు చిరు ధాన్యాల ప్రాముఖ్యత, సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏవో సుగుణాబేగం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ 2023ను చిరుధాన్యల ఏడాదిగా ప్రకటించారని వీటి సాగు వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రంలో ఎలీషా, జి. మౌనిక, హిమబిందు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో 'కన్నా' పర్యటన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలువకట్ట వద్ద ఉన్న విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో ముందుగా కన్నా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టోను తెలియజేస్తూ ఇంటింటికి వెళ్ళి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మహాశక్తి పథకంతో మహిళా సాధికారత చేకూరుతుందన్నారు. తల్లికి వందనం పథకంలో ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం



ఉంటుందన్నారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశం కల్పిసా మన్నారు. ఇంటింటికి ఉచితంగా రక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, రామకృష్ణ, సతీష్, అంజి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాపాదయాత్రకు మంచి స్పందన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పట్టణంలోని వడ్డవల్లి నుండి జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సైనికులు భారీగా పాల్గొన్నారని తెలిపారు. రెండవ రోజు పాదయాత్ర ధూళిపాళ్ళ గ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు.



పట్టణ ప్రజలు తమతో మమేకమై ముందుకు కదిలారని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందని నాయకులు బొర్రా వెంకట అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మిశెట్టి సాంబశివరావు, రంగిశెట్టి సుమన్, బత్తుల కేశవ్, నాదెండ్ల నాగేశ్వరరావు, తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, శిరిగిరి పవన్‌కుమార్, తోట నరసయ్య, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ఇవ్వకుంటే మెగా ఓటమి తప్పదు : ఏఐవైఎఫ్

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి 5 సంవత్సరాలుగా నిరుద్యోగులను ఊరించి ముఖ్యమంత్రి మెగా మోసం చేశారని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ఎం సుభాని అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ



అప్రెంటీస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అన్నారు. నాణ్యమైన విద్య, ఉన్నతివిద్య ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదని అన్నారు. నాడూ-నేడు పేరుతో కోట్ల రూపాయిలు ఖర్చుచేస్తున్నారు కానీ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చుఅంతా వృధాయేకదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు 25వేలు ఉపాధ్యాపోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీద్వారా భర్తీ చేస్తామని ఊరించి, ఎన్నికల ముందు చావుకబురు చల్లగా చెప్పినట్లు కేవలం 6,100 పోస్టులు డీఎస్సీ ద్వారా పూర్తిచేస్తానని చెప్పటం మెగా మోసమని అన్నారు. రానున్న ఎన్నికలలో మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూల్చుతారని అయన అన్నారు. ఏఐవైఎఫ్ నియెజకర్గ నాయకులు మల్లిఖార్జున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కెజి బేసిన్‌లోని గ్యాస్, చమురులో ఆంధ్రుల వాటాపై 6న సదస్సు

చిలకలూరిపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: కాకినాడుకు 30 కిలోమీటర్ల దూరాన సముద్రగర్భం నుంచి జనవరి7నుండి ముడిచమురు ఉత్పత్తి ప్రారంభం అయిందని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు తెలిపారు. కృష్ణ,గోదావరి బేసిన్‌లో గ్యాస్‌తో పాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షలకోట్లకు మించి ఉంటుందని అన్నారు.ఆంధ్రా తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక స్వరూపాన్నే మార్చబోతున్నాయని అన్నారు. చమురు ఉత్పత్తి చాలా కీలకమైనదని, ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా స్థానికంగా లభ్యమయ్యే సహజవనురులను ఉపయోగించుకునే హక్కు ఆ ప్రాంతానికి ఉంటుంది అనేది సహజ న్యాయసూత్రం 12వ ఆర్థిక సంఘం చెప్పినదానిని బట్టి సహజ వనరులు ఏ రాష్ట్రంలో ఉంటే అక్కడ ఉత్పత్తిలో 50శాతం కేటాయించాలి. మన రాష్ట్ర అవసరాలు తీర్చకుండానే 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుజరాత్, మహరాష్ట్రకు మన తీరంనుంచి గ్యాస్ తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అండతో సహజవనురలన్నీ రిలయన్స్‌పాలు అవుతూన్నాయి. మన వాటా మనకిస్తే వంటగ్యాస్ 100 రూపాయిలకే సరఫరా చేయవచ్చు. కెజి బేసిన్‌లోని చమురు, గ్యాస్‌లపై మన వాటాను తేల్చుకోవాల్సిన సమయం అసన్నమైంది. దీనిపై చర్చించుకోవడానికి ఈనెల 6వతేది మంగళవారం సాయంత్రం 5గంటలకు స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని చమురుసాధన కమిటి భాద్యులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు తెలిపారు. కావున ఈ సమావేశంలో మేధావులు, అన్ని రాజకీయపార్టీల నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

## రాఘవులు మృతి తీరని లోటు: ధూళిపాళ్ల నరేంద్ర

పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త: పట్టణంలోని 24వ వార్డుకు చెందిన గున్నెమెడ రాఘవులు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రాఘవులు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప దుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరేంద్రకుమార్ హుటా హుటిన వార్డులోకి వెళ్ళి రాఘవులు మృతికి గల కారణాలను తెలుసు కొన్నారు. మృతదేహంపై పూలమా లలు ఉంచి ఘనంగా నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన తండ్రి స్వర్గీయ దూళిపాళ్ళ వీరయ్యచౌదరితో ఉన్న సంబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకొన్నారు. నరేంద్ర వెంట నాయకులు చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహమ్మద్‌ఖాన్, అలపర్తి చంద్రమోహన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్ తదితరులున్నారు.



## పదవులకే వన్నె తెచ్చిన శ్రీకాంత్

పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త: కొంత మందికి పదవులు వన్నె తెస్తే...కొంత మంది పదవులకే వన్నె తెస్తారని, ఇందులో రెండో విధానాన్ని అక్షరాల చేసి చూపించిన ఏకైక తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ అని చేబ్రోలు మండల తహశీల్దార్ కోటంరాజు వెంకట గోపాలకృష్ణ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీకాంత్ బదిలీపై వెళుతున్న నేపథ్యంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంత మంది ఎన్ని సమస్యలతో వచ్చినా, వారందరి సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించే సుగుణాన్ని శ్రీకాంత్ కలిగి ఉన్నారన్నారు. సమస్య పరిష్కారం కోసం ఎంతో కసిగా, కోపంగా తహశీల్దార్ శ్రీకాంత్ వద్దకు వస్తే ఆయన్ను చూడగానే కోపం, కసి అంతా మాయమయ్యేదన్నారు. విసుగు లేకుండా...కసురుకోకుండా ప్రశాంతమైన వదనంతో కార్యాల యానికి వచ్చే ప్రజల సమస్యలను విని పరిష్కరించేవారన్నారు. అనంతరం పెద్ద ఎత్తున పూలమాలలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు చేయూతనివ్వడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మండల సూపరింటెండెంట్ వి.ప్రణతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, సిఎస్‌డిటి కంటే భువనేశ్వరి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ,మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, ఎఎస్‌ఓ నల్లాని ప్రసాద్, మునిసిపల్ ఎఎస్‌ఓ కామేశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



## సందడి...సందడిగా...విజ్ఞానోత్సవ్

పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త: ఒకటి కాదు...రెండు కాదు...ఏకంగా 75ఈవెంట్లు కనుచూపు మేర ఎటు చూసినా విద్యార్థులు క్రీడా సంబరాల్లో మునిగిపోయారు. బాస్కెట్‌బాల్..ఖోఖో..పుట్‌బాల్, టేబుల్ టెన్నీస్, చెస్. టెన్నికాయిట్, అథ్లెటిక్స్...ఇలా ఒకటేమిటి అనేక విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. ఒకరితో ఒకరు నువ్వా నేనా అన్నట్లు పోటీపడి



విజయాలు సాధిస్తున్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్-2కే24 పోటీలు విద్యార్థులను ఆసాంతం అబ్బురపరుస్తున్నాయి. జీవితంలో కష్టపడి పనిచేయడంతో పాటు బాగా కృషి చేసినవారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. మీ కలలల సాకారానికి అంకితభావంతో కృషి



చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయన్నారు. డబ్బుతో సాధించలేనివి ఎన్నో ప్రేమ, మన్నింపు, ధైర్యంతో సాధించవచ్చని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్, ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం, ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రా సాయి మాధవ్‌లు రానున్నారని తెలిపారు.

**పోటీ పోటీగా క్రీడలు:**

జాతీయస్థాయిలో విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు పరుగు పందెం నిర్వహించారు. వీటితోపాటు వాలీబాల్, బ్యాడ్మింటన్,ఖోఖో..కబడ్డీ, పుట్‌బాల్, టేబుల్ టెన్నీస్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీలన్నీ సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు:**

తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన కళలు, సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతూ మూడు రోజులపాటు జరగనున్న పోటీల్లో రెండోరోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వీటితోపాటు కల్చరల్, లిటెరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్ స్కెచ్చింగ్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌కు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం



పెదకూరపాడు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్‌కు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. వివరాలను ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో రూ.60 లక్షలతో పాఠశాలలో అభివృద్ధి చేశామన్నారు. రూ.96 లక్షలతో అదనపు తరగతి గదులు నిర్మించామన్నారు. పాఠశాలలో ఐఎఫ్‌పి టివిలు, ఫ్యాన్లు, డిజిటల్ క్లాసులు, మంచినీటి మోటార్లు ఉన్నాయన్నారు. సింగిల్ ఫేస్ లోఓల్టేజ్ కారణంగా ఉన్న ఇబ్బందులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఆయన చొరవతో త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటైందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు యన్నం కృష్ణారెడ్డి, కేసరి అక్కిరెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులకు శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## 'విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగిఉండాలి'

పెదకూరపాడు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగిఉండాలని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మండలంలోని వివేకానంద విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారావు మాట్లాడుతూ క్రమశిక్షణ ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. స్వామి వివేకానంద సూచనలతో మెలగాలన్నారు. ఎంఈవో ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ బాగా చదువుకుంటే జ్ఞానంతో విద్యావంతులై ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధిపతి దుర్గాప్రసాదరాజు, లక్ష్మణరావు, ఎంపిటిసి అల్లం భవాని, సర్పంచ్ డి.నరసయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'కక్ష సాధింపులో భాగంగానే ఏలూరి సాంబశివరావు పై కేసు '

బాపట్ల,ఫిబ్రవరి2, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ ఓడిపోతుందనే ఉద్దేశ్యంతో నేడు ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు పెట్టారని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపులో భాగంగానే ఏలూరి సాంబశివరావు పై అక్రమ కేసు పెట్టారన్నారు.వైసిపి పార్టీకి ఎవరైతే వ్యతిరేకంగా ఉంటారో వారిపై కక్ష సాధింపులు చేస్తున్నారన్నారు.ఏలూరి సాంబశివరావు కు సంబంధం లేని కంపెనీలో అధారాలు లేకుండా ఏలూరి పై కేసులు పెట్టడం జరిగిందన్నారు. దొంగ ఓట్లను బయట పెట్టిన వ్యక్తి పై కావాలని కక్ష పెట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారన్నారు. వైసిపి పాలనలో ప్రతి ఒక్కరిపై అక్రమంగా కేసులు పెట్టడం కూల్చడం వంటివి చేస్తూ పైశాచిక అనందం పొందుతున్నారన్నారు. అది ఎక్కువ కాలం ఉండదన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ నాయకులకు ఇంతకు రెట్టింపు మేము ఏంటో చూసిస్తామన్నారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసన సభ్యులు ఏలూరిసాంబశివరావు మీద అక్రమ కేసు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. ఒక మంచి గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలోన్ల వైసిపి పార్టీ కి తగిన గుణపాఠం తప్పకుండా చేపుతారని ఆయన తెలిపారు.



## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే ప్రభుత్వ ముఖ్య ఉద్ధేశ్యం

బాపట్ల,ఫిబ్రవరి2, ప్రభాతవార్త: మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే ప్రభుత్వ ముఖ్య ఉద్ధేశ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి కమిటి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయో ఫ్లాక్ టెక్నాలజీ ద్వారా అక్వా సాగుకు మౌళిక సదుపాయాలుకల్పిస్తున్నామన్నారు. అధునాతన సాంకేతిక విధానంతో అక్వా సాగు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒక్కొక్క యూనిట్ రూ.50 లక్షలతో



స్థాపించేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు ముందుకు వచ్చారన్నారు. 15 యూనిట్లను ప్రారంబించడానికి అమోదిస్తూ ఉత్తర్వులు జారి చేశామన్నారు.మరో రెండు యూనిట్లు రూ.50లక్షలకు పైగా విలువచేసేవన్నారు.దీనిద్వారా మత్స్యసంపద విస్తృతంగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పదకం ద్వారా మత్స్య కారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. తక్కువ ఖర్చు పెట్టుబడులతో అదాయం మరింతగాపెరుగుతుందన్నారు. అ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి.సురేష్,ప్రకాశం జెడ్సి సిఈవో బి.జాలిరెడ్డి,డిఆర్‌డిఏ పిడి సిహెచ్ కృష్ణ,ఎల్‌డిఎం శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

బాపట్ల,ఫిబ్రవరి2, ప్రభాతవార్త: విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని వివేకానంద కాలనీలో చోటు చేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు పట్టణంలోని హైయ్యర్ నగర్‌కు చెందిన ప్రదీప్(21) పెయింటింగ్ పని చేస్తూ ఉంటాడు,ఈ మేరకు వివేకానంద కాలనీలో గృహానికి పని నిమిత్తం శుక్రవారం వెళ్ళి పనిచేస్తుండగా అ గృహానికి చెందిన సర్వీస్ వైరు పట్టుకోవడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యి మృతి చెందాడని స్థానికులు తెలియజేసారు.

## చందోలు ఎస్ఐగా అనీల్‌కుమార్ బాధ్యతల స్వీకారం

పిట్టలవానిపాలెం,ఫిబ్రవరి2: చందోలు ఎస్ఐగా టి అనీల్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చెపట్టారు. ఇటీవల జరిగిన బదీలీలలో బాగంగా చందోలులో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ వేమూరు స్టేషన్‌కు బదీలీ అయ్యారు.ఈ మేరకు చుండూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విదులు నిర్వహిస్తున్న అనీల్‌కుమార్‌ను చందోలు ఎస్ఐగా ఉన్నతాధికారులు నియమించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అనీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.బాదితులు నేరుగా తనను కలిసి సమస్యలను తెలియజేయ వచ్చునన్నారు. తగిన న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.సిబ్బంది సహాయ సహాకారాలతో మండలంలో ఎటువంటి ఘర్షణలు,గోడవలు,అసాంఘీక కార్యక్రమాలు జరుగకుండా శాంతి భద్రతలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.





## వ్యక్తి అనుమానాస్పద మృతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పట్టణంలో ఒకరు అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రంగాకాలనీకి చెందిన చెన్నంశెట్టి రామకృష్ణ అలియాస్ శ్రీను (45) హత్యకు గురైనట్లు అనుమానిస్తున్నారు. స్థానిక శరభయ్య హైస్కూల్ ఆవరణలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్ ్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు

## 'కృష్ణవేణి'లో క్యాంపస్ డ్రైవ్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు వివరాలు తెలిపారు. నాల్గవ సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్‌కు చెందిన 35 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలకు వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారికి వార్షిక వేతనం రూ.2.2 లక్షలు అందుతుందని డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, ప్లేస్‌మెంట్ అధికారి జె.రవిశంకర్ పాల్గొన్నారు.




## దేవాంగలకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి

మంగళగిరి, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో దేవాంగలకు మూడు అసెంబ్లీ సీట్లు,ఒక పార్లమెంట సీటును అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దేవాంగ కర్ణ నాగరాజు,పుచ్చల రామకృష్ణలు సంయుక్తంగా డిమాండ్ చేశారు.స్థానిక ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశానికి ఆ సంఘం గుంటూరు జిల్లా నాయకులు బల్ల వెంకటరమణ అధ్యక్షత వహించారు.అనంతరం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మా దేవాంగ ఓట్లు ఉన్నాయని మా ఓట్లతో గెలుపు,ఓటముల్లో ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయన్నారు.రాజమండ్రి రూరల్,పుట్టపర్తి అసెంబ్లీ,హిందూపురం ఎంపీ సీట్లను కేటాయించాలని ఆ సంఘం డిమాండ్ చేసిందన్నారు.సమావేశంలో నాయకులు బీరకప్రసాద్,వేమన దుర్గారావు,కాలేపు సత్యనారాయణ,కూర్మా రాహుల్,యేరాసు అరుణబాబు,అల్లక నమశ్శివాయ,ఆనెం ఆనంద్,యర్ర నాగమల్లేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.



## చిరువ్యాపారి షేక్ ఫాతిమాకు...బడ్డీ కొట్టు

తాడేపల్లి, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ ఆర్థిక సహకారంతో పెదవడ్లపూడి గ్రామంలో చిరువ్యాపారి షేక్ ఫాతిమా అనే మహిళకు బడ్డీ కొట్టును అందజేయడం జరిగింది.తమ జీవనోపాధికి తోడ్పాటు అందించిన నారా లోకేష్ జవ్వాది కిరణ్‌చంద్,తెలుగు దేశం పార్టీ నాయకులకు ఫాతిమా కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,మాజీ సర్పంచ్‌లు అన్నే చంద్రశేఖర్,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, బోయపాటి రమేష్,మినీగల వెంకటేష్,ఎండి కరీముల్లా,జాలాది సందీప్,కొండూరు నరేంద్ర,కట్టా దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరి 11వ వార్డులో గుడ్‌మార్నింగ్ కార్యక్రమం

మంగళగిరి, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జీ గంజి చిరంజీవి చేపట్టిన బృహత్తర కార్యక్రమం గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి టౌన్ 11వ వార్డులో చిరంజీవి పర్యటించారు.వార్డులో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతోమేలు చేసిన మనందరి ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ప్రకటించాలని కోరారు.ఎక ్కడినుంచో వచ్చి మన ప్రాంతంలో మనపై పెత్తనం చేయాలను కుంటున్న నాయకులను తిపి ్రకొట్టాలన్నారు. పట్టణ అధ్యక్షులు మునగాల మలే ్లశ్వరరావు,గుండా మధు,మల్లవరపు సుధారాణి,గౌస్ మోహిద్దీన్,చింతక్రింది సాయికుమార్,గంజి ఆనంద్,ఊట్ల కళ్యాణ్,విజయ్, పాల్గొన్నారు.



## నేడు పెదవడ్లపూడి సత్యషిర్డీ సాయిబాబా మందిర వార్షికోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్ద వడ్లపూడి గ్రామంలో నేడు జరుగు భగవాన్ షిర్డి సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 5గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు.అన్నదానం ఏర్పాట్లకు సంబంధించిన,తెచ్చిన కూరగాయలను, వచ్చిన సరుకుల నాణ్యత పరిమాణాలను పరిశీలిస్తున్న పాతూరి నాగభూషణం,లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్నారని 70వేలకు పైగా భక్తులు ఉదయం 8నుంచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పాతూరి తెలిపారు.పూజా కార్యక్రమాలకు బిజేపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి,ఎంపీలు,ఎమ్మెల్యేలలు,ఐపిఎస్,యుఎస్‌ఏ నుంచి ప్రముఖులు వస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా సినీ సంగీత గాయని గాయకులచే సంగీత విభావరి జబర్ధస్ ్త షో కళాకారులు హాస్యవల్లరి,మిమిక్రీ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలియజేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,భక్తులందరూ హాజరై బాబా వారి ఆశీర్వాదాలు తీసుకోవాలని పాతూరి నాగభూషణం కోరారు.



## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి: ఎంఇఒ

కొల్లిపర,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎంఈఓ సాల్మన్‌రాజు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దావులూరు,పిడపర్రు ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ నిర్వహించారు.పాఠశాలల్లో రికార్డులు,మధ్యాహ్న భోజన పదకాన్ని పరిశీలించి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిపై వారి తల్లిదండ్రులతో చర్చించాలని,మధ్యాహ్న భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని చెప్పారు.పాఠశాలల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.



## అంతర్జాతీయ హ్యూమన్‌రైట్ అవార్డు అందుకున్న రత్నాకర్

తెనాలి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన జర్నలిస్ట్,దర్శకుడు కనపర్తి రత్నాకర్ అంతర్జాతీయ హ్యూమన్‌రైట్ అవార్డ్ శుక్రవారం అందుకున్నారు.ఒడిస్సాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ కుముడిని ఈ అవార్డును రత్నాకర్‌కు జర్నలిస్టుగా,ఫిల్మ్‌మేకర్‌గా చూపిన ప్రతిభకు గాను అందించారు.ఈ సందర్భంగా రత్నాకర్‌ను పాత్రికేయులు మేకల సుబ్బారావు,పుట్ల పున్నయ్య,శ్రీకాంత్,దాసరి వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శేఖర్,గుమ్మడి ప్రకాష్‌రావు,ఎస్.ఎస్ జహీర్ తదితరులు అభినందించారు.



## అమృతలూరు ఎస్ఐగా నవీన్‌కుమార్

అమృతలూరు, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త: అమృతలూరు ఎస్ఐగా నవీన్‌కుమార్ శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. రేపల్లె ఎస్ఐగా పనిచేస్తున్న నవీన్‌కుమార్‌ను ఎన్నికల సందర్భంగా అమృతలూరు మండలం బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఎస్ఐగా పనిచేసిన ఎస్ఐ సురేష్ సంతమాగులూరు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నవీన్‌కుమార్ వచ్చారు. నూతన ఎస్ఐ నవీన్‌కుమార్‌కు పోలీస్ కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.




## జగనన్న ఇళ్ల స్థలాల ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియ


కొల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త: నవరత్నాలు, పేదలందరికి ఇల్లు, ఇంటి స్థలం బదలాయింపు దస్తావేజు కొల్లూరు సచివాలయం-1లో ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ శుక్రవారం సాయంత్రానికి 12 పూర్తైయినట్లు కొల్లూరు పంచాయతీ కార్యదర్శి బి.మల్లికార్జునరావు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో సుమారు 30ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగింది. కార్యక్రమంలో విఆర్‌ఓ రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఆయా గ్రామాల విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ లు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని శుక్రవారం సి.ఐ. పి.రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. 2009 బ్యాచ్‌కు చెందిన రమేష్ సి.ఐ.గా పదోన్నతి పొంది చిలకలూరిపేట టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. అదే విధంగా సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ సి.ఐ.గా ఎం.రాంబాబు బదిలీపై వచ్చి ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. సి.ఐ.రాంబాబు పొన్నూరు రూరల్ సర్కిల్ నుండి సత్తెనపల్లికి బదిలీ అయ్యారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదే విధంగా సి.ఐ. బి.సుబ్బానాయుడు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కొరకు కృషి చేయాలని, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా వారికి సూచించారు.

## మహిళల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యం: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః మహిళల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని మహిళా సంఘాలకు ఎమ్మెల్యే పీఆర్కే నుంచి ఆసరా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలేనయ పీఆర్కే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు



ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 945 స్వయం సహాయక సంఘాలకు రూ. 7,99,00,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, జడ్పీటీసీ మల్లుస్వామి, ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, సైదులు, ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, పీడీ బాలునాయక్, ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ నుంచి పడి మహిళ మృతి

మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః బైకుపై నుంచి పడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని పశువేములలో శుక్రవారం జరిగింది. మండలంలోని చింతలతండా గ్రామానికి చెందిన రమావత్ బుజ్జిబాయి (42) తన కుమారుడితో ద్విచక్రవాహనంపై మాచర్లకు వచ్చి తిరిగి



స్వగ్రామానికి వెళ్తున్నారు. మార్గ మధ్యంలోని పశువేముల వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి బైకు అదుపుతప్పి కిందపడిపోయింది. తలకు తీవ్ర గాయం కావడంతో బుజ్జిబాయిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా బుజ్జిబాయి మృతిచెందారు. విజయపురిసౌత్ ఎస్ఐ వెంకటకొండారెడ్డి కేసు నమోదు చేశారు.

## కానుకమాత తిరునాళ్ల మహోత్సవంలో 'పిన్నెల్లి' సోదరులు

మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః మండల కేంద్రమైన రెంటచింతలలో శుక్రవారం కానుకమాత తిరునాళ్ల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి



రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు ఈ మహోత్సవాన్ని హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వీరి వెంట వైసీపీ నేతలు ఉన్నారు.

## ఎమ్మెల్సీని ఆలయ శంకుస్థాపనకు ఆహ్వానించిన శ్రీ శ్రీ సుగుణానంద స్వామీజీ

వీర్లపాడు, ఫిబ్రవరి2ప్రభాత వార్త : నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని శ్రీ అగస్త్య పీఠానికి చెందిన శ్రీ శ్రీ సుగుణానంద స్వామీజీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి చిత్రపటాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలోని శ్రీ అగస్త్య పీఠంలో ఈ నెల 29న నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ లలితా దేవి పంచాయిత ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్వామీజీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు తప్పకుండా వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, శివకోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీరులపాడు ఎంపీడీఓ గా కె శివపార్వతి

వీరులపాడు ఫిబ్రవరి2ప్రభాత వార్త : వీరులపాడు మండల ఎంపీడీఓ గా కె శివపార్వతి గురువారం మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు విధులు చేపట్టారు. కేంద్ర ఎన్నికల సంఘ ఆదేశాలనుసారం రాష్ట్రంలో సాధారణ ఎలక్షన్లు జరగబోతున్నందున ఈ బదిలీలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా బదిలీపై శివ పార్వతి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం విధులలో జాయిన్ అయ్యారు.

## ఆరోగ్య సురక్ష 2వ విడత క్యాంపు

వత్సవాయి, ఫిబ్రవరి 2ప్రభాత వార్త : వివిధ అనారోగ్య లక్షణాలు పరీక్షించి నివారణ, నియంత్రణ సూచనలు అందించారు. గ్రామ ప్రజలు వైద్యులు తో నిర్ధారించుకుని వారి అవసరాల నిమిత్తం వెంటనే వెళ్ళి పోతున్నారు అని గ్రామ సచివాలయం కన్వీనర్ అంబోజి వెంకటకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి పీహెచ్‌సీ వైద్యులు హర్షిదా బేగం సుష్మ ప్రియదర్శిని, వైద్యులు పోచవరం గ్రామ సర్పంచ్ లేళ్ల హరికృష్ణరెడ్డి, గ్రామ వైసిపి నాయకులు కనక చంద్రరావు, అంబోజి జీవరత్నం ఏయన్‌యం, అశలు, సచివాలయం వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

నందిగామ ఫిబ్రవరి 2, ప్రభాత వార్త : రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని నందిగామ



శాసనసభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ మండల పరిధిలోని రామన్నపేట గ్రామంలో 40 లక్షల ఎన్ఆర్ఈఎం నిధులతో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు శంకుస్థాపన, 10 లక్షల అంచనాలతోసీసీ రోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన, జడ్పిటీసీ 5 లక్షల నిధులతో సిసి డ్రైనేజ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో పూరినత నిరాధారణకు గురైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన తర్వాతపల్లెలు నేడు సకల వసతులతో పట్టణాలకు దీటుగా గ్రామాలలో మౌలిక వసతులు సంతరించుకున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దుర్గి ఎంపిడిఒగా చిన్నారావు



దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : దుర్గి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా చిటికల చిన్నారావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన మిషన్ ఫర్ కృష్ణాగోదావరి డిప్యూటి కమీషనర్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన సమతావాణి బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈ బదిలీలలు జరిగాయి.

## 'వరికపూడిసెల ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.1600 కోట్లు కేటాయించాలి'

దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్ సమావేశంలో రూ.1600 కోట్లు నిధులు కేటాయించాలని వరికపూడిసెల సాధన సమితి సభ్యులు గాదె రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం దుర్గిలో సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాల 1.20లక్షల ఎకరాల




సాగుభూమి, త్రాగునీటికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న వరికపూడిసెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. 2023 నవంబర్ 15న వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, 74 రోజులు కావస్తున్నా నిధులు కేటాయించలేదని వెంటనే నిధులు కేటాయించి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కొత్తపల్లి హనుమంతరెడ్డి, ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, పల్నాడు శ్రీను, బత్తుల వీరయ య్య, ఇస్లావత్ హనుమంతునాయక్, తంగిరాల అనంతరామిరెడ్డి, బండారు సుబ్బారావు, కోనుగుంట్ల బ్రహ్మారెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు, కొప్పుల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాదరణ చూసి ఓర్వలేక తెదేపా కార్యకర్తలపై దాడులు'

విజయపురిసౌత్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కొత్తపల్లి గ్రామంలో జరిగిన జనసేన తెలుగుదేశం పార్టీల ఆత్మీయ సమావేశం సందర్భంగా తెదేపా మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఆ గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి తట్టుకోలేక వైకాపా గూండాలు రాత్రి సమయాల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన పాదం రాంబాబు ద్విచక్రవాహనాన్ని తగులబెట్టడం పిరికిబంద చర్య అని తెదేపా మండల కన్వీనరు నేరేటి వీరాస్వామి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగేదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. తెదేపా జెండా పట్టిన, తెదేపా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై దాడులు చేయడం రాక్షసచర్య అన్నారు. బ్రహ్మారెడ్డి ప్రజాదరణ చూసి ఓర్వలేక తెదేపా కార్యకర్తలను రకరకాలుగా ఇబ్బంది పెట్టి అరాచకాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యలు ఎన్ని చేసినా తెదేపా నాయకులు కానీ, కార్యకర్తలు కానీ భయపడి వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. బ్రహ్మారెడ్డి ఏ గ్రామానికి వెళితే ఆ గ్రామంలో వైకాపా శ్రేణులు అక్కడ అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆక్రోశం వెళ్లబుచ్చారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు: ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కొత్తపల్లిలో జరిగగిన సంఘటనపై స్పందించిన ఎంపీపీ తనయుడు మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన జనసేనకు సంబంధించిన కార్యకర్త వాహనం దగ్ధం చేశారంటూ ఆరోపణలు చేసిన తెదేపా జనసేన పార్టీకి చెందిన నాయకులు ఆరోపణలపై స్పందించిన బూడిద శ్రీను కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు కొత్తపల్లి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు. వాహనాన్ని దగ్ధం చేయడం చాలా బాధాకరమని, దీనివెనక ఎవరు ఉన్నా ఏ స్థాయి నాయకులు ఉన్నా బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎస్పీని కలిసి ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని



కోరతామన్నారు. ప్రతి ఒక్కరికీ వైకాపా అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించామన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో 2014-2019 వరకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. వైకాపా పాలనలో గ్రామానికి మేము చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసన్నారు. మీకు ధైర్యం ఉంటే కొత్తపల్లి అభివృద్ధి విషయంలో తేల్చుకుందాం రండి అని తెదేపా నాయకులకు సవాల్ విసిరారు. ఇప్పటి వరకు వైకాపా శ్రేణులు ఎంతో ఓర్పు సహనంగా ఉన్నాయన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసే అభివృద్ధి పనులు చూడలేక ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కొండలు, హనిమిరెడ్డి, ముక్క గురవయ్య, బలిరెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ మున్నా రామకృష్ణ, జింకల వెంకటేశ్వర్లు, పందారబోయిన కొండలు తదితరులు పాల్గొన్నారు.

## జనాకర్షక చర్యల్లేని తాత్కాలిక బడ్జెట్

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : భావోద్వేగాలతో ప్రజలనూ ఆకర్షించ గలుగుతున్నప్పుడు మినహాయింపులు,రాయితీలతో తమకు అవసరంలేదన్నట్లుగా ఒకధీమాతో తీసుకొచ్చిన బడ్జెట్‌గా ఈ కొత్త తాత్కాలిక బడ్జెట్ ఉందని అవగాహన సంస్థ నిర్వహించిన కేంద్ర బడ్జెట్



విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.బడ్జెట్ విశ్లేషణను విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ఆర్.వి.ప్రసాదరావు ప్రారంభిస్తూ ఎన్నికల ఏడాదిలోనూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల వైపే చూసిందని,ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పేదలకు పెనుభారంగా మారిన ఆర్థిక సంస్కరణల చుట్టూ తిరిగిందన్నారు.కార్యక్రమంలో పి.భావనా నారాయణ, వెంకటరత్నం,కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## రజక సంఘాన్ని రజకులే కాపాడుకోవాలి

గుంటూరు విద్య, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : గుంటూరు టౌన్ రజక సేవా సంఘంలోని గంగానమ్మ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘంపై బహిరంగ ఆరోపణలుచేస్తున్న వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు.కొన్ని అగ్రవర్ణ పార్టీలు గ్రూపులుగా చీల్చి రజకుల్లో రజకులకే తగాదాలు పెడుతూ రజక సంఘాన్ని బలహీనం చేయాలని చూస్తున్నారు.ఎవరైతే సోషల్ మీడియాలో సంఘంపై దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తిని 2015లో గంగానమ్మ దేవస్థానం పునర్నిర్మాణం విషయంలో అడ్డుకున్నందున,వ్యతిరేక కార్యకలాపాలకు పాల ్పడుతున్నందున అతన్ని సంఘ బహిష ్కరణ విధిస్తూ అతని సభ్యత్వం రద్దుచేయడమైందని వెల్లడించారు.సంఘ పెద్దలు ఈమని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మాపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తికి సంఘంలో ఎటువంటి బాధ్యతలు లేవు,అతను సంఘ నిర్మాణంలో ఎటువంటి పాత్ర లేదని తెలిపారు.గుంటూరు నరసింహారావు,వీరవల్లి శ్రీనివాసరావు,గంధం గోపి,పూసపాటి దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి ఎంపీపీగా సావిత్రి అల్లయ్య

కారంపూడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కారంపూడి మండల పరిషత్ అధ్యక్షురాలిగా బొమ్మిన సావిత్రి అల్లయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన బొమ్మిన సావిత్రి అల్లయ్య మొదటి నుంచి వైకాపాలో పనిచేస్తూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డిలకు అల్లయ్య నమ్మిన బంటులా పనిచేశారు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గ వైకాపా అధిష్టానం కాపులకు ఎంపీపీ పదవి ఇవ్వాలని గత ఎన్నికల సమయంలో పిన్నెల్లి సోదరులు



భావించారు. మొదటి నుంచి వైకాపాకు విధేయులుగా ఉన్న బొమ్మిన సావిత్రి అల్లయ్యకు ఈ పదవిని కట్టబెట్టడం జరిగింది. గతంలో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కారంపూడి మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలలో వైకాపా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదటిసారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మేకల శారదాశ్రీనివాసరెడ్డికి అధిష్టానం అవకాశం ఇవ్వగా ఆమెకు కేటాయించిన రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో రెండోసారి కాపు సామాజిక వర్గానికి పార్టీ అధిష్టానం కేటాయించడంతో నాటి ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు పనిచేసిన ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి సెలవు పెట్టడంతో బొమ్మిన సావిత్రి ఆల్లయ్య ఇన్‌ఛార్జి ఎంపీపీగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై ఎంపీటీసీలు, వైకాపా నాయకుల సమక్షంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సావిత్రిఅల్లయ్యను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం సావిత్రి అల్లయ్య ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తన మీద నమ్మకంతో ఎంపీపీ పదవిని కేటాయించిన పార్టీకి, పిన్నెల్లి సోదరులకు జీవితాంతం రుణపడి ఉంటామని పేద ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం, కొమ్మిరెడ్డి ఎర్ర గురవారెడ్డి, కారంపూడి ఎంపీటీసీ మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు, ఎంపీటీసీలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న తహాశీల్దారు ఘన సన్మానం

కారంపూడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తహాశీల్దారుల బదిలీల నేపథ్యంలో కారంపూడి తహాశీల్దారు శ్రీనివాస్‌యాదవ్‌ను తిరుపతి జిల్లాకు బదిలీపై వెళ్లారు. శుక్రవారం స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైకాప మండల పార్టీ కన్వీనరు కొంగర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రెండు



సంవత్సరాల కాలంలో తహశీల్దారుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారన్నారు. ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బదిలీపై వెళ్లడం ప్రభుత్వ నిర్ణయమని ఆయన తెలిపారు. గతంలో శ్రీనివాస్‌యాదవ్ ఎక్కడ పనిచేసినా ప్రజా సమస్యల కోసమే ప్రత్యేక దృష్టి పెట్టారని కొనియాడారు. సమస్య తనదృష్టికి వస్తే పరిష్కరించే నైజం తహాశీల్దారు శ్రీనివాస్‌యాదవ్‌కు ఉందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో ఎలాంటి సమస్య లేకుండా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇబ్బంది లేకుండా చేసిన వ్యక్తి తహాశీల్దారేనన్నారు. కార్యాలయ సిబ్బంది తహాశీల్దారు శ్రీనివాస్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య, వైకాపా నాయకులు కొమ్మారెడ్డి ఎర్రగురవారెడ్డి, డిప్యూటీ తహాశీల్దారు కీర్తి సుధాస్రవంతి, వీఆర్వోలు కృష్ణప్రసాద్, సైదులు, కోటేశ్వరరావు, రోహిణి తదితరులు ఉన్నారు.

## 'విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి'

కారంపూడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న గోరుముద్ద కార్యక్రమం సక్రమంగా అందించాలని మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో గ్రామోదయం నిర్వహించారు. గ్రామంలో ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. సమస్యలేమైనా ఉంటే తెలపాలని గ్రామంలో పర్యటించారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ ఏడుకొండలు, గ్రామసర్పంచ్ శ్రీనివాసరావు, కార్యదర్శి రామరాజు, వీఆర్వో శివరామకృష్ణ, గుబిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## అందని ద్రాక్షలా ఎన్ఎస్పీ కాలనీ గృహసముదాయాలు

### బినామీలకే ఇళ్లు!: శిథిలావస్థకు చేరినా పట్టించుకోని వైనం

కారంపూడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఎన్ఎస్పీ కాలనీలో క్వార్టర్సు అందని ద్రాక్షా పళ్లలా ఉన్నాయి. సాగర్ కుడి కాలువ నిర్మాణ పనుల సమయంలో అధికారుల కోసం క్వార్టర్స్ నిర్మించారు. అధికారుల శాఖలను బట్టి ఎ, బి, సి గ్రేడులుగా విభజించి సుమారు 150 క్వార్టర్స్ ఏర్పాటు చేశారు. పనులు పూర్తయిన తరువాత అధికారులు వెళ్లిపోవడంతో జలవనరుల శాఖలో విధులు నిర్వహించే సిబ్బందికి తక్కువ అద్దెతో క్వార్టర్స్ ఉన్నతాధికారులు



కేటాయించారు. కానీ ఎన్ఎస్పీ కాలనీలో ఆ పరిస్థితి లేదు. పట్టణంలో తమకు సొంత గృహాలు ఉన్నప్పటికీ కాలనీలో అధికారులను తమకు అనుకూలంగా మార్చుకొని ఎన్ఎస్పీ క్వార్టర్స్‌ను దక్కించుకొని ఎక్కువ అద్దెలకు ఇస్తున్నారు. మరికొందరు విలాసవంతంగా గడిపేందుకు కాలనీని ఎంచుకున్నారు. అధికారులు క్వార్టర్స్ కేటాయించేటప్పుడు కనీసం ఆలోచన కూడా చేయడం లేదని



తెలుస్తుంది. బినామీలే క్వార్టర్స్‌లో ఉంటూ ఆదాయానికి గండికొడుతున్నట్లు సమాచారం. కాలనీ అభివృద్ధి, ఎన్ని గృహాలు ఉన్నాయి, అద్దెలు చెల్లిస్తున్నారా లేదా అని పర్యవేక్షించే అధికారే కరవైనట్లు తెలుస్తుంది. మరికొన్ని క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి. శిథిలావస్థకు చేరిన వాటిని అధికారులు మరమ్మతులు కూడా చేయించడం లేదు. పట్టణానికి దూరంగా ఉండి, విశాలమైన వాతావరణంలో ఉన్న కాలనీపై జలవనరుల శాఖ అధికారులు దృష్టి పెట్టి బినామీలను తొలగించి, చిరుద్యోగులకు క్వార్టర్స్ కేటాయించాలని కోరుతున్నారు.

# రాజకీయాల్లోకి మరో తమిళ హీరో విజయ్



## పార్టీ పేరు 'తమిళవేట్రి కజగమ్'

**చెన్నై, ఫిబ్రవరి 2:** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఎన్నో ఊహాగానాలు, వార్తలకు తెర దించుతూ కొత్త పార్టీని పెడుతున్నట్లు తమిళ హీరో విజయ్ దళపతి తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్, టివిపి పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వేట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం. అయితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడంలేదని విజయ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగవేట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలే అని ఈ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ ఆయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తిచేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినపుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని, రాజకీయాల్లో ప్రజలకు సేవచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం, తమిళనాడు ప్రజలకు కృతజతగా భావిస్తున్నానని తెలిపారు.

# జార్ఖండ్ సిఎంగా చంపయ్ సోరెన్ ప్రమాణం



**రాంచీ, ఫిబ్రవరి 2:** జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంపయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్, జెఎంఎం, ఆర్జేడీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతు తెలిపారు. 10 రోజుల్లో బలనిరూపణ చేసుకోవాలని గవర్నర్ ఆదేశించారు. బలనిరూపణ వరకు ఉండేందుకు జెఎంఎం సంకీర్ణ ఎమ్మెల్యేలు హైదరాబాద్ చేరుకోనున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో జార్ఖండ్ ఎమ్మెల్యేలు మరికాసేపట్లో రానున్నారు. మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. చంపయ్ సోరెన్ 1956 నవంబర్‌లో జిలింగోరా గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదివారు. తొలిసారిగా 1991లో సెరికేలా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి వరుసగా విజయం సాధిస్తూనే ఉన్నారు. జెఎంఎం అధినేత శిబూ సోరెన్‌కు విధేయుడిగా పేరుగాంచారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అయితే శిబూ సోరెన్ కుటుంబంతో చంపయ్ సోరెన్‌కు ఎలాంటి బంధుత్వం లేదు. హేమంత్ సోరెన్ కుటుంబంతో సన్నిహితంగా ఉంటారు. చంపయ్‌ను ప్రజలు జార్ఖండ్ టైగర్ అని పిలుస్తుంటారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రవాణా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు అరెస్ట్ చేశారు. రాంచీలోని ప్రత్యేక మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణ నిమిత్తం సోరెన్‌ను 10 రోజులపాటు ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంతమ తీర్పును శుక్రవారానికి రిజర్వ్‌చేసింది. అలాగే సోరెన్‌ను ఒకరోజుపాటు జ్యుడిషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టును హేమంత్ సోరెన్ ఆశ్రయించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం స్పష్టం చేసింది.



# ఢిల్లీలో ఆప్, బిజెపి హోరాహోరీ నిరసనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆప్, బిజెపి కార్యకర్తలు హోరాహోరీ నిరసనలతో ఢిల్లీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చండీగఢ్ ఎన్నికల్లో మోసం చేశారని ఆరోపిస్తూ బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద ఆప్ నిరసన చేపట్టింది. అటు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ కార్యాలయం వద్ద బిజెపి కూడా ఆందోళన నిర్వహించింది. పరిస్థితుల్ని అదుపు చేయడానికి పోలీసులు భారీ భద్రతను మోహరించారు. బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొనటానికి వెళుతున్న ఆప్ వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. 25 మందికి పైగా నాయకులను సింగు సరిహద్దు వద్ద నిర్బంధించారు. వీరిలో హర్యానా ఆప్ చీఫ్ సుశీల్‌గుప్తా కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆప్‌కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తలు భారీ స్థాయిలో చేరారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతికి పర్యాయపదంగా మారిందని బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఢిల్లీ ఆప్ సర్కార్ రోజుకో స్కామ్ బయటపడుతుందని దుయ్యబట్టారు. ఢిల్లీ జల్ బోర్డులో కుంభకోణంజరిగిందని ఆరోపించారు. భారీ స్థాయిలో జనం రావడంతో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌కు వెళ్లే అనేక రహదారుల్లో పోలీసులు బారికేడ్లు వేశారు.

# జార్ఖండ్ అంశంపై పార్లమెంట్‌లో తీవ్ర చర్చ..విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఝార్ఖండ్ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతోంది. శుక్రవారం ఉభయ సభలు ప్రారంభమైన తర్వాత ఇండియా కూటమి నేతలు హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ 'బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఝార్ఖండ్‌లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా చంపయీ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభు త్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారని, రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ముక్కలు చేస్తోంది' అని ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోసిపుచ్చారు. 'జార్ఖండ్‌లో వెలుగుచూసిన భారీ భూ కుంభకోణం కారణంగా ఆయన సిఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతోంది. ఇది ఆ పార్టీ వైఖరికి నిదర్శనం' అని విమర్శించారు. మరోవైపు లోక్‌సభలోనూ ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్రం వైఖరికి నిరసనగా ఉభయ సభల నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని గురువారం కాంగ్రెస్ పార్టీ బెంగళూరు గ్రామీణ ఎంపి డికే సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయసభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డికె సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. మరోవైపు ఉభయసభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్‌లోని తన ఛాంబర్‌లో కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘ్‌వాల్ హాజరయ్యారు.

# కెన్యాలో భారీ పేలుడు: ఇద్దరు మృతి, 300 మందికి గాయాలు



**నైరోబీ, ఫిబ్రవరి 2:** కెన్యా రాజధాని నైరోబీలో గురువారం రాత్రి భారీ పేలుడు జరిగింది. గ్యాస్ రీఫిల్లింగ్ కంపెనీలో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరో 300 మందికి తీవ్ర గాయాలయ్యారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్కైలైన్ ఎస్టేట్ సమీపంలోని కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగినట్లు కెన్యా రెడ్‌క్రాస్ వెల్లడించింది. ఆ ప్రాంతం మొత్తం మంటల్లో చిక్కుకొని చుట్టుపక్కన ప్రదేశాలకు వ్యాపించినట్లు తెలిపింది. ఒక్కసారిగా పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. అనేక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు మంటలు వ్యాపించాయి. అక్కడే ఉన్న వాహనాలు, వ్యాపార సముదాయాలు, ఇళ్లు కాలిబూడిదయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పరిసర భవనాల్లో చిక్కుకుపోయారని అక్కడి అధికారులు తెలిపారు. ఈ క్రమంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. గాయపడిన వారికి స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సదుపాయం

**దుబాయ్, ఫిబ్రవరి 2:** భారత్‌కు చెందిన ఎంపిక చేసిన పాస్‌పోర్టు హోల్డర్లకు దుబాయ్‌లోని ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రీ అప్రూవ్డ్ వీసా ఆన్ అరైవల్ సదుపాయాన్ని ప్రారంభించింది. తమ ఎయిర్‌లైన్స్‌లో విమాన ప్రయాణం కోసం బుక్ చేసుకున్నవారికి ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు ఆరు నెలల యూఎస్ వీసా, యూఎస్ గ్రీన్‌కార్డు, యూరోపియన్ యూనియన్ లేదా యుకె రెసిడెన్సీని తప్పనిసరిగా కలిగి ఉండాలి. దుబాయ్ వీసా ప్రాసెసింగ్ సెంటర్‌జారీ చేసే 14 రోజుల సింగిల్ ఎంట్రీ వీసా భారతీయులు దుబాయ్ చేరుకున్న తర్వాత వారి ప్రవేశ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఉపయోగపడుతుంది. ఈ ఎయిర్‌లైన్ అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కొచ్చిన్, కోల్‌కతా, ముంబయి, తిరువనంతపురంలకు రవాణా సేవలందిస్తోంది.

# ఐదోసారీ డుమ్మా..ఇడి సమన్లను తిరస్కరించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీల్యాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు హాజరుకావడం లేదు. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు ఐదుసార్లు సమన్లు ఇవ్వగా, ఆయన ఒక్కసారి కూడా విచారణకు వెళ్లలేదు. ఆయన్ను అరెస్టు చేసే ఉద్దేశంతోనే ఇడి పదేపదే నోటీసులు ఇస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. 'శుక్రవారం కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇడి విచారణకు హాజరుకావడం లేదు. మేం చట్టబద్ధమైన సమన్లకు కట్టుబడి ఉంటాం. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చడమే ప్రధాని మోడీ లక్ష్యం. మేం అలా జరగనివ్వం' అని ఆప్ వెల్లడించింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి మోసానికి పాల్పడిందంటూ శుక్రవారం ఆప్ నిరసన చేపట్టింది. ఢిల్లీలోని కమలం పార్టీ కార్యాలయం వద్ద ఆప్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనల్లో కేజ్రీవాల్ పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బస్సుల్లో వస్తోన్న తమ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని, తమ పార్టీ కార్యాలయం బయట పారామిలిటరీ బలగాలను మోహరించారని ఆప్ మంత్రి ఆతిశీ ఆరోపించారు. మేయర్ ఎన్నికల్లో జరిగిన మోసంపై తాము నిరసన చేస్తుంటే బిజెపి ఎందుకు భయపడుతోందని విమర్శించారు. దీనిపై ఢిల్లీ సిఎం ఎక్స్ వేదికగా స్పందించారు. 'మొదట వారు చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్లను దోచుకున్నారు. ఇప్పుడేమో శాంతియుతంగా నిరసన చేసేందుకు వస్తోన్న ప్రజలను అడ్డుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# ఎన్డీయే హయాంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్రంలో ఎన్డీయే మూడోసారి హయాంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోనుద్దేశించి ప్రధాని మాట్లాడుతూ తాము మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వ చర్యలతో గత పదేండ్లలో దేశంలో దాదాపు 25కోట్లమంది ప్రజలు పేదరికంనుంచి బయటపడ్డారని చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా పురోగమిస్తుందని ఈలక్ష్యం దిశగా సాగుతున్నట్లు తెలిపారు. మొబిలిటీ రంగానికి ఇది స్వర్ణయుగమని అన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థికవ్యవస్థ వేగంగా ఎదుగుతున్నదని అన్నారు. స్వయం ఆకాంక్షలు ఆశలతో దేశంలో నూతన మధ్య తరగతి ఎదుగుతోందని, మధ్యతరగతి ఆదాయాలు విస్తరిస్తున్నాయని గుర్తుచేసారు. ఇవన్నీ మొబిలిటీరంగం నూతన శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పడతాయన్నారు. 2014కు ముందు భారత్‌లో 12కోట్ల కార్లు విక్రయిస్తే 2014నుంచి 21 కోట్లకుపైగా కార్లు అమ్ముడయ్యాయని అన్నారు. రవాణారంగం మరింత విస్తరిస్తే మౌలికవనరులు పెరుగుతాయని వనరులు పెరుగుదలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించిన ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 2:** ఉత్తర కొరియా శుక్రవారం క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించింది. రెండు వారాల వ్యవధిలోనే ఆ పరీక్షలు నిర్వహించడం వరుసగా ఇది నాలుగోసారి. ఇటీవల ఓ నేవీ షిప్‌యార్డ్‌ను ఆయన సందర్శించారు. యుద్ధ సన్నాహాలు చేసుకోవాలని అక్కడ ఆయన పిలుపునిచ్చారు. అయితే ఆ ఘటన జరిగిన కొన్ని రోజుల్లోనే మరోసారి ఉత్తర కొరియా పలు క్రూయిజ్ క్షిపణులను పరీక్షించింది. ఉత్తర కొరియా పశ్చిమ తీరం దిశగా ఉదయం 11 గంటల సమయంలో ఆ పరీక్షలు చేసినట్లు తెలుస్తోంది. రిపోర్టర్లకు ఇచ్చి సమాచారంలో దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఈ విషయాన్ని తెలిపారు. నంపూ డాక్‌యార్డ్‌లో నిర్మిస్తున్న యుద్ధనౌకల స్థావరాన్ని ఇటీవల ఉత్తర కొరియా నేత కిమ్ సందర్శించారు. సబ్‌మెరైన్ నుంచి కొత్తగా తయారుచేసిన క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించే సమయంలో ఆయన అక్కడే ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న న్యూక్లియర్ పవర్ సబ్‌మెరైన్ పనులను కూడా ఆయన సమీక్షించారు.



# జ్ఞానవాపిపై అప్పీలును తిరస్కరించిన హైకోర్టు

**అలహాబాద్, ఫిబ్రవరి 2:** జ్ఞానవాపి మసీదులో హిందువుల పూజలకు అనుమతివ్వడంపై సవాల చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరసనకరించింది. గత జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్‌చేసేందుకు ప్రాథమిక ఆధారాలు ఏమీ కనిపించడంలేదని పిటిషనర్ శైలేంద్ర పాఠక్ తరపున న్యాయ వాదులు వాదించారు. వారణాసిలోని జిల్లాకోర్టు ఆజిల్లాకు చెందిన మేజిస్ట్రేట్ అంటే కలెక్టర్‌ను జ్ఞానవాపి మసీదులోని దక్షిణప్రాంత సెల్లార్‌ను స్వాధీనం చేసుకునేందుకు రిసీవర్‌గా ప్రకటించింది. ఆచార్య వేదవ్యాస్‌పీఠ్ మందిరానికి చెందిన ప్రధాన పూజారి శైలేంద్రపాఠక్ ఈకేసును దాఖలుచేసిన సంగతి తెలిసిందే. దీనితో మరోసారి సవరణల పిటిషన్ దాఖలుచేస్తామని, జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తామని ప్రతివాదులు స్పష్టం చేసినా కూడా న్యాయమూర్తి అందుకు సమ్మతించలేదు. పూజలకు అనుమతించిన అంశానికి సంబంధించి వ్యతిరేక ఉత్తర్వులిచ్చేందుకు తమకు ఎలాంటి ఆధారాలు కనిపించడంలేదని బెంచ్‌పై జడ్జి వెల్లడించారు.

అంతేకాకుండా వారణాసి జిల్లామేజిస్ట్రేట్ శాంతిభద్రతల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చూడాలని యుపి అడ్వకేట్ జనరల్‌కు సూచించింది. జస్టిస్ రోహిత్‌రంజన్ అగర్వాల్ శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. ఆ తర్వాత ఈనెల ఆరవ తేదీకి ఈ పిటిషన్‌పై విచారణ వాయిదావేసారు. జ్ఞానవాపి మసీదు కమిటీ జిల్లా జడ్జి ఎకె విశ్వేషా ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేసింది.

మసీదులోని దక్షిణ సెల్లార్‌లో పూజలు నిర్వహించేందుకు అనుమతించడంపై మసీదు కమిటీ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది. వాస్తవానికి బుధవారం రాత్రినుంచే పూజలు ప్రారంభించారు పండిట్‌సోమనాథ్ వ్యాస్ కుటుం బీకులు ఈపూజలు నిర్వహించారు.


వారి ముం దుతరం కుటుంబీకులే ఈ ఆలయంలో ప్రధాన పూజారులుగా ఉన్నట్లు వ్యాస్ కుటుం బీకులు మసీదుప్రాంగణంలో వెల్లడించారు.

# మిలింద్, హిమంతవంటివారు కాంగ్రెస్‌కు అవసరంలేదు..!

## బెంగాల్‌లో రాహుల్ మీడియాతో చిట్‌చాట్







**కోల్‌కత్తా, ఫిబ్రవరి 2:** కాంగ్రెస్‌సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు తమ పార్టీలోనుంచి వెళ్లిపోయినా తమకు ఎలాంటి ఇబ్బందులు రావని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్రలోభాగంగా బెంగాల్‌లో డిజిటల్‌మీడియా వారియర్స్ కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆరాష్ట్ర సీఎం హిమంతబిశ్వశర్మ గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ హిమింతబిశ్వశర్మ, మిలింద్ దేవ్‌రా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌ను విడిచి పెట్టాలనుకున్నారని వారు పార్టీనీ వీడటం వల్ల ఇబ్బందులు ఏమీ లేవన్నారు. వారి పార్టీ మార్పు సరైనదేనని తెలిపారు. హిమంత విచిత్రమైన రాజకీయ నాయకుడని, ఆతని వంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు సరిపోడన్నారు. ఆతని వ్యాఖ్యలు చాలా వ్యతిరేకమని, ఆతడు ముస్లింలపై చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని తెలిపారు. తాను రక్షించాలనుకుంటున్న విలువలకు ఆతని వ్యాఖ్యలు వ్యతిరేకం అన్నారు. ఇటీవలే అస్సాం సిఎం హిమంత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శ, ప్రతివిమర్శలకు దిగిన సంగతి తెలిసిందే. రాహుల్ జోడో న్యాయ్‌యాత్రద్వారా అస్సాంలో అలజడి సృష్టించాలనిచూసారని విమర్శించారు. దీనితో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంతబిశ్వశర్మ అని రాహుల్ విమర్శలు పెంచిన సంగతి తెలిసిందే. ఇటీవల మహారాష్ట్రలో కీలకనేత అయిన మిలింద్ దేవ్‌రా కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన సంగతి తెలిసిందే. ముంబై సౌత్ నియోజకవర్గానికి సంబంధించి ఇండియా కూటమి సీట్ల పంపకాల్లో అసంతృప్తికి గురై పార్టీ మారిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విలువలులేని అటువంటి నేతలు వెళ్లిపోవడం అనేది ప్రతిపక్ష ఇండియా కూటమిపైకూడా ఎలాంటి ప్రభావం చూపించదని రాహుల్ తెలిపారు.

# సిఐఎ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్ దోషికి 40యేళ్ల జైలు



**న్యూయర్క్, ఫిబ్రవరి 2:** అమెరికా చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్‌ఎజెన్సీ చరిత్రలోనే అతి పెద్ద 'డేటా లీక్'కు పాల్పడిన అమెరికా సీఐఏ మాజీ ఉద్యోగి జోష్ వాస్కుల్టేకికి అక్కడి న్యాయస్థానం 40ఏళ్ల జైలు శిక్ష విధించింది. సీఐఏ చరిత్రలోనే దీనిని అతిపెద్ద డేటా లీక్‌గా అభివర్ణించింది. ఈ మేరకు అమెరికా అటార్నీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. సంస్థ కంప్యూటర్లలో నిక్షిప్తం చేసిన కీలక సమాచారాన్ని తస్కరించి 'వికీలీక్స్'కు చేరవేశాడని రుజువు కావడంతో అతడికి శిక్ష కరారు చేసినట్లు పేర్కొంది. 2016లోవివిధ ప్రకటనలకు సంబంధించి సమాచారాన్ని వీక్‌లీక్స్‌కు అందజేశాడన్నది ఆరోపణ దీనిపై పలు మార్లు విచారణ చేపట్టిన న్యాయస్థానం 2022లో అతడిని దోషిగా తేల్చి తాజాగా తీర్పు వెలువరించింది. దేశానికి తీరని ద్రోహాన్ని చేశాడని ఆక్షేపించింది. ప్రతీకారం తీర్చుకునేందుకు జాతీయ భద్రతను పణంగా పెట్టాడని తెలిపింది. జోష్‌వస్కుల్టే సీఏఏ కార్యాయంలో సైబర్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఇంజనీర్‌గా పని చేసేవాడు. సొంతంగా కొన్ని సైబర్ టూల్స్ అభి వృద్ధి చేసి వాటి సాయంతో సంస్థ కంప్యూటర్లలోని కీలక సమాచారాన్ని సేకరిం చేవాడు. ఈవిషయం వెలువడడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వ్యక్తిగత లాభం కోసం వేలాది వీడియోలు, ఫోటోలు, కీలక సమాచారాన్ని తస్కరించడమే కాక, చిన్నారు అశ్లీల చిత్రాలన సేకరించి పలు ప్రాంతాలకు పంపినట్లు విచారణలో అంగీకరించాడు. తాజా తీర్పుపై జేమ్స్ స్మిత్ హర్షం వ్యక్తం చేస్తూ సరైన శిక్షపడిందన్నారు. తనపై ఆరోపణలు రావడంతో 2016లో దీనిపైఐఏగా తప్పుకున్నానని తెలిపాడు. 2017లో వీకీలీక్స్ తొలిసారి కథనాన్ని ప్రచురించింది.

# దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం తప్పదు


## కర్ణాటక ఎంపి డికెసురేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** నిధుల కేటాయింపుల్లో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఇదే వ్యవస్థ, ఇదే విధానం ఇదే తీరు ఇలాగే కొనసాగితే దక్షిణాదిని మొత్తంగా ప్రత్యేక దేశంగా ప్రకటించాలన్న డిమాండ్ తెరపైకి రాక తప్పదని కర్ణాటక ఎంపి డికె సురేష్ పేర్కొన్నారు. దక్షిణాదినుంచే ఖజానాకు ఎక్కువ నిధులు వెళుతున్నాయని, అయితే కేంద్రం మాత్రం ఆనిధులన్నింటినీ ఉత్తరాది రాష్ట్రాలకు బదలాయిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై సురేష్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. కర్ణాటక కింగ్ మేకర్ డికెశివకుమార్ సోదరుడే డికె సురేష్. హిందీభాషను దక్షిణాదిపై బలవంతంగా రుద్దుతున్నారని, నిధుల్లో కోతపెడుతున్నారని, ఇదేజరిగితే దక్షిణాది మొత్తంగా ప్రత్యేక దేశంగా డిమాండ్‌చేస్తామని సురేష్ వెల్లడించారు. ఎంపి వ్యాఖ్యలపై బిజెపి ఎంపి తేజస్విసూర్య స్పందించారు. కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అన్న సూత్రంతో ఉందని, అదే ట్రిక్కును ఎంపి సురేష్ మళ్లీ తెరపైకి తెస్తున్నారని అన్నారు. ఇపుడు కొత్తగా ఉత్తర దక్షిణ దేశాలుగా విభజిస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ పరిధిలో పన్నుల కేటాయింపులు కర్ణాటకకు ఎలా పెరిగాయో గుర్తుంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విభజన సిద్ధాంతాలు ఆనాటి బ్రిటిష్ పాలనకంటే అధ్వాన్నంగా ఉందన్నారు. కన్నడిగులు ఈ ప్రతిపాదనలకు ఎన్నడూ అంగీకరించరని లోక్‌సభ ఎన్నికల్లో వీరికి సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్‌గా ఎన్నికలు నిలుస్తాయన్నారు. అనంతరం తన వ్యాఖ్యలపై సురేష్ వివరణ ట్వీట్‌చేసారు. ఒక కన్నడిగుడిగా, భారతీయుడిగా నిధుల పంపిణీలో కర్ణాటకకు అన్యాయం జరుగుతున్నదన్నారు. జిఎస్టీపరంగా రెండో అతిపెద్ద రాష్ట్రంగా కర్ణాటక నిలుస్తోందని, గుజరాత్ తరహాలో ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పన్నువసూళ్లు అంతగా లేకపోయినా గుజరాత్‌కు 51శాతం నిధులుపెంచారని ఇది అన్యాయం కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ భరతగడ్డ ముద్దుబిడ్డలం మేమని, మా అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు అవసరం అవుతాయని ఇందుకోసం కేంద్రానికి అనేకసార్లు విజ్ఞప్తులు పంపించామని, కరువు నివారణకు నిధులు కూడా ఇప్పటికీ సమృద్ధిగా విడుదల చేయలేదన్నారు.

# ఫ్లోరిడాలో ఇళ్లపై విమానం కూలి పలువురు మృతి

**వాషింగ్టన్, ఫిబ్రవరి2:** అమెరికాలోని ఫ్లోరిడా మొబల్ పార్క్ వద్ద ఒక చిన్నపాటి విమానం కూలింది. ఈ దుర్ఘటనలో పలువురి ప్రాణాలు కోల్పోయారు. ఇంజన్‌లో సాంకేతి సమస్య వచ్చినట్లు పైలట్ తెలిపారు. ఈ ప్లేన్ కూలడానికి ముందు ఈ విషయాన్ని చెప్పారు. ఇది క్లీన్ వాట్ ప్రాంతంలో మొబైల్ పార్క్ వద్ద ఒక ఇంటిని ఢీకొని కూలింది. దాని పక్కన ఉన్న ఇంటికి నిప్పు అంటుకొనింది. ఇంట్లో ఉన్న వ్యక్తులు, విమానంలో ఉన్న వ్యక్తులు మరణించినట్లు అధికారులు చెప్పారు. రన్‌వేకు ఐదుకి.మీ.తర్వాత రేడార్ స్సిగ్నల్స్ మాయమయ్యాయి.



# విజయవాడలో 6వ తేదీ నుంచి 23వ భారత్ రంగ్ మహోత్సవ్

## 6 నుండి 11వ తేది వరకు తుమ్మలపల్లి క్షేత్రంలో బహుభాషా నాటకాల ప్రదర్శన

**విజయవాడ, ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల 6వ తేది నుంచి 11వ తేది వరకు నాటకోత్సవాలు జరుగుతున్నాయి. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ఈ నాటకాలు పారంభమవుతాయి. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖవారి స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (యన్‌యస్‌డీ) దేశంలోని డ్రమాటిక్ ఆర్ట్స్‌లో శిక్షణనిచ్చే ప్రముఖ థియేటర్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ ఈ నాటికల నిర్వహణకు ప్రేరణగా ఉంటాయి. యన్‌యస్‌డి రంగస్థల కళలలో టీచింగ్, ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడంతో పాటు. దేశంలో రంగస్థల కార్యకలాపాలను ప్రోత్సహించడానికి భారత్ రంగ్ మహోత్సవ్, ప్రాగ్ జ్యోతిష్ ఫెస్టివల్ పూర్వోత్తర్ రాష్ట్రీయ నాట్య సమారోహం జష్న్-ఎ-బచ్‌వన్/బాల సంగం మరియు క్లాసికల్ థియేటర్ ఫెస్టివల్స్ వంటి వివిధ థియేటర్ ఫెస్టివల్స్‌ను కూడా నిర్వహిస్తోంది. ఈ ఫెస్టివల్ లో భాగంగా యన్‌యస్‌డి దేశ విదేశాల నుండి సుమారు 100 నాటకాలు ఎంపిక చేసి దేశంలోని వివిధ నగరాల్లో ఫిబ్రవరి 1 నుండి 21 వరకు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సంయుక్త ఆద్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ థియేటర్ ఫెస్టివల్‌ను వరుసగా రెండవ సారి (గతసంవత్సరం రాజమహేంద్రవరంలో నిర్వహింపబడినది) నిర్వహింపబోతున్నాము.

ఇందులో దేశ విదేశాల్లోని లోని ప్రఖ్యాత నాటక దర్శకులు రూపొందించిన ఆరు నాటకాలని 2024 ఫిబ్రవరి 6 నుండి 11 వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు ప్రదర్శింపబడుతుంది. కావున ఈ సదవకాశాన్ని ఆంధ్ర ప్రదేశ్ లోని నాటక రంగ ప్రేక్షకులు, కళాకారులు వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. రోజువారి నాటకాల వివరాలు ఇలా ఉన్నాయి 6వతేదీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా రెపర్టరీ కంపెనీ, న్యూఢిల్లీ వారి నాటకం : మై రి మె కా సె కహు దర్శకత్వం అజయ్ కుమార్ : భాష హిందీ, ప్రదర్శిస్తమవుతుంది. 7వ తేదినశ్రీ ఇడగుంజీ మహాగణపతి యక్షగాన మండలి, కెరెమనే వారి నాటకం గదాయుద్ధ (దుర్యోధన వధ) దర్శకత్వం శ్రీ శివానంద హెగ్డే, భాష కన్నడ. 8వ తేదిన మోనోలిత్ థియేటర్ గ్రూప్, మహారాష్ట్ర వారి నాటకం ఎండ్ గేమ్ రచన సామ్యూల్ బెకెట్ దర్శకత్వం సోను పిలానియా, భాష ఇంగ్లీష్

9వ తేదిన బొట్టాల ఎ పెర్ఫార్మెన్స్ స్పేస్, ఢాకా, బంగ్లాదేశ్ వారి నాటకం ఖోనా, రచన: సమీనా లుత్ఫా దర్శకత్వం : మహమ్మద్ అలీ హైదర్ గ్రూప్: భాష బెంగాలి, ఈ నెల10న రంగ్ విధూషక్ భోపాల్,

ఎమ్ పి వారి నాటకం కహాన్ కబీర్ రచన రాజేష్ జోషి, దర్శకత్వం : బన్సీకౌల్, భాష హిందీ,

ఈ నెల11న ఇండియన్ థియేటర్ ఫౌండేషన్, మైసూర్ కర్ణాటక వారి నాటకం అయోధ్య కాండ రచన, దర్శకత్వం ప్రసన్న, భాష కన్నడ నాటకాలు ప్రదర్శిస్తామవుతాయి.



పట్టుబడ్డ నగదు, బంగారు, వెండితో వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్సైలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ షేక్.ఖాజాహుస్సేన్

# వాహనాల తనిఖీలో భారీగా బయటపడ్డ బంగారం, వెండి, నగదు

## - సెట్ కాన్ఫరెన్స్‌లో సిఐ, ఎస్పైలతో పాటు ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ జి. క్రిష్ణకాంత్

**వెల్దుర్తి, ఫిబ్రవరి2, ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నిన్నరాత్రి 11 గంటలకు క్రిష్ణగిరి మండలం అమకతాడు టోల్‌ప్లాజా వద్ద కర్నూలు స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారుల సమాచారంతో కర్నూలు జిల్లా వెల్దుర్తి సర్కిల్ పోలీసులు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి క్రిష్ణగిరి ఎస్సైలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌బి హెడ్ కానిసే ్టబుల్ షేక్. ఖాజాహుస్సేన్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ వాహనాల తనిఖీలో హైదరాబాద్ నుంచి కోయంబత్తూరు వెళ్లు ఎన్‌ఎల్ 01 ఎం 2506 అను నెంబర్ గల సురేష్‌స్వామి అయప్ప ప్రైవేట్ స్లీపర్ ఏసి ట్రావెల్స్ బస్సులో నలుగురు వద్ద భారీగా బంగారం, వెండితో పాటు నగదును వెల్దుర్తి సర్కిల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. (1.)అమర్‌ప్రతాప్ పవర్ ,నశ్యం స్ట్రీట్ నంద్యాల టౌన్‌కు చెందిన అతని వద్ద రూ.1కోటి 20లక్షల 80వేల నగదు (2.)వెంకటేష్, సావిత్రినగర్, కోయంబత్తూరు టౌన్, తమిళనాడుకు చెందిన అతని వద్ద 3కేజీల 195 గ్రాముల బంగారంతో పాటు రూ.19లక్షల 23వేల 5వందల రుపాయల నగదు (3.)సెంథిల్‌కుమార్, కోయంబత్తూరు టౌన్, తమిళనాడు, ఇతని వద్ద 44లక్షల50వేల నగదుతో పాటు 1కేజీ 37 గ్రాముల బంగారు (4.)శబరిరాజన్ సేలం టౌన్, తమిళనాడు ఇతని వద్ద 5కేజీల వెండి బిస్కెట్లకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేని కారణంగా సీజ్ చేసినట్లు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేసిన నగదు, బంగారు, వెండిని ఆదాయపుపన్నుశాఖ అధికారులకు పరిశీలన నిమిత్తం పంపినట్లు తెలిపారు. దాదాపు రూ.4కోట్ల విలువైన మొత్తాన్ని పట్టుకున్నందుకు సెట్ కాన్ఫరెన్స్ లో వెల్దుర్తి సర్కిల్

సిఐ, ఎస్సైలతో పాటు ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. క్రిష్ణకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. నగదు, బంగారు, వెండిని తీసుకెళ్తున్న వీరంతా వేర్వేరుగా బంగారు దుకాణాలకు సంబంధించిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ తనిఖీల్లో వెల్దుర్తి సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి క్రిష్ణగిరి ఎస్సైలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌బి హెడ్ కానిసే ్టబుల్ షేక్. ఖాజాహుస్సేన్, వెల్దుర్తి ఆర్‌ఐ మస్తాన్, విఆర్వో గిడ్డయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి, కడప జిల్లాలో జర్మనీ బృందం పర్యటన

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త :** రైతుసాధికారసంస్థ ద్వారా రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతివ్యవసాయం కార్యక్రమాలను పరిశీలించేందుకు జర్మనీ బృందం నేడు రేపు సత్యసాయి, కడపజిల్లాలో పర్యటించనున్నట్లు రైతుసాధికారసంస్థ ప్రతినిధులు తెలిపారు. జర్మనీకి చెందిన ఫెడరల్ మిని స్ట్రీ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ సీనియర్ పాలసీ సలహాదారు క్రిస్టోఫ్ వాన్ స్టెచో, సీనియర్ పాలసీ ఆఫీసర్ అలెగ్జాండర్ లింగెతాల్ల తదితరులతో కూడిన బృందం 3వతేదీ శ్రీసత్యసాయిజిల్లాలోని బత్తలపల్లి మండలం రాఘవంపల్లి గ్రామంలోని ఆదర్శరైతుల ప్రకృతివ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సాగు వివరాలను తెలుసుకుంటారు. అనంతరం గ్రామైఖ్య మహిళా సంఘాల ప్రతినిధులతో సామావేశం అవుతారు. సాయంత్రం 4గంటలకు బయలుదేరి కడపజిల్లా పులివెందులకు వెళతారు. సాయంత్రం పులివెందులలోని ఇండోజర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రోఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్‌ను సందర్శిస్తారు. అకాడమీలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి అక్కడ జరుగుతున్న రాష్ట్రవ్యాప్త శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న రైతులతో ముచ్చటిస్తారు.



# ధార్మిక సదస్సులో పీఠాధిపతులు, మఠాధిపతులకు సేవలు

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నేటి నుండి మూడురోజులపాటు తిరుమల ఆస్థానమండపంలో నిర్వహించే ధార్మిక సదస్సు ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఆస్థానమండపాన్ని మరింత రెట్టింపు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారన్నారు. సదస్సుకు 57మంది పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేయడంతో అందరికీ సంతృప్తికరంగా అవసరమైన సేవలు, సహకారం అందించాలన్నారు. భద్రత పరంగా కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూడురోజుల ధార్మికసదస్సు ఏర్పాట్లను శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి,

విఎస్ఒ నందకిశోర్‌తో కలసి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు.

దేశం నలుమూలల నుండి విచ్చేసిన పీఠాధిపతులు, మఠాధిపతులకు అసౌకర్యం కలగకుండా,

చిన్నపాటి లోటులేకుండా సౌకర్యాలు కల్పించడం బావుందన్నారు.

# బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్‌కు 'ఆడుదాం ఆంధ్రా'లో ప్రత్యేక స్థానానికి కృషి

## రాష్ట్ర రవాణా మంత్రి విశ్వరూప్



అంబాజీపేటల జరిగిన రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**అంబాజీపేట. ఫిబ్రవరి 02, ప్రభాతవార్త** బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్‌కు 'ఆడుదాం ఆంధ్రా'లో ప్రత్యేక స్థానం కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతామని రాష్ట్ర రవాణాశాఖామంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్ ముగింపు, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్‌తో పాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ పీకేరావు, అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాధూర్‌లు పాల్గొన్నారు. ఉపద్రష్ట నాగాదిత్య అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో క్రీడలు మానసికోల్లాసానికి, ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం దైవకార్యాలు, వైదిక విధుల్లో నియగ్నులై ఉండే పురోహితుల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. శ్రమతో పాటు, అధిక వ్యయం అవసరం కావడంతో ప్రభుత్వం కూడా సహకరించాలని నిర్వాహకులు కోరడంతో వచ్చే ఏడాది జరగబోయే ఆడుదాం ఆంధ్రా పోటీలలో బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్‌కు ప్రత్యేక స్థానం కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ దేవాలయాల్లో విదులు నిర్వమిస్తున్న అర్చకులకు వైసీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్ళ కాలంలో సుమారు రూ.25 కోట్లు అందించామన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వర్గీయులు మాట్లాడుతూ పౌరోహిత్యంను బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం ప్రకటించి సంక్షేమ పథకాలను అందించాలని, వేదవ్యాస్‌లో వేదం అభ్యషించే విద్యార్థులకు అమ్మఒడి వర్తింపచేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌లను కోరారు. క్రికెట్‌లో నేపుణ్యం ప్రదర్శస్తున్న పురోహితులను ఐపీఎల్ ఎంపిక చేయాలని కోరారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో నాయీబ్రాహ్మణులకు స్థాన ం కల్పించినట్లే, ఆలయ అర్చకులను కూడా ట్రస్టీలోకి తీసుకోవాలని కోరారు. ఏపీతో పాటు తెలంగాణా రాష్ట్రం నుండి 20 టీంలు పాల్గొన్నాయని, శుక్రవారం జరిగిన కాకినాడ రుద్రాస్-గాయత్రి కొవ్వూరు జట్ల మద్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కాకినాడ జట్టు విజయం సాధించిందన్నారు.

ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతకు ట్రోఫీతో పాటు, రూ.50 వేలు నగదు, రన్నర్‌కు ట్రోఫీ, రూ.30 వేలు నగదు, సెమీస్‌లో పాల్గొన్న ఇరు జట్లకు చెరో రూ.10 వేలును అధితుల చేతుల మీదుగా అందజేసారు. బెస్ట్ బ్యాట్స్‌మన్ రూ.5 వేలు, బెస్ బౌలర్ రూ.5 వేలు, మేన్‌ఆఫ్‌ద సీరీస్ రూ.5 వేలు, ఫెయిర్ ద ప్లేకు రూ.5 వేలు అందించారు. అంపైర్లుగా వంవీ. సందీప్, నాగేంద్రులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ, పురోహిత, అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో జస్టిస్ హరినాథ్



**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు. తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ హరినాథ్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'దేశం' శ్రేణులను నిరాశపరిచిన నారా భువనేశ్వరి పర్యటన

**ఆత్మకూరు,(నెల్లూరు,)ఫిబ్రవరి2, ప్రభాతవార్త :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం అల్లీపురంలో శుక్రవారం టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించారు. శుక్రవారం ఉదయం 10.20గంటలకు అల్లీపురం గ్రామంలో ఆమె పర్యటన ఉండగా ఒక గంట ముందుగానే దేశ ం శ్రేణులకు సమాచారం లేకుండా కముజుల కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చి 3లక్షల రూపాయల చెక్కును అందజేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక అల్లీపురంకు చెందిన కముజుల ఆంజనేయరెడ్డి గుండెపోటుతో మృతిచెందాడు. ఈనేపథ్యంలో తెలుగుదేశంపార్టీ తరపున మృతుల కుటుంబాలను ఆదుకోవాలని నగదు రూపంలో ఆ కుటుంబాలకు అండగా నిలవాలని ' నిజం గెలవాలి' కార్యక్రమం పేరుతో నారా భువనేశ్వరి ఈ కార్యక్రమాన్ని చేపట్టి పలు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు మండల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి సంబంధించి ద్వితీయ శ్రేణి నేతలు ముందస్తు ఏర్పాటు చేశారు. నారా భువనేశ్వరి సెక్యూరిటి సిబ్బంది నాయకులను , ద్వితీయశ్రేణి శ్రేణులను ఆమె కలువనీయకుండా తీవ్ర అభ్యంతరం తెలి పారు. దీంతో టిడిపి శ్రేణుల్లోతీవ్ర నిరాశ , నిస్రృహలు చోటు చేసుకున్నాయి. అల్లీపురం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటన సందర్భంగా ద్వితీయశ్రేణి నేతలు స్వాగత ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఈప్రక్రియలో ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యానాయుడు ఫోటో లేకపోవడంతో ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు అల్లీపురంకు వచ్చిన కొమ్మి లక్ష్మయ్యానాయుడు ను స్థానిక ద్వితీయ శ్రేణి నాయకుడు ఒకరు

ఆయన్ను పలుకరించగా ఫ్లెక్సీలో తన ఫోటో లేని విషయాన్ని తనదైన శైలిలో ఆ నాయకుడిమీద రుసరుసలాడినట్లు సమాచారం. నారా భువనేశ్వరి వెంట రాష్ట్ర మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రాంనారాయణరెడ్డి , నెల్లూరుపార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఎస్.కె.అబ్దుల్ అజీజ్, నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# టిటిడి ట్రస్టులకు రూ.21లక్షలు విరాళం

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్టులకు దాతలు విరాళాలిచ్చారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని దాతలు ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీబిసి ట్రస్టులకు 11లక్షలు. భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు అందించారు. ఈ విరాళాల డిడిలను వారి ప్రతినిధి వై.రాఘవేంద్రతో కలసి ఇఒ ధర్మారెడ్డికి అందజేశారు. దాతల సహకారాన్ని అభినందించారు.

# 16న 'మినీబ్రహ్మోత్సవమ్'పై సమీక్ష



**తిరుమల, ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడు వాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. ఆ రోజు ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం , అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఇందుకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున సౌకర్యాలు, భద్రత, వాహనాల పార్కింగ్‌పై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్షించారు.

# విదేశీ రుణంతో చేపట్టే రాష్ట్ర ప్రాజెక్టులకు రూ.2,121 కోట్లు

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టుకు ఏఐఐబీ (ఏసీయా ఇన్‌ప్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు) రుణం కింద రూ.221.87 కోట్లు మంజూరు చేసింది. ఏపీ ఇరిగేషన్ అండ్ లైవ్లీహుడ్ ఇంప్రూవెమెంట్ ప్రాజెక్ట రెండో దశకు జపాన్ ప్రభుత్వం రుణం కింద రూ.300 కోట్ల రుణం కేటాయింపు చేసింది. ఆంధ్రప్రదేశ్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆపరేషన్‌కు ఐబీఆర్‌డీ రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు ఎన్‌డీబీ(నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు) రుణం కింద రూ.650 కోట్లు కేటాయింపు. చేసింది. ఏపీ మండల్ కనెక్టివిటీ రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవెమెంట్ ప్రాజెక్టుకు ఎన్‌డీబీ రుణం కింద రూ.650 కోట్లు కేటాయింపు. ఏపీ మండల్ కనెక్టివిటీ రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవెమెంట్ ప్రాజెక్టుకు ఎన్‌డీబీ రుణం కింద రూ.650 కోట్లు కేటాయింపు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ విదేశీ ఆర్థిక సంస్థల రుణాలతో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం ఈ మధ్యంతర బడ్జెట్‌లో రూ.2,121.87 కోట్లు కేటాయించింది. మొత్తం అయిదు ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఏఐఐబీ, జపాన్ ప్రభుత్వం, ఎన్‌డీబీ, ఐబీఆర్‌డీ లాంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రుణం తీసుకుంటోంది. వాటన్నింటికీ కలిపి ఈ సంస్థలు ఇప్పటి వరకు రూ.2,646.77 కోట్లు విడుదల చేశాయి.

# అచ్చెన్నాయుడిపై ఛార్జిషీట్ విచారణకు గవర్నర్ అనుమతి అవసరం :ఏసిబి

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈఎస్ఐ కేసులో మాజీ మంత్రి అచ్చెన్నాయుడిపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలంటే పీసీ యాక్ట్ సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి అవసరమని విజయవాడ ఏసీబీ కోర్టు వెల్లడించింది. అవినీత నిరోధక చట్టం (పీసీ యాక్ట్) కింద నమోదైన కేసులలో ప్రజాప్రతినిదిపై దాఖలు చేసిన అభియోగపత్రాన్ని విచారణ కోసం పరిగణనలోకి తీసుకోవాలంటే ఈ చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం సంబంధిత అథారిటీ (అపాయింటింగ్ అథారిటీ) నుంచి అనుమతి తప్పనిసరని విజయవాడ ఏసీబీ కోర్టు స్పష్టం చేసిఇందిఙ. ఏసీబీ తరపున హైకోర్టు అదనపు పీపీ దుష్యంత్‌రెడ్డి. ఏసీబీ కోర్టు పీపీ అనందజ్యోతి వాదనలు వినిపించారు. ఓ తీర్పు ప్రతిని కోర్టు దృష్టికి తెస్తూ కేసు నమోదు చేసినప్పటి నుంచి విచారణ జరిగేవరకు ఎప్పుడైనా గవర్నర్ అనుమతి తీసుకోవచ్చిన అన్నారు. ఏసీబీ కోర్టు న్యాయాధికారి హిమబిందు స్పందిస్తూ. ఆస్తుల ఎటాచ్‌మెంట్‌కు ఈ తీర్పు వర్తించేది కదా? అని వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిదిపై ఛార్జిషీట్ దాఖలుకు పీసీ యాక్ట్ సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి అవసరం లేదని సుప్రీంకోర్టు ఏమైనా తీర్పు ఇచ్చి ఉంటే కోర్టుకు ఇవ్వాలని సూచించారు. విచారణను ఈ నెల 6కు వాయిదా వేశారు. టెలిహెల్త్ సర్వీసు (టీహెచ్ఎస్) ప్రైవేట్ లిమిటెడ్‌కు పనులు అప్పగించేలా అప్పటి కార్మిక మంత్రి అచ్చెన్నాయుడు. ఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ సీకే రమేశ్‌కుమార్‌ను ఒత్తిడి చేశారన్న ఆరోపణలతో రెండో నిందితుడిగా పేర్కొంటూ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. 2020 జూన్ 12న అరెస్టు చేశారు. ఈఎస్ఐ కేసులో దర్యాప్తు పూరినత చేసిన ఏసీబీ అధికారులు విజయవాడ కోర్టులో అచ్చెన్నాయుడిపై అభియోగపత్రం సమర్పించారు.

# పోలీసుల్ని గంజాయి స్మగ్లర్లు, కిడ్నాపర్లుగా మార్చిన ప్రభుత్వం


## టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు కావటంతో రాష్ట్రంలో వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. క్రిమినల్, ఆర్థిక నేరాల్లో ఆరితేరిన గజదొంగ జగన్ సిఎం కావటంతో కొంతమంది పోలీసులూ దొంగలు, స్మగ్లర్లు, కిడ్నాపర్లుగా మారుతున్నారని అన్నారు., రాజకీయ కక్షసాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలూ వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయని అన్నారు.. సిఐడిని కిడ్నాప్‌లు, బెదిరింపులకి పాలకులే వినియోగిస్తుంటంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లింగ్, కిడ్నాప్‌లకు పాల్పడటం పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మంటగలిపిందన్నారు. కర్నూరలు డిఐజి కార్యాలయంలో ఎస్ఐగా పనిచేసునతన్న సుజన్ ఓముఠాని ఏర్పాటు చేసి ఎపి సిఐడి బృందం పేరుతోఐటి కంపెనీ యజమానిని కిడ్నాప్ చేసి హైదరాబాద్ పోలీసులకి చిక్కినఘటన

ఆందోళన కల్గిస్తోందన్నారు. గంజాయి మాఫియాకి ఎపి సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారన్నార. 22 కిలోల గంజాయితో కాకినాడ ఎపిఎస్పీ 3వ బెటాలియన్ హెడ్‌కానిస్టేబల్, మరోకానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకుచిక్కటం ఎపిలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందని లోకేష్ పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలపై స్వామివారి ఆశీస్సులుండాలి :ఎమ్మెల్యే కొడాలినాని

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై ఉండాలని, స్వామివారి దయతో అందరికీ మంచి జరగాలని వేడుకున్నట్లు మాజీమంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో సంక్షేమపథకాలు గెలిపిస్తాయని అన్నారు.



శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న కొడాలినాని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలో వైద్యుల నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి2, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్యమిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఆధ్వర్యంలో ఏపీలోని వివిధ ఆస్పత్రుల్లో 234 స్పెషలిస్టు వైద్యుల నియమిస్తున్నారు. ఇందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ వైద్య సేవల నియామకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ వైద్యసేవల నియామక మండలి కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ , డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్ తదితర ఆస్పత్రుల్లో పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఇతర మార్గదర్శకాలను వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగత అభ్యర్థులు ఈ నెల 7వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ(విమ్స్)లో వివిధ స్పెషాలిటీలలో సహయ ఆచార్యుల పోస్టుల భర్తీకి వాకిన్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తున్నారు.



తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్ సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

### సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రామాయంపేట మున్సిపాలిటీ (తూప్రాన్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఉన్న సమస్యలపై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 640 మంది విద్యార్థులు చదువుతున్న రెసిడెన్సియల్ పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి, క్లాస్‌రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు. అంతే కాకుండా అప్పటికప్పుడు ఆర్డీవో జయ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఖాజా మొయినుద్దిన్, తహశీల్దార్ విజయలక్ష్మిని పిలిపించి స్కూల్ సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తేగా వెంటనే స్కూల్‌లో వాటర్‌ప్లాంట్ మరమత్తుల కోసం స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు. స్కూల్‌కు ప్రహారిగోడ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాగా విద్యార్థులు కొంతమంది చెట్లకింద చదువుతుండడంపై ఆరాతీసిన మంత్రి పొన్నం వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంతోపాటు రెసిడెన్సియల్ స్కూల్స్ కమీషనర్ రమణబాబు, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో ఫోన్‌లో మాట్లాడారు. స్కూల్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఆర్డీవోను ఆదేశించారు. తాగునీటి సౌకర్యంతోపాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. స్కూల్‌లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున చక్కగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ అదనపు తరగతులు, హాస్టల్‌కి కుక్కలు రావడం, బెడ్స్ డర్మిటరీ లేకపోవడం, డ్రింకింగ్ వాటర్ సమస్య, కాంపౌండ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయన్నారు.

## బల్దియా సర్వసభ్య సమావేశం పెట్టాలని ఆదేశించండి

### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్ఎంసి) సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మల్కాజిగిరి బిజెపి కార్పోరేటర్ శ్రవణ్ ఊరపల్లి ఈ పిటిషన్ దాఖలు చేశారు. కౌన్సిల్ ఏర్పాటై మూడు సంవత్సరాలు కావస్తోందని, చట్ట ప్రకారం మూడు నెలలకు ఒక సారి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా 6 నెలలకు ఒకసారి కూడా నిర్వహించడం లేదని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఇప్పటి వరకు 7 సార్లు మాత్రమే పాలక మండలి సమావేశాలు జరిగాయని, అవి కూడా నామమాత్రంగా జరిగాయని, ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అధికార పక్షం అడ్డుకుందని నివేదించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేదని విన్నవించారు. నిబంధనల మేరకు సమావేశాలు నిర్వహించాలని మేయర్, కమీషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేదని శ్రవణ్ నివేదించారు. సమావేశాలు క్రమబద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు.

### యువతను మళ్లీ మోసం చేసిన మోడీ సర్కారు

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం యువతను మరోసారి మోసం చేసిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు విమర్శించారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా ఉద్యోగాల సృష్టి అనే పదం పదే పదే ప్రస్తావించినా, వాస్తవంగా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీతో నిండిపోయాయని, మంత్రి వాగ్ధానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా మోసిం చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా 2023 గ్లోబల్ హంటర్ ఇండెక్స్ 125 దేశాల్లో భారతదేశానికి 111వ ర్యాంక్ ఇచ్చిందని.. ఇది దేశానికి తీవ్రమైన ఆకలి తీవ్రతను సూచిస్తుందన్నారు. గత సంవత్సరం ర్యాంక్ 107 నుంచి ఇంకా పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరైంది కాదన్నారు. బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందని అన్నారు. యువతను ప్రజలను విస్మరించిన మోడీ ప్రభుత్వం బడ్జెట్‌ను నిందిస్తూ నేడు(శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయనున్నట్లు వారు తెలిపారు.

## రేపు జరిగే పాలస్తీనా సంఘీభావసభకు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈ నెల 4న హైదరాబాద్‌లో నిర్వ హిస్తున్న పాలస్తీనా సంఘీభావ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు జరిగే సభకు సీఎంని ఆహ్వానించగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా పాల్గొంటారని వెల్లడించారు. పాలస్తీనాలో ఇజ్రాయోల్ మారణ హోమం సాగిస్తున్నదని.. ఈ నేపథ్యం లో పాలస్తీనా పౌరులకు ప్రపంచమంతా అండగా ఉన్నదని తెలిపారు. ఈ సభకు పాలస్తీనా రాయ బారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా పాల్గొంటారని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

## జిఓ నం. 55 రద్దు కోరుతూ వ్యవసాయ వర్సిటీలో విద్యార్థుల నిరసన

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో శు క్రవారం విద్యార్థులు నిరసన చేపట్టారు. హైకోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55ను రద్దు చేయాలని గత 25 రోజులుగా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్థులు శు క్రవారం వ్యవసాయ విశ్వ విద్యాలయం బంద్‌కు పిలుపు నిచ్చారు. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా ఆందోళన కారులు వెళ్లి అడ్డుకున్నారు. ఉద్యోగులు విధులకు హాజరు కాకుండ గేట్లను మూసివేశారు. విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు మాట్లాడుతూ జీవో నెంబరు 55ను రద్దు చేయాలని గత ఇరవై ఐదు రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని తెలిపారు. ఇక్కడకాకుండ వేరే ప్రాంతంలో హైకోర్టు భవనాన్ని నిర్మించాలని విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### డిజిపి రవి గుప్తా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న సైబర్ నేరాల విషయంలో అందరు నిరంతరం అప్రమత్తంగా వుండాలని డిజిపి రవి గుప్తా అన్నారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని, తమ వరకు రాదులే అనుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సైబర్ నేరాల నివారణ అనే అంశంపై విస్తృతస్థాయి వర్క్‌షాప్ జరిగింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ గల ఆడిటోరియంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌కు డిజిపి రవి గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేది ఏ ఒక్క రంగానికో పరిమితం కాలేదని, అన్ని రంగాలకు వ్యాపించిందని అన్నారు. సైబర్ నేరగాళ్ల బరితెగించిన తీరు ఆందోళనకరంగా వున్న తరుణంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల దాడికి అన్ని రంగాల వారు బాధితులుగా వున్నారని, తమ వరకు వచ్చినపుడు చూద్దాంలే...అనే ధీమా ఎంతమాత్రం సరికాదని ఆయన తెలిపారు. బహుమతులు, లాటరీలు, వీడియోలకు లైక్‌లు చెప్పమనడం, ఆఖరుకు కరెంటు బిల్లు కట్టలేదని, మున్సిపల్ టాక్స్ కట్టలేదని వెంటనే చెల్లించి ఓటిపి చెప్పాలని లేకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, తీవ్ర చర్యలుంటాయని హెచ్చరికలు చేస్తూ సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్న తీరుపై నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వు ందని ఆయన అన్నారు. ఇలా అనేక రూపాల్లో సైబర్ నేరగాళ్లు అన్ని వర్గాల వారిని దోపిడి చేస్తున్నారని డిజిపి తెలిపారు. ఈ తరహా నేరాల నివారణకు గుర్తు తెలియ ని వ్యక్తులు చేసే ఫోన్లకు స్పందించకూడదని, అపరిచితులు ఫోన్‌చేసి మేము ప్రభుత్వ విభాగాలకు చెందిన వారిమని, ఏదైనా విషయంలో ఓటిపి చెప్పాలని అడిగితే చెప ్పకూడదని డిజిపి వెల్లడించారు. బ్యాంకుల ఖాతాల వివరాలు ఎవరికీ చెప్పకూడదని రవి గుప్తా తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూ రో చేస్తున్న కృషిని డిజిపి కొనియాడారు. ఈ విభాగం దేశంలోనే అత్యుత్తమ విభాగమని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పటిష్టమైన వ్యవస్థ లేదని ఆయన అన్నా రు.

## శింగనమల నియోజకవర్గంలోని వైస్సార్సీలో భగ్గుమన్న విభేదాలు

### సమన్వయకర్తను మార్చాలని అనమ్మతినేతలు పట్టు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ జొన్నలగడ్డ పద్మావతికి అదిష్టానం నిరాకరించడంతో కొత్తవారికి అందులో మాదిగ సామాజిక వర్గానికి చెందినవారికి ఇవ్వాలని అదిష్టానం భావిస్తున్న తరణంలో ఆలూరు సాంబశివారెడ్డి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులను సంప్రదించకుండా వారితో అభ్యర్థి గురించి మాట్లడకుండా ఏకపక్ష నిర్ణయంతో సాంబశివారెడ్డి నేతృత్వంలో వైసీపీ సమన్వయకర్తగ ఎం.వీరాంజనేయులను అదిష్టానం ప్రకటించేవిదంగా చేశారని. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని వైసీపీ నేతల్లో భగ్గుమన్న వర్గవిబేదాలతో ఉన్నారు. వైసీపీ అసమ్మతినేతలందరు శుక్రవారం అనంతపురంలో సమావేశం ఏర్పాటుచేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీనేతలు మండలంలో పట్టున్న నాయకుల్లో నార్పల సత్యనారాయణరెడ్డి, బుక్కరాయసముద్రం రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో మాజి అధ్యక్షులు నాగలింగారెడ్డి, గువ్వల పెద్దవెంకటరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు రామక్రిష్ణ, బోనా నాగలింగారెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, మాజిఎమ్మెల్యే యామినీబాల, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి చామలూరు రాజగోపాల్, మిద్దెకుళ్ళాయప్ప, శింగనమల వంశీగోకులరెడ్డి, మాజిజడ్పిటీసీ రామక్రిష్ణ, గాండ్లకార్పరేషన్ డైరెక్టర్ నరసయ్య, మండల కన్వీనర్ నగేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ శింగనమల నియోజకవర్గం 1978 సంవత్సరంలో ఎస్సీ రిజర్వ్వేషన్ ప్రకటించారు. శింగనమల నియోజకవర్గం సెంటిమెంట్ శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలుపొందుతారో ఆ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేయడం అప్పటి నుండి ఇప్పటివరకు ఆనవాతిగా వస్తానేవుంది. మానాయకుడు జగన్‌మ్మోహన్‌రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం మా అందరి భాద్యత. ప్రస్తుతం ఈ తరుణంలో వైసీపీ నియోజకవర్గంలో పట్టుకోల్పోతుందని భావించి సమన్వయకర్తను మార్చాలంటు ముఖ్యమంత్రి దృష్టికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రరెడ్డి దృష్టికి తీసుపోతాం, అభ్యర్థిని మర్చకపోతే జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళచేపడుతామన్నారు. మాకు అదిష్టానం మీద నమ్మకం ఉందని భావిస్తున్నాం.



సమావేశానికి హాజరైయిన నాయకులు కార్యకర్తలు

నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తల మనోభావాలను తెలుసుకోకుండ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయంతో ఇబ్బందులు పడుతున్నారు. 2019లో జొన్నలగడ్డ పద్మావతి కి 47వేల మెజారిటీతో గెలిపించుకున్నాం. అభ్యర్థిని మారిస్తే అంతకన్న ఎక్కువ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ దాసరి సునీత, నార్పల జడ్పిటీసీ నాగరత్నమ్మ, దొంగల పెద్దిరెడ్డి, బుల్లే నారాయణస్వామి, తోపాటు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కంచికామకోటి పీఠాధిపతుల అనుజ్ఞతో మఠం శివాలయ జీర్ణోద్ధరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన మఠం శివాలయ జీర్ణోద్ధరణ పనులను కంచికామకోటి పీఠాధిపతుల అనుజ్ఞతో చేపట్టాలని డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ సూచించారు. జగ్గయ్యపేట పాలేటి ఒడ్డునగల శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి శివ పంచాయతన క్షేత్రం (మఠం శివాలయం) జీర్ణోద్ధరణకు సంకల్పించిన కమిటి సభ్యులు, దేవస్థాన భక్తబృందం సభ్యులు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులు శుక్రవారంజగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో వెంకటరమణను కలుసుకని శివాలయ జీర్ణోద్ధరణ పనుల నిర్వహణ గురించి, ఇప్పటి వరకు జరిగిన పురోగతి గురించి వివరించారు. ఈక్షేత్రం ఎంతో విశిష్టమైనదని, ఆలయ పనుల గురించి కంచికామకోటి పీఠాధిపతులకు తెలియజేసి వారి అనుజ్ఞతో ముందుగు సాగటం అందరికీ శ్రేయస్కరంగా ఉంటుందని వెంకటరమణ సూచించారు. భక్తులు, ప్రజలందరి యోగ్యక్షమాలను పరిగణలోకి తీసుకుని ఏరీతిలో చేయసం కల్పించారు, ఏవిధంగా చెయ్యాలి అనే విషయాలపై కంచి స్వామివారికి విన్నవించి వారి అనుజ్ఞ ప్రకారం ముందుకు సాగాలని భక్తబృంద సభ్యులకు వెంకటరమణ సూచించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు.



ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులను కలుసుకున్న జగ్గయ్యపేట మఠం శివాలయ జీర్ణోద్ధరణ కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు.

## వంద రోజుల్లో హామీలు నెరవేర్చకుంటే పోరాటం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వంద రోజుల్లో నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని సిరిసిల్ల ఎమ్మెల్యే-బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని సీబీఎస్ కన్వెన్షన్‌హాలులో శుక్రవార ం మేడ్చల్ నియోజకవర్గం ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం బీఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభ నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా హజరై ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానది జలాల వాటాలను తేల్చడంలో పది సంవత్సరాలుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించడం లేదని బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే కృష్ణాజలాల వాటాపై నిలదీస్తారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కేఆర్ఎంబి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఇండియా కూటమి నుంచి నితిష్‌కుమార్, కేజ్రీవాల్, సీపీఎం, అఖిలేష్‌యాదవ్‌లు వైదొలిగారని జాతీయ పార్టీలను ఎదుర్కొనే సత్తా కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ఆచరణసాధ్యం కాని 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కారని లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఖాళీ కుండలు ఇచ్చారంటూ ఆయన వ్యాఖ్యలు చేయడం దొంగనైజాన్ని బహిర్గతం చేస్తుందన్నారు.

# విద్య, వైద్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి

### వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ



ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘం భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దృశ్యం

**ధర్మపురి, ప్రభాతవార్త :** సామాన్య ప్రజలు తమకు మెరుగైన విద్య, వైద్యం లభించాలని కోరుకుంటారని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసిశుక్రవారం దర్శించుకున్నారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన హోమం, స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని, లక్ష్మినరసింహస్వామి తమ ఇంటి దైవమని, స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ధర్మపురిలో వైద్య సేవలు ఏర్పాటు కోసం ప్రభుత్వం విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిదులు విద్య, వైద్యానికి అందాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది విషయంలో సరైన క్యాడర్‌తో పాటు అవసరమైన పరికరాలు ఉన్నప్పుడే మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.

గత ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించే విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని, కేవలం భవనాలు నిర్మిస్తే వైద్య సేవలు అందించినట్లు కాదని అన్నారు. బారాస ప్రభుత్వం పదేళ్ల పాలించి నియంతృత్వ పోకడతో వ్యవహరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు పూర్తి కాకముందే తమ ప్రభుత్వాన్ని భరోసా నాయకులు విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినప్పటికీ నియంతృత్వ ధోరణిని తెలంగాణ ప్రజలు ఆమోదించరని, పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు నిర్బంధంలో ఉన్నారని, నియంతృత్వ పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పిస్వేచ్ఛ ప్రపంచంలోకి వచ్చారని అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందని, ఎవరికీ చెందాల్సి న హక్కులు వారికి చెందినప్పుడే న్యాయం జరుగుతుందని అన్నారు. ధర్మపురిలో వైద్య పరంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని పుణ్యక్షేత్రంలో ధర్మపురితోపాటు చుట్టుప్రక్కన ఉన్న మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, గోపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ సభ్యులు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కైవసం చేసుకున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా పని చేశారు. నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల కొరకు బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ కౌన్సిలర్లు శుక్రవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గెలుపొందారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించారు. కలెక్టరు ఆదేశాను సారం ప్రిసెడింగ్ అధికారి నారాయణఖేడ్ ఆర్డీఓ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు, ముగ్గురు ఎక్స్ అపిసియో సభ్యులుగా ఉన్నారు. కోరానికి 12 మంది సభ్యులు హాజరైతే కోరం ఉన్నట్లు లెక్క. కోరానికి అవసరమైన సభ్యులు 13 మంది సభ్యులు హాజరయ్యారు. మొత్తం కోరానికి 13 మంది కాంగ్రెస్ సభ్యులు చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ సభ్యులు తీర్మానంలో నెగ్గినట్లు ప్రిసిడింగ్ అధికారి ఆర్డీఓ వెంకటేష్ ప్రకటించారు. మొత్తం మీద నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి, కౌన్సిలర్ 1వ వార్డు పుటాల కవిత, దారం శంకర్‌సేట్ మూడవ వార్డు, నాల్గవ వార్డు కర్ర రాజేష్, ఆరవ వార్డు ఆనంద్ స్వరూప్‌శెట్కార్, ఏడవ వార్డు సంధ్యారాణి, 8వ వార్డు నర్సింలు, తొమ్మిదవ వార్డు సవిత, పదవ వార్డు పర్వీనా బేగం, 11వ వార్డు లక్ష్మిదేవి, 12వ వార్డు మాజీద్, 13వ వార్డు వివేకానంద, అధికారులు డీఎస్పీ నారాయణఖేడ్ సి.ఐ. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ. వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, విద్యచరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఛైర్‌పర్సన్ అవిశ్వాస తీర్మాన సమావేశంలో గెలుపొందిన కాంగ్రెస్ సభ్యులు

# రెండోటెస్ట్ తొలిరోజు చెలరేగిన జైస్వాల్



## 179 పరుగులతో జట్టును ఆదుకున్న యువ క్రికెటర్

### తొలిరోజు ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులు

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో భారత్ జట్టు ఢీకొన్న తొలిరోజు రెండో టెస్టుమ్యాచ్‌లో యువ క్రికెటర్ యశస్విజైస్వాల్ చెలరేగిపోయాడు. అద్భుతమైన సెంచరీ సాధించి జట్టుకు స్కోరు పెంచాడు. విశాఖ వేదికగా ప్రారంభం అయిన రెండో టెస్టులో మొత్తం బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. భారత్‌ను ఓపెనర్ జైస్వాల్ ఆదుకున్నాడు. ఇతర బ్యాటర్లు త్వరగానే ఔట్ అవుతున్నా నిలబడి జట్టుస్కోరును 300 దాటించాడు. ఇతర బ్యాటర్లు కనీసం 35 పరుగులు కూడా చేయలేకపోయినా 22 ఏళ్ల జైస్వాల్ ఇదే పిచ్‌పై 179 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తొలిరోజు ఆటముగిసే సరికి భారత్ ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులుచేసింది. ఈమ్యాచ్ కోసం భారత్ తుదిజట్టులో మూడు మార్పులతో బరిలోకి దిగింది. కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, మహమ్మద్ సిరాజ్‌స్థానాల్లో రజత్‌పటీదార్, ముకేష్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఓపెనర్లు రాణించడంతో డ్రింక్స్ సమయానికి భారత్ 40/0తో నిలిచింది. ఆ తర్వాత వెంటనే రోహిత్‌శర్మ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. ఇతర బ్యాటర్లు సైతం ఇన్నింగ్స్‌ను షురూచేసినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. శుభమన్‌గిల్ 34, శ్రేయస్ అయ్యర్ 27, రజత్‌పటీదార్ 32, అక్షర్‌పటేల్ 27, శ్రీకర్‌భరత్ 17పరుగులుచేసి త్వరత్వరగా ఔట్ అయిపోయారు. భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఇతర బ్యాటర్లు విఫలం అవుతున్నా యశస్వి మాత్రం బాధ్యతాయుతంగా బ్యాటింగ్‌చేసాడు. 151 బంతుల్లోనే మూడంకెల స్కోరుచేసిన జైస్వాల్ చివరకు అదేజోరు కొనసాగించాడు. మొత్తంగా తొలిరోజు మొత్తం ఈ యంగ్‌ప్లేయర్ క్రీజులోనే ఉన్నాడు.

257 బంతులు ఎదుర్కొని సుమారు 70కిపైగా స్ట్రైక్‌రేటుతో 179 పరుగులుచేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి భారత్ 336 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్‌తోపాటు రవిచంద్రన్ అశ్విన్ ఐదు పరుగులతోక్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్‌బషీర్ రెండు, రెహాన్ అహ్మద్ రెండు జేమ్స్ ఆండర్సన్ ఒకటి, టామ్ హార్ట్లీ ఒక వికెట్‌తీసారు.



## అండర్19లో టీమిండియా క్రికెటర్ల జోరు!

**బ్లూంఫోంటీన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ టీమ్‌లో భారత్ ఆటగాళ్లు జోరు చూపిస్తున్నారు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ అజేయంగా కొనసాగుతున్న భారత్‌నేపాల్‌తో శుక్రవారం జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో కూడా చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ ఉదయ్ సహారన్ 100, సచిన్‌దాస్ 116 సెంచరీలతో కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 297 పరుగులుచేసింది. భారత ఇన్నింగ్స్‌లో ఆదర్శసింగ్ 21, అర్షిన్‌కులకర్ణి 18, ప్రియాన్షు మోలియా 19 పరుగులుచేసి ఔట్‌కాగా ఈ టోర్నీలో రెండు సెంచరీలు ఒకఅర్ధసెంచరీచేసి లీడింగ్‌రన్ స్కోరర్‌గా కొనసాగుతున్న చిచ్చరపిడుగు ముషీర్‌ఖాన్ తొమ్మిది పరుగులతో అజేయంగా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో గుల్షన్‌షా మూడు వికెట్లు తీయగా ఆకాశ్‌చాంద్ ఒక వికెట్‌తీసాడు. ఈమ్యాచ్‌లోగెలిస్తే యువభారత్ దర్జాగా సెమీస్‌కు చేరుతుంది. మరో రెండు సూపర్‌సిక్స్‌మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆస్ట్రేలియా వెస్టిండీస్‌జట్లు తలపడుతున్నాయి. శ్రీలంకతో జరుగుతునన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 232 పరుగులుచేసింది. ప్రిటోరియస్ 71, రీలే నార్టన్ 41 నాటౌట్‌గా రాణించారు. లంక బౌలర్లలో విశ్వలాహిరు, తిరుపతి, వడుగే తలోరెండు వికెట్లు తీసారు. విండీస్‌తో జరుగుతున్న మరో సూపర్‌సిక్స్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులుచేసింది. సామ్ కొన్‌స్టాస్ 108తో కదం తొక్కాడు. విండీస్ బౌలర్లలో ఎడ్వర్డ్స్ 3, థోర్న్ రెండు వికెట్లుతీసారు.

## ఆమూడు టెస్టులకూ కోహ్లీ అనుమానమే!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు వ్యక్తిగత కారణాలతో దూరమైన టీమిండియా స్టార్ బానయటర్ విరాట్‌కోహ్లీ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా అన్నది సందేహంగానే ఉంది. కోహ్లీప్రస్తుతం భారత్‌లో లేదని, చివరి మూడు టెస్టుల్లో ఆడేది అనుమానమేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓటమి, మరోవైపు గాయాల బెడద టీమిండియాను కలవర పెడుతున్నాయి. ఇప్పటికే కెఎల్‌రాహుల్, జడేజాలు జట్టుకు దూరం అయ్యారు. కోహ్లీ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులోకి రాకపోతే టీమిండియాకు పెద్ద లోటే. తొలిరెండు టెస్టులకు గాయం వల్లఎంపికకాని షమీ ఎప్పుడూ అందుబాటులోకి వచ్చేదీ తెలియడంలేదు. మిగిలిన సిరీస్‌కోసం జడేజా తిరిగి జట్టులోకి రావడం కూడా అనుమానమే అని అంటున్నారు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు విశాఖలోనరపారంభం అయింది. తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. రజత్‌పటీదార్ అరంగేట్రంచేసాడు. యశస్వి సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలిటెస్టులో ఓటమి పాలయిన టీమిండియా సిరీస్‌లో వెనకబడిపోకుండా ఉండాలంటే ఈ టెస్టులో గెలిచి తీరాలి.



## ఇద్దరు దిగ్గజ ఫుట్‌బాలర్ల జట్లమధ్య ఫ్రెండ్లీ మ్యాచ్

**రియాద్:** ఫుట్‌బాల్‌లో ఇద్దరుదిగ్గజాలు ప్రాతినిధ్యం వహిస్తున్న క్లబ్‌లమధ్య నిన్న ఫ్రెండ్లీమ్యాచ్ జరిగింది. రియాద్‌లోజరిగిన ఈమ్యాచ్‌లో అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ, పోర్చుగల్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డోప్రాతినిధ్యం వహిస్తున్న ఇంటర్‌మయామీ(అమెరికా) అల్‌నస్రన్(సౌదీ అరేబియా) జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రొనాల్డోజట్టు ఆల్‌నస్ర్ మెస్సీ జట్టు ఇంటర్ మయామీపై 6-0 గోల్స్‌తేడాతో విజయం సాధించింది. గాయం కారణంగా క్రిస్టియానో రొనాల్డో ఈమ్యాచ్ మొత్తంలో పాల్గొనలేదు. మెస్సీ మాత్రం కాసేపు అభిమానులను అలరించాడు. సమయపరిమితి నిబంధన కాంణంగా మెస్సీగేమ్ చివరిలో కొద్దినిమిషాలు మైదానంలో కనిపించాడు.

రొనాలోనడమెస్సీ ఆడకపోయినా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ ఈమ్యాచ్‌ను ఎంతో ఆసక్తితో తిలకించారు. రొనాల్డో స్టాండ్స్‌లో కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రొనాల్డో మెస్సీ ముఖాల్లోని హావభావాలకు సంబంధించిన విడియోలు ఫోటోలు నెట్‌లో హల్‌చల్‌చేసాయి. ఈమ్యాచ్‌లో అల్‌నస్ర్ ఆటగాడు బ్రెజిల్‌కు చెందిన టలిస్క హ్యాట్రిక్‌గోల్స్ సాధించగా టెల్లెస్ ఆక్టేవియో, లాపోర్టే తలో గోల్ కొట్టారు.

## ఒలింపిక్స్ టార్చ్‌బేరర్‌గా అభినవ్‌బింద్రా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్‌లో బంగారు పతకంతో చరిత్రసృష్టించిన షూటర్ అభినవ్‌బింద్రాకు అరుదైన గౌరవం దక్కింది. ఈఏడాది పారిస్ విశ్వ క్రీడల్లో బింద్రా భారత టార్చ్ బేరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం అథ్లెట్స్ కమిషన్ ఆఫ్‌ది ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ సభ్యుడిగా ఉన్న బింద్రా ఒలింపిక్‌జ్యోతిని వెలిగించనున్నాడు. ఈ గౌరవం దక్కడంతో ఈ మాజీ షూటర్ పట్టలేనంత సంతోషంలో ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో టార్చ్ బేరర్‌గా ఎంపికయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఒలింపిక్ జ్యోతి శాంతి పట్టుదలకు ప్రతీక. ఈ కాగడా మనందరి ఐక్యత, కలలకు ప్రతిరూపంగా ఉంటుంది.

ఈ గౌరవం నిజంగా చాలా గొప్పది అని బింద్రా తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై పోస్టుపెట్టాడు. ఈజ్యోతిని ఒలింపియాలో మొదట వెలిగిసానతరు. తర్వాత ఆదేశంలో ముగిసాక ఆజ్యోతిని సముద్ర మార్గం గుండా పెద్ద ఓడలో ఫ్రాన్స్‌కు తరలిసానతరు. ఏప్రిల్ 16 నుంచి జులై 26 వరకూ ఒలింపిక్ టార్చ్ రిలే జరగనుంది. ఈ రిలేలో బింద్రా ఒలింపిక్ కాగడానున వెలిగించనున్నాడు. 68 రోజులపాటు జరిగే ఈ రిలే వివిధ దేశాలకు చెందిన పదివేలమంది అథ్లెట్లు పాల్గొంటారు. 2018 బీజింగ్ ఒలింపిక్స్‌లో బింద్రా రికార్డుసాధించాడు. 10 మీటర్లఎయిర్‌పిస్టల్ విభాగంలో స్వర్ణపతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. వెండిపతకంతో రాజ్యవర్ధన్‌సింగ్‌రాథోడ్ నెలకొల్పిన రికార్డునుబ్రేక్‌చేసాడు. జులై 26వ తేదీన పారిస్‌లో ఒలింపిక్స్ షురూ అవుతున్నాయి. ఆగస్టు 11వ తేదీ ఈ మెగా టోర్నీ ముగుస్తుంది.

## వాణిజ్యం


## ఈక్విటీల్లో ఒక్కనెలలోనే 3.01 బిలియన్ డాలర్లు విత్‌డ్రా

**ముంబై, , ఫిబ్రవరి 2:** స్టాక్ మార్కెట్లలో జనవరి నెలలోనే 301 కోట్ల డాలర్ల ఈక్విటీ వాటాలను విక్రయించడం వల్ల మార్కెట్లలో ఒత్తిడిపెరిగింది. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ట్రేడింగ్ చేస్తూ లాభాల స్వీకరణకే మొగ్గుచూపిస్తున్నారు. మొత్తంగా చూస్తే ఇన్వెస్టర్లు 2023లో 21.4 బిలియన్ డాలర్ల విలువైన వాటాలకు పెట్టుబడులు పెట్టారు. గడచిన మూడేళ్లలో అత్యంత ఎక్కువ మొత్తం ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చింది. దీన్నిబట్టి చూస్తే 40శాతం విదేశీ పెట్టుబడులు చివరి రెండునెలల్లోనే వచ్చినట్లు తెలుస్తోంది. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ కూడా 19శాతానికిపైగా లాభాలబాటన పడింది. వరుసగా ఎనిమిదో సారి మార్కెట్లు భారీ ఎతున లాభాలు చవిచూసాయి. చైనాకు విదేశీ నిధుల రాక తగ్గడం ఆ ప్రభావం కాస్తా భారత్ మార్కెట్లకు వరంగా మారడంతోజనవరిలో పెట్టుబడులు కొన్ని విత్‌డ్రా అయినా ఏడాది మొత్తంగా చూసుకుంటే విదేశీ పెట్టుబడులు భారీగా సమకూరాయి. విదేశీ ఇన్వె స్టర్లు ఒక్క జనవరి నెలలో మాత్ర మే అమ్మకాలు జరిపారు. ఎందుకంటే అమెరికా ట్రెజరీ రాబడులు పెరుగుతున్నాయి. అందు లోనూ యుఎస్ ఫెడ్ రిజర్వు మార్చిలో వడ్డీరేట్ల కోత ఉండవచ్చున్న అంచనా లతో పెట్టుబడులన్నింటినీ ఇతర విభాగాలకు మళ్లించారు. వీటికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ జరిపేందుకు కారణం అవు తున్నాయి. డిసెంబరులో కొంత మేర పెట్టుబడులు తగ్గినా విదేశీ ఇన్వెస్టర్లు 66,135 కోట్లవరకూ పెట్టుబడులు ఏడాది మొత్తంగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడంతో కొంతమేర రికవరీ అయింది. సంస్థాగత విదేశీ ఇన్వెస్టర్లు 25,744 కోట్లరూపాయలు జనవరిలో విత్‌డ్రా చేసారు. ఒక ఏడాదిలో ఇంత పెద్దభారీ మొత్తం విత్‌డ్రాచేయడం ఇదే మొదటి సారని జాతీయ సెక్యూరిటీ డిపాజిటరీ నివేదికలు చెపుతున్నాయి. విదేశీ ఇన్వెస్ట ర్లు గడచిన రెండేళ్లుగా ఒక్క జనవరిలో నే పెట్టుబడులను విత్‌డ్రా చేస్తున్నారు. ఎఫ్‌పిఐలు 28,252 కోట్ల రూపాయల వరకూ గత ఏడాది జనవరిలో విత్‌డ్రా చేసారు. అదే ధోరణి 2022లో కూడా కొనసాగింది. ఆ ఏడాది 33,303 కోట్లు ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసా రు. ఇతరవర్ధమాన మార్కెట్లతో పోలిస్తే భారత్‌లోనే జనవరిలో ఎక్కువ పెట్టు బడులను విత్‌డ్రా చేసుకున్నారు. ఒక్కనెలలోనే 3.14 బిలియన్ డాలర్లవరకూ విత్‌డ్రా అయినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. వాస్తవానికి భారత్‌కు విదేశీపోర్టుఫోలియో పెట్టుబడులు భారీమొత్తంలో వస్తుంటాయి. థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, మలేసియా, వియత్నాం దేశాల్లో విదేశీ ఇన్వె స్టర్లు ఎక్కువశాతంవాటాలు విక్రయిస్తుంటారు. కరెన్సీ మార్కెట్లలో ఎఫ్‌పిఐలు ఎక్కువ విక్రయిస్తున్నారు. ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, మీడియా వినోదరంగం, ఐటి రంగాల్లోనే ఎక్కువ విత్‌డ్రాచేసుకుంటున్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 440 పాయింట్లు పెరిగి 72,085 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 156పాయింట్లు పెరిగి 21,853 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూ, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్ ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐఎన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బాంకు, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అలాగే వాహనాల ధరలను కూడా పెంచింది. టాటా మోటార్స్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికరలాభం, ఆదా యంలో బలమైన వృద్ధిని చూసే అవకాశం ఉండడంతో టాటా మోటార్స్ షేర్లు పెరిగాయి. అక్టోబరు-డిసెంబరు కాలానికి ఎంఫాసిస్ ఏకీకృత నికర లాభం రూ.373.6 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. బలహీనమైన ఆపరేటింగ్ నంబర్ల కారణంగా గత త్రైమాసికంతో పోలిస్తే 4.7శాతం పడిపోయింది. ఈ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం వరుసగా 1.9శాతం పెరిగి 3,338 కోట్ల రూపాయలకు చేరుకుంది. పేటిఎం షేర్లు శుక్రవారం కూడా భారీగా పడిపోయాయి. స్టాక్ 20శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్‌కు చేరింది. డాలర్, ట్రెజరీ దిగుబడులు తిరోగమించడంతో శుక్రవారం బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ బంగారం 0.1 శాతం పెరిగి ఔన్స్‌కు 2,056కి చేరుకుంది. బులియన్ ఈ వారంలో ఇప్పటి వరకు దాదాపు రెండు శాతం పెరిగింది.




## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.87వేల కోట్ల డివిడెండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వానికి యేటా భారీ డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకొస్తునే ఉంటుంది. తమ వద్ద ఉన్న మిగులు నిధుల నుంచి రూ.87,416 కోట్లు డివిడెండ్‌గా చెల్లించేందుకు ఆర్‌బిఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం గతేడాది మే నెలలో ఆమోదం తెలిపింది. 2022తో పోలిస్తే ఈ మొత్తం మూడింతలు అధికం కావడం విశేషం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థలనుంచి రూ.1.02 లక్షల కోట్ల డివిడెండ్ రానుందని బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్ల డివిడెండ్ ఆదా యాన్ని ప్రభుత్వం పొందే అవకాశం ఉంది. ఇది కిందటేడాది బడ్జెట్‌లో వేసిన అంచనా రూ.48వేల కోట్ల కంటే చాలాఎక్కువ. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్ఇ)ల నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.43 వేల కోట్ల డివిడెండ్ ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనా వేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థల నుంచి రూ.39,961 కోట్ల డివిడెండ్‌ను కేంద్రం అందుకుంది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్‌బిఐ, ప్రభుత్వ బ్యాంకులు, ఇతర గవర్నమెంట్ కంపెనీల నుంచి కేంద్రానికి రూ.1,54,407 కోట్ల డివిడెండ్ ఆదాయం రాబో తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో ఈ మొత్తం డివిడెండ్ రూ.1.50 లక్షల కోట్లు అందుతుందని తెలిసింది.



## ఆటోమొబైల్ సేల్స్‌లో మారుతి హవా!

**ముంబై,, ఫిబ్రవరి 2:** ప్యాసింజర్ కార్ల అమ్మకాల్లో జనవరి నెలలో వివిధ కంపెనీలు కొంతమేర మెరుగుపడ్డాయి.. దేశంలోనే అతిపెద్ద కంపెనీగా ఉన్న మారుతి సుజుకి 13.2శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. అమ్మకాలు పెరగడాన్ని బట్టిచూస్తే వినియోగదారుల్లో ఎక్కువ కొనుగోలు ఆసక్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 50శాతానికిపైగా కార్ల కొనుగోళ్లపై ఆసక్తి పెరిగిందని దీనివల్ల ఆటోమొబైల్ రంగంలో ఆర్థిక పరిపుష్టి కూడా పెరుగుతున్నట్లు ఈ రంగ నిపుణులు చెపుతున్నారు. జనవరి నెలలో మారుతిసుజుకి విక్రయాలు 13.2శాతం పెరిగి 1,66,802 యూనిట్లు దేశీయ మార్కెట్లలోనే నవిక్రయించింది. పోటీ సంస్థ హుండై కూడా 14శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. 57,115 యూనిట్లను విక్రయించింది. అదేవిధంగా టాటా మోటార్లు కూడా 12శాతం అమ్మకాలు పెంచుకుంది. జనవరిలో 54,033 యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించిన సంస్థ గత ఏడాది ఇదే జనవరిలో 48,289 యూనిట్లు విక్రయించింది. అలాగే మహీంద్రా అండ్ మహీంద్ర ఎస్‌యువి ప్రత్యేకత ఉన్న కంపెనీ మొత్తంగా అమ్మకాలు 31శాతం పెరిగాయి. 43,068 యూనిట్లకు పెరిగింది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ కూడా నెలవారీ యూనిట్లు 92శాతం పెరిగాయి. 24,609 యూనిట్లు విక్రయించింది. ఈ ఏడాది మార్కెట్లను మరింతగా విస్తరించాలని చూస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిపై కంపెనీ ఎక్కువ ఫోకస్ పెంచింది. హోండా కార్లలో అమ్మకాలు 11శాతం వార్షిక వృద్ధిని నమోదుచేసింది. 8681 యూనిట్లు విక్రయించింది. కొత్తమోడళ్ల రాక తమకు మార్కెట్ వాటాను పెంచిందని కంపెనీ అధిపతులు పేర్కొంటున్నారు. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది జనవరిలో మొత్తంగా కీలకమైన ఆటోమొబైల్‌కంపెనీలన్నీ కూడా కార్ల అమ్మకాల్లో వృద్ధిని నమోదుచేసాయని ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య సియామ్ పేర్కొంటోంది.




## 'పేటిఎం పనిచేస్తోంది'..యూజర్లకు సంస్థ సిఇఓ భరోసా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షల వల్ల పేటిఎం కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంస్థ వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మ స్పందించారు. పేటిఎం పనిచేస్తోందని, ఫిబ్రవరి 29 తర్వాత యధావిధిగా కొనసాగుతుందని శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. 'పేటిఎంకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి వినియోగదారుడికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి సవాల్‌కూ ఓ పరిష్కారం ఉంటుంది. నిబంధనలకు లోబడి దేశానికి సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నాం. చెల్లింపుల వ్యవస్థలో భారత్ తీసుకొస్తున్న వినూత్న ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తూనే ఉంటాయి' అని విజయ్ శేఖర్ వ్యాఖ్యా నించారు. ఈ నెల 29 తర్వాత డిపాజిట్లు స్వీకరిం చొద్దని, వాలెట్‌లు- ఫాస్ట్ ట్యాగ్‌లు టాప్‌అప్ చేయొ ద్దంటూ పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే దీనివల్ల ప్రస్తుతం రుణాలు, బీమాపంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ లాంటి ఆర్థిక సేవలపై ప్రభావంఉండదని పేటిఎం గురువారం స్పష్టం చేసింది. పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్ బాక్స్, పేటిఎం కార్డుమెషీన్ లాంటి ఆఫ్‌లైన్ మర్చంట్ పేమెంట్ నెట్‌వర్క్‌సేవలు యధాతథంగానే కొనసాగుతా యని, కొత్త ఆఫ్‌లైన్ మర్చంట్స్‌ను నియమించుకుంటామని తెలిపింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వన్97 కమ్యూనికేషన్స్ షేరు వరుసగా రెండోరోజు శుక్రవారం కుదేలైంది. బిఎస్ఇలో 20శాతం క్షీణించి రూ.487.05 వద్ద లోయర్ సర్క్యూట్‌కు చేరింది. ఎన్ఎస్ఇలోనూ 20శాతం క్షీణించి రూ.487.20కి చేరింది. ఫలితంగా పేటిఎం మార్కెట్ విలువ 30,941.15 కోట్ల రూపాయలకు పరిమిత మైంది.



## శాంసంగ్‌ను దాటేసిన ఆపిల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆపిల్ సంస్థ తాజాగా త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా కంపెనీ సిఇఒ టిమ్ కుక్ భారత్‌లో కంపెనీ పనితీరుపై స్పందించారు. ఆదాయపరంగా గత త్రైమాసికాల రికార్డును అధిగమించినట్లు తెలిపారు. ఇది భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణను సూచిస్తుందన్నారు. ఆదాయంలో శాంసంగ్‌ను ఆపిల్ దాటేసిందని కొద్దిరోజుల క్రితం కౌంటర్ పాయింట్ అనే టెక్నాలజీ మార్కెట్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. దీనిపై తాజాగా టిమ్ స్పందించారు. 'అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో కంపెనీ రెండెంకెల వృద్ధిని సాధిస్తోంది. మలేసియా, మెక్సికో, ఫిలిప్పీన్స్, పోలండ్, తుర్కియే, ఇండోనేషియా, సౌదీ అరేబియా, చిలీ సహా భారత్‌లోనూ డిసెంబరు త్రైమాసికంలో ఆపిల్ అమ్మకాలు రికార్డుస్థాయిలో జరిగాయి' అని తెలిపారు. గత యేడాదిలో కోటి యూనిట్ల సరఫరాతో తొలిసారిగా ఆదాయపరంగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కొన్నేళ్లుగా భారత్ మార్కెట్‌పై దృష్టిసారించిన ఆపిల్ ఢిల్లీ, ముంబై నగరాల్లో స్టోర్‌లను ప్రారంభించింది. 2027 నాటికి మరో మూడు చోట్ల ఏర్పాటు చేయనుంది. అమెరికా, యూరప్ తర్వాత ఆసియా ప్రాంతంలో ఆపిల్ రిటైల్ మార్కెట్‌ను విస్తరించాలనే లక్ష్యంతో వీటిని నెలకొల్పనున్నట్లు కంపెనీ తెలిపింది.

## ఇండిగో నికరలాభం రూ.2998 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి :** ప్రైవేటు రంగంలోని విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నికరలాభాలు వరుసగా మూడో త్రైమాసికంలో మార్కెట్ నిపుణుల అంచనాలు అధిగమించాయి. ఇండిగో నికరలాభం 19శాతం పెరిగి 2998 కోట్ల రూపాయలు నమోదయింది. మార్కెట్ నిపుణులు అంచనాలప్రకారం చూస్తే 2519 కోట్ల రూపాయలు ఉంటుందన్న అంచనాలు మరింతపెరిగి 2998కోట్లకు లాభాలను చేర్చింది. రాబడులు 30శాతం పెరిగి 19,452కోట్లకు చేరాయి. అదే మార్కెట్‌సర్వేల్లో 18,266 కోట్ల వరకూఉన్నాయి. పన్నుల చెల్లింపులకుముందు లాభాలు 40శాతం పెరిగి 5200కోట్లుగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14